తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 308, పేజీలు : 12 వెల : 6.50






SHOWROOMS: ANDHRA PRADESH: RAJAHMUNDRY: RENAULT Rajahmundry Mob: +91 8860294871. BHIMAVARAM: RENAULT Bhimavaram Mob: +91 8448389650. KAKINADA: RENAULT Kakinada Mob: +91 9289211522.






గురువారం రేవంత్ ప్రమాణ స్వీకారానికి హాజరైన కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, ఖర్గే, రాహుల్ ప్రియాంక తదితరులు. సభకు హాజరైన అశేష జనసందోహం

# సిఎంగా రేవంత్

≫ ర్కొన్నారు. అప్పటికే స్టేడియం పూర్తిగా నిండిపోవడంతో పాస్‌లు ఉన్నవారిని సైతం పోలీసులు లోపలికి అనుమతించలేదు. దాంతో జనం బారికేడ్లు ఛేదించుకుని, ప్రహరిగోడ దూకి మరీ లోపలికి వచ్చారు. నిలబడేందుకు కూడా స్థలం లేకపోవడంతో స్టేడియం పైకెక్కి ప్రమాణ స్వీకారాన్ని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. వేదికకు దూరంగా ఉన్న వారికి కనిపించేందుకు రెండు వైపులా భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. ముందుగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం మధ్యాహ్నం 1.04 గంటలకు కార్యక్రమం మొదలైంది. రేవంత్ ప్రసంగం, రెండు ఫైళ్లపై సంతకాలు పూర్తయిన తర్వాత గంటసేపట్లో పూర్తయింది. అంతకు ముందు తాజ్‌కృష్ణ హోటల్ నుంచి ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీతో పాటు రేవంత్ రెడ్డి స్టేడియంకు వచ్చారు. తొలుత ఖర్గేను రేవంత్ రెడ్డి ప్రధాన వేదిక పైకి తీసుకువచ్చారు. ఈ తర్వాత స్టేడియం ప్రధాన ద్వారం నుంచి ఓపెన్ టాప్ వాహనంలో సోనియాగాంధీతో పాటు రేవంత్ రెడ్డి లోపలికి వచ్చారు. ప్రజలకు అభివాదం చేశారు. సోనియాగాంధీని చూసిన జనం ఉబ్బితబ్బిబ్బయ్యారు. చప్పట్లు చరిచారు. కేరింతలు కొట్టారు. సోనియాను వేదికపై కూర్చోబెట్టిన తర్వాత రాహుల్, ప్రియాంక గాంధీలను రేవంత్ తోడ్కొనివచ్చారు. రాహుల్, ప్రియాంకలు కూడా ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేశారు. ఆ తర్వాత కిందికి దిగి ప్రజలకు అభివాదం చేస్తూ వేదికపైకి వచ్చారు. వేదికపైనుంచి కూడా అన్ని దిక్కులు తిరిగి ప్రజలను ఉత్సాహపర్చారు. ఆ తర్వాత గవర్నర్ తమిళి సై సౌందరరాజన్‌ను రేవంత్ రెడ్డి స్వయంగా వేదికపైకి తోడ్కొని వచ్చారు. గవర్నర్ వేదికపైకి వచ్చిన తర్వాత సోనియా, ఖర్గేలకు నమస్కరించారు. ఆ తర్వాత జాతీయ గీతాలాపన తర్వాత ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రారంభమైంది. తొలుత సిఎంగా అనుముల రేవంత్ రెడ్డితో గవర్నర్ ప్రమాణం చేయించారు. ఆ తర్వాత వరుసగా 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి దైవసాక్షిగా ప్రమాణం చేశారు. ఆయనతో పాటు ధనసరి అనసూయ సీతక్క తప్ప మిగతా మంత్రులు దైవసాక్షిగా ప్రమాణం చేశారు.

సీతక్క పవిత్ర హృదయం సాక్షిగా ప్రమాణం చేశారు. దామోదర రాజనరసింహ ఆంగ్లంలో ప్రమాణం చేయడం విశేషం. తొలుత సిఎంగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణం చేసిన అనంతరం వరుసగా మల్లు భట్టి విక్రమార్క, కెప్టెన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనరసింహ, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, డి శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావుతో గవర్నర్ ప్రమాణం చేయించారు. రేవంత్ రెడ్డి ప్రమాణం చేస్తున్న సందర్భంగా నినాదాలు మిన్నుముట్టాయి. జై రేవంత్ ...సిఎం రేవంత్ , జై కాంగ్రెస్ .., జై సోనియా..జై రాహుల్ ..,జై ప్రియాంక నినాదాలతో స్టేడియం దద్దరిల్లింది. మరోవైపు స్టేడియం బయట టపాకులతో మారుమోగింది. రేవంత్ ప్రమాణం చేస్తున్న సందర్భంగా చప్పట్లతో జనం జైకొట్టారు. ప్రమాణం అనంతరం ప్రమాణ పత్రంపై సంతకం చేసి గవర్నర్‌కు, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అగ్ర నేతలు సోనియా, రాహుల్, ప్రియాంక, కర్నాటక సిఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సిఎం సుఖీందర్ సింగ్‌లకు నమస్కరించి ఆశీస్సులు స్వీకరించారు. మంత్రులుగా ప్రమాణం చేసిన తర్వాత అందరు మంత్రులు కూడా గవర్నర్‌తో పాటు తమ నేతలకు నమస్కరించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రమాణం చేసిన అనంతరం సోనియాగాంధీకి పాదాభివందనం చేశారు. వెంటనే సోనియాగాంధీ వారిని ఆలింగనం చేసుకున్నారు. మరో మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా సోనియాకు పాదాభివందనం చేయడం విశేషం. మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, కోమటిరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రమాణం చేస్తున్న సందర్భంగా ప్రజలు హర్షధ్వానాలు చేసి జోష్ నింపారు.

# పంట నష్టం

≫ పంటలు నీటిపాలయ్యాయి. ఈ పంటలు అన్నీ మరో వారం రోజుల్లో చేతికి వస్తాయనగా మిచౌంగ్ తుఫాను విరుచుకుపడింది. అసలే వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా మారింది. ప్రభుత్వం తుఫాను నష్టాన్ని అంచనా వేయడానికి అధికార బృందాలను ఏర్పాటు చేసింది. అయితే పంటచేలల్లో నీరు తీయకపోవడంతో అంచనా వేసే పరిస్థితులు లేవు. భారీ వర్షాలతో భూగర్భజలాలు పెరగడంతో నీరు బయటకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. తుఫాను కారణంగా గుంటూరు, బాపట్ల జిల్లాల్లో పంట నష్టం తీవ్రస్థాయిలో ఉంది. ఈ జిల్లాలోని మేడికొండూరులో అత్యధికంగా 133 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కృష్ణాజిల్లాలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అత్యధికంగా సుమారు లక్షా 80 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు. ఇక్కడ 2257 ఎకరాల్లో వేరుశనగ, 1457 ఎకరాల్లో మినప, పది ఎకరాల్లో పత్తి, నాలుగువందల ఎకరాల్లో మొక్కజొన్న పంటన దెబ్బతినింది. 62 హెక్టార్లలో అరటితోటలు ధ్వంసం అయ్యాయి. ఏడు జిల్లాల్లో పంట నష్టం అంచనా వేయడానికి నియమించిన అధికార బృందాలు వివరాలు అందించిన తరువాత జనవరినెలలో నష్టపరిహారాన్ని ఇచ్చే అవకాశంఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే వర్షాలకు తడిసిన, తేమ శాతం అధికంగా ఉన్న, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. ఇప్పటికే వ్యవసాయ ఉద్యాన శాఖల అధికారులు ఆర్బీకే సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ అప్రమత్తం చేస్తున్నారు. మరోపక్క దెబ్బతిన్న రోడ్లను తాత్కాలిక మరమత్తులు చేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అధ్వాన్నంగా మారాయి. వాహనాల రాకపోకలకు ఏమాత్రం అనువుగా లేకపోవడంతో మరిన్ని సమస్యలు ఎదురౌతున్నాయి. ఇప్పటికే విద్యుత్ పునరుద్దరణ పనులు పూర్తి చేశారు. అయితే సబ్‌స్టేషన్ల వద్ద మరికొంత పనులు చేపట్టవలసి ఉందని అధికారులు తెలుపుతున్నారు. ప్రస్తుతం ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా విద్యుత్తును అందిస్తున్నారు. వీటికి శాశ్వత స్థాయిలో మరమత్తులు చేయాల్సి ఉందని అధికారులు వివరించారు. ఈమేరకు అన్ని జిల్లాల నుంచి నివేదికలను రూపొందించి పంపించారు. అనూహ్యరీతిలో వచ్చిన మిచౌంగ్ తుఫాను రైతుల పాలిట శాపంగా మారింది. ప్రస్తుతం మరింత ఉదారంగా ఆదుకుంటేనే తాము ఆర్థిక సమస్యల నుంచి బయటపడతామని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం నుంచి తుఫాను దెబ్బతిన్న జిల్లాల్లో పర్యటించనున్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:07/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 642828
2nd Prize Rs.7000/- 38553
3rd Prize Rs.3500/-
32695 49677 51361 51769 52771
54823 76338 78050 94549 98778
4th Prize Rs.200/-
0506 0810 2700 3315 3392 3822 4604
8239 8708 9139
5th Prize Rs.100/-
1148 2414 3369 6019 7087 7955 8580
8801 9364 9862
6th Prize Rs.50/-
0088 1809 3427 5054 6451 7565 9221
0091 1823 3574 5261 6505 7604 9260
0123 1824 3696 5303 6541 7657 9378
0190 1983 3768 5310 6587 7671 9450
0417 2085 3849 5348 6666 7695 9474
0662 2834 3929 5663 6734 7716 9481
0776 2865 3959 5721 6910 8263 9695
0983 2912 4111 5906 6986 8269 9873
1050 2926 4129 5955 7017 8323 9888
1093 2946 4148 6102 7138 8480 9898
1094 3105 4445 6128 7155 8486
1155 3119 4621 6140 7192 8522
1182 3288 4676 6233 7227 8604
1244 3340 4737 6243 7454 8901
1668 3387 4869 6301 7478 9085

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 494701
2nd Prize Rs.7000/- 46217
3rd Prize Rs.3500/-
00126 11808 28054 32433 35149
40322 65095 74842 75698 76798
4th Prize Rs.200/-
0254 0705 2003 3664 4404 6075 6589
7528 8021 9379
5th Prize Rs.100/-
1067 1446 3697 3735 3886 4834 5281
5978 6115 9588
6th Prize Rs.50/-
0002 1630 3486 5630 7150 8136 9140
0163 2021 3524 5696 7212 8151 9225
0269 2166 3572 5802 7368 8194 9226
0433 2180 3581 5878 7556 8281 9305
0559 2197 3678 5905 7663 8304 9401
0809 2549 4114 5926 7696 8349 9478
0948 2815 4156 6191 7711 8430 9512
0962 2886 4203 6227 7761 8439 9789
1092 2908 4482 6430 7857 8494 9950
1123 2945 4655 6510 7915 8621 9958
1138 3023 4725 6527 7993 8647
1214 3053 4754 6678 8042 8811
1336 3056 4796 6739 8049 8987
1537 3234 5154 6845 8057 9065
1581 3351 5261 6922 8096 9093

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:07/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 265460
2nd Prize Rs.7000/- 36295
3rd Prize Rs.3500/-
06500 16174 34910 43022 59752
67959 69698 80459 83420 91578
4th Prize Rs.200/-
0916 1075 1718 2110 3441 4021 6392
7661 7798 8900
5th Prize Rs.100/-
1068 1291 1399 2194 2933 4430 4614
4839 5120 5299
6th Prize Rs.50/-
0047 1279 2784 4832 5686 7621 8751
0066 1409 2954 4977 5757 7684 8763
0110 1487 3298 4983 5763 7689 8774
0112 1497 3336 5014 6148 7806 8870
0134 1565 3409 5056 6194 7818 8882
0173 1600 3567 5089 6402 7841 8957
0186 1711 3635 5160 6403 7910 9240
0254 2055 3641 5290 6475 8174 9302
0460 2182 3913 5310 6580 8246 9761
0525 2430 4104 5311 6893 8398 9799
0777 2522 4148 5467 6901 8488
0929 2525 4347 5475 7093 8534
1005 2614 4422 5564 7100 8610
1096 2731 4622 5633 7114 8661
1232 2777 4771 5679 7426 8703

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 531481
2nd Prize Rs.7000/- 00007
3rd Prize Rs.3500/-
10678 12515 12792 15038 17044
63305 64778 84348 92576 95678
4th Prize Rs.200/-
0111 0938 2538 2777 3748 5422 7895
8194 8195 8631
5th Prize Rs.100/-
1688 1991 3335 3760 4042 4600 7015
8037 9772 9902
6th Prize Rs.50/-
0129 2528 4417 5763 7124 8516 9695
0173 2641 4419 5878 7244 8902 9778
0257 2742 4608 5949 7258 8937 9812
0310 2863 4612 5978 7282 8944 9836
0401 2950 4661 6019 7459 8952 9850
0716 3021 4966 6026 7658 9027 9861
1204 3066 5182 6066 7814 9071 9951
1570 3125 5198 6197 7888 9175 9975
1576 3135 5309 6289 7919 9234 9985
1690 3208 5403 6345 8006 9281 9986
1990 3413 5555 6416 8057 9289
2019 3421 5556 6673 8119 9370
2104 4032 5569 6744 8185 9407
2219 4296 5646 6746 8336 9544
2322 4333 5737 7001 8515 9666

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:07/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 143124
2nd Prize Rs.7000/- 07997
3rd Prize Rs.3500/-
06480 12467 13443 18675 34756
37568 38392 70154 82093 93630
4th Prize Rs.200/-
0577 1074 2706 3914 6119 6461 6508
8103 9855 9970
5th Prize Rs.100/-
0865 2118 2659 6003 6058 6145 6384
6680 7734 9506
6th Prize Rs.50/-
0087 1170 2565 4331 6063 8204 9089
0164 1354 2574 4473 6080 8286 9108
0190 1457 2586 4550 6346 8306 9357
0285 1476 2606 4621 6347 8308 9404
0303 1560 2651 4625 6513 8382 9504
0435 1633 2859 4661 7056 8389 9523
0487 1650 2945 4664 7134 8423 9676
0543 1718 3048 4677 7350 8496 9769
0637 1844 3558 4774 7366 8560 9800
0681 1863 3828 4890 7508 8561 9895
0748 1927 3981 4903 7562 8732
0759 2062 4017 5540 7651 8759
0880 2116 4105 5599 7839 8956
0994 2157 4108 5783 7867 9022
1050 2311 4277 5899 7869 9030

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 371524
2nd Prize Rs.7000/- 28957
3rd Prize Rs.3500/-
00330 04951 19478 31039 42806
65924 77084 86126 87137 99503
4th Prize Rs.200/-
1779 2305 2481 4789 4935 6854 7602
8108 8748 9533
5th Prize Rs.100/-
0594 3199 3241 3430 3745 4597 5299
5344 5987 7467
6th Prize Rs.50/-
0111 2094 3694 5501 7195 8226 9052
0381 2163 3855 5521 7211 8236 9067
0552 2164 3923 5713 7249 8277 9268
0593 2246 3962 5891 7290 8363 9345
0596 2342 4045 5902 7388 8396 9455
0788 2357 4100 5911 7510 8471 9710
1066 2367 4140 6153 7516 8529 9774
1208 2607 4204 6205 7598 8690 9820
1430 2790 4360 6371 7708 8691 9863
1441 3055 4616 6447 7748 8716 9914
1511 3128 4740 6746 7752 8741
1636 3247 5262 6804 7753 8753
1676 3261 5308 6935 7868 8781
1863 3385 5432 6947 8003 8787
1918 3636 5445 6968 8167 9040

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:07/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 717279
2nd Prize Rs.7000/- 88791
3rd Prize Rs.3500/-
18372 30427 31776 35876 42053
43564 50369 59896 78759 95853
4th Prize Rs.200/-
0005 1291 1867 2997 3406 5023 7499
7724 8796 9774
5th Prize Rs.100/-
0036 0218 0238 0249 3072 5285 6178
6586 8515 9118
6th Prize Rs.50/-
0150 1994 3565 5056 6576 7618 9260
0186 2051 3577 5255 6657 7691 9321
0441 2191 3861 5332 6666 7692 9362
0527 2219 3932 5610 6704 7694 9693
0688 2448 3987 5689 6754 7769 9744
0721 2524 4031 5740 6831 7838 9810
0725 2550 4239 5745 6937 7932 9812
0895 2587 4262 5835 6970 7940 9827
0999 2698 4344 5892 7004 8225 9899
1066 2806 4388 5922 7007 8431 9916
1148 2909 4403 6208 7115 8470
1157 2913 4441 6255 7129 8504
1324 3221 4558 6312 7291 8606
1578 3295 4749 6424 7378 8749
1725 3403 4814 6508 7381 8945

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 971958
2nd Prize Rs.7000/- 93374
3rd Prize Rs.3500/-
08320 24083 34394 39165 39736
45505 60562 71457 75514 80724
4th Prize Rs.200/-
0014 3882 3979 5471 5583 8076 8837
8905 9730 9882
5th Prize Rs.100/-
0440 0980 3808 4190 4480 5389 6503
6672 6886 9098
6th Prize Rs.50/-
0092 1597 2827 4288 5691 7151 9170
0158 1666 2857 4413 5693 7156 9250
0194 1677 3217 4607 5865 7296 9289
0263 1770 3246 4775 5991 7357 9381
0314 1941 3275 4963 6011 7487 9401
0320 2078 3290 5067 6060 7815 9518
0458 2127 3341 5104 6277 7930 9595
0547 2318 3399 5151 6462 7951 9716
0931 2352 3474 5196 6664 8156 9935
0971 2469 3501 5270 6775 8360 9949
1012 2534 3637 5302 6963 8533
1026 2644 3646 5352 6990 8649
1134 2672 3939 5428 7012 8651
1466 2708 4167 5501 7033 8904
1546 2750 4234 5609 7102 8919

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:07/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 826291
2nd Prize Rs.7000/- 52842
3rd Prize Rs.3500/-
16747 23496 30948 36379 67093
67328 71123 78362 83322 95837
4th Prize Rs.200/-
0334 0845 1081 2646 5705 6286 6964
7078 9192 9827
5th Prize Rs.100/-
0158 0478 0885 1396 1451 2724 4079
5335 7097 9653
6th Prize Rs.50/-
0027 1478 2464 3489 4943 7008 8381
0042 1533 2558 3594 5140 7166 8816
0094 1541 2660 3595 5183 7362 8854
0113 1547 2848 3672 5528 7363 9000
0244 1595 2902 3687 5862 7388 9123
0393 1627 3049 3853 5928 7417 9519
0568 1682 3072 3934 5937 7548 9610
0645 1841 3074 3977 6067 7654 9763
0818 1930 3143 4085 6175 7821 9874
0822 1942 3255 4312 6384 7852 9902
1110 1985 3259 4341 6410 7853
1316 2095 3282 4375 6754 7857
1318 2131 3346 4412 6895 8125
1430 2407 3409 4521 6921 8257
1456 2425 3461 4650 6969 8318

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 335285
2nd Prize Rs.7000/- 72769
3rd Prize Rs.3500/-
18020 22438 34512 37898 39112
45429 45873 76708 82001 99856
4th Prize Rs.200/-
1228 1303 3837 4540 4643 5839 5950
6807 8076 9959
5th Prize Rs.100/-
0359 0681 2570 2843 3525 3926 4566
5465 6014 9030
6th Prize Rs.50/-
0178 1901 3133 4721 6205 7678 8699
0241 1930 3148 4786 6310 7691 8784
0433 1976 3280 4830 6326 7700 8900
0585 2048 3328 4870 6429 7814 9123
0662 2183 3437 4885 6449 7855 9234
0688 2290 3846 5011 6602 8004 9262
0784 2356 4030 5039 6637 8022 9462
1046 2359 4127 5056 6742 8147 9857
1142 2425 4138 5171 6831 8339 9866
1613 2544 4198 5545 6977 8427 9915
1663 2681 4316 5713 7138 8433
1673 2770 4369 5821 7406 8480
1811 2795 4378 5998 7532 8577
1823 3061 4421 6055 7574 8593
1850 3111 4484 6108 7599 8623

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:07/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 761790
2nd Prize Rs.7000/- 83168
3rd Prize Rs.3500/-
15731 26944 37324 37747 48651
59445 61385 72418 83815 94759
4th Prize Rs.200/-
0324 0618 0788 0959 1207 2677 3436
5935 6806 8971
5th Prize Rs.100/-
0421 0802 0985 1929 2352 2423 2823
3573 5700 9687
6th Prize Rs.50/-
0096 1389 2981 4005 6043 7547 9042
0103 1502 3052 4205 6311 7550 9497
0211 1654 3189 4388 6375 7553 9548
0234 1677 3312 4475 6506 7591 9596
0255 1692 3339 4488 6521 7684 9643
0492 1901 3341 4926 6607 7686 9660
0494 1923 3409 4944 6634 7843 9705
0526 2094 3566 5042 6676 7917 9763
0792 2274 3584 5190 6807 8032 9806
0963 2381 3686 5226 7014 8185 9890
0967 2394 3749 5586 7085 8417
1030 2561 3791 5653 7195 8434
1082 2637 3833 5656 7275 8725
1100 2826 3896 5726 7441 8786
1387 2837 3952 6020 7466 9025

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 836148
2nd Prize Rs.7000/- 58246
3rd Prize Rs.3500/-
14341 25280 25859 36600 47267
58781 69743 71507 82152 93915
4th Prize Rs.200/-
0618 1041 1723 2561 5641 6488 6890
7125 8322 9033
5th Prize Rs.100/-
1399 1589 1825 2425 2895 5056 5705
5927 6060 8563
6th Prize Rs.50/-
0223 2161 3950 5437 6834 8344 9302
0511 2268 3965 5464 7020 8358 9346
0967 2607 4175 5784 7049 8550 9427
1013 2848 4186 5939 7105 8626 9485
1048 3110 4263 5993 7235 8628 9511
1080 3144 4338 6015 7312 8661 9644
1179 3169 4378 6053 7529 8744 9876
1462 3193 4443 6058 7656 8785 9888
1530 3197 4582 6095 7661 8844 9927
1783 3479 4602 6200 7745 8896 9997
1790 3587 4627 6321 7864 8978
1827 3838 4977 6397 7905 9054
2103 3895 5010 6556 8011 9113
2133 3910 5162 6609 8113 9247
2148 3945 5178 6651 8120 9299

# ఆలయాల సంరక్షణకు కట్టుబడి ఉన్నాం: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల సంరక్షణ,అభివృద్ధి తమ ప్రభుత్వ కీలకలక్ష్యమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆలయాల ప్రాచీనతకు తగినట్లుగా వాటిని మరింతగా తీర్చిదిద్దుతామన్నారు.సనాతన సంప్రదాయక ధర్మాలను కాపాడుకుంటూ దేవాలయాలు నిత్యశోభతోవర్ధిల్లే విధంగా కార్యచరణ ఉంటుందన్నారు. శ్రీకనకదుర్గమ్మ ఆలయాభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. విజయవాడ ఇంద్రకీలా ద్రి అభివృద్ధిపనులకు సీఎం జగన్ గురువారం ఉదయం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు.వీటి వ్యయం అంచనా రూ.215.,05 కోట్లుగా దేవాదాయశాఖ అధికార యంత్రాంగం అంచనావేసింది.ఉదయం 8.35 గంటల ప్రాంతంలో తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరిన సిఎం జగన్ విజయవాడ కనకదుర్గనగర్‌కు చేరుకున్నారు.అక్కడ ఆయనకు దేవాదాయశాఖా నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ. శ్రీకనకదుర్గమ్మ ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, దేవాదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వలైవన్, కమీషనర్ ఎస్,సత్యనారాయణ,ఈవో రామారావు తదితరులు స్వాగతం పలికారు. తదుపరి ఆయన పండిత ఆశ్శీసులు అందజేసారు, శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చరణతో ఆయనకు సనాౖనం జరిపి, ఆయన పట్టువస్త్రాలు,శ్రీ కనక దుర్గమ్మ భారీ చిత్రపటాన్ని అందజేసారు.అభివృద్ధి పనులకు సిఎం జగన్ భూమి పూజలు నిర్వహించారు. కొన్ని కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేసారు. రూ.57 కోట్లు రాష్ట్ర నిధులతోను, రూ.30కోట్లుతో అన్న ప్రసాదభవనం, రూ.27 కోట్లుతో నిర్మిస్తున్నపోటు భవనం, రూ.13కోట్లుతో ఎలివేటేడ్ క్యూకాంప్లెక్స్, రూ.15కోట్లుతో రాజగోపురం ముందు భాగం వద్ద మెట్ల నిర్మాణం, రూ.23,50కోట్లుతో రాజగోపురం ముందు భాగం వద్ద మెట్ల నిర్మాణం, రూ.23.50కోట్లు దక్షిణ అదనపు క్యూ కాంప్లెక్స్, రూ.7,75కోట్లుతో కనక దుర్గానగర్ ప్రవేశం వద్ద మహారాజ ద్వార నిర్మాణం రూ.18.30 కోట్లుతో మల్లిఖార్జున మహామండపం వద్ద క్యూ క్లాంపెక్స్ మార్పు, రూ.19కోట్లుతో నూతన కేశఖండనశాల నిర్మాణం,రూ.10కోట్లుతో ప్రస్తుత గోశాల భవాన్ని బహుళ సముదాయంగా మార్చే పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ నిధులత రూ.5.60ల లక్షలతో చేట్టిన మల్లేశ్వరస్వామి ఆలయం,రూ.4.25 కోట్లతో ఇంద్రకీలాద్రి కొండ రక్షణ పనలు,రూ.3.25కోట్లుతో చేపట్టిన ఎల్టీ ప్యానల్ బోర్డులు, ఎనర్జీ,వాటర్ మేనేజ్‌మెంట్, స్కాడా పనులు పూర్తయ్యాయి.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 70కోట్లు నుంచి కేటాయించిన పనులతో నిర్మించారు.వీటిని సీఎం జగన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ పాతపాడు గ్రామంలోని ఆలయానికి చెందిన స్థలంలో దేవస్థానం నిధులు రూ.5.66 కోట్లుతోఒక మెగా వాటర్‌సోలార్ విద్యుత్తు కేంద్రం, కొండ దిగువన రూ.23లక్షలతో బొద్దు బొమ్మ, అమ్మవారి పాత మెట్లమార్గంలోని ఆంజనేయ స్వామి, వినాయక స్వామి ఆలయ ప్రారంభోత్సవ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.భవన నిర్మాణం ఆలయాల అభివృద్ధి ప్రభుత్వం చేపట్టిన చర్యలు వేగవంతంగా జరగాలన్నారు.పనులన్ని వేగవంతంగా జరిగేందుకు దేవాదాయశాఖాపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కోరారు.ఆయా కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను సీఎం జగన్‌కు కొట్టు సత్యనారాయణ వివరించారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో ఏపీపీఎస్సీ ద్వారా 59 మంది గ్రేడ్-3 ఈవోల నియామకం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే వీరిలో 54 మందికి అలాట్‌మెంట్ ఇచ్చామన్నారు.రాష్ట్రంలో కీలక పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేస్తామన్నారు. దేవాలయాల అభివృద్ధి విషయంలో తమ పార్టీ ఒక నిర్దిష్ట కార్యచరణతో పనిచేస్తుందన్నారు.రూ.549 సీజీఎఫ్ నిధులతో దేవాలయాల పునరుద్దరణ చేస్తున్నామన్నారు. కొత్త వాటిని నిర్మిస్తున్నామన్నారు. అర్చకులకు వేతన సవరణను అమలు చేస్తున్నామన్నారు.ఆలయాలకు దూపనైవేద్యాలకు ఒక్కో గుడికి రూ.5వేలు ఇస్తున్నామన్నారు.ఆలయాల విశిష్టతను అనుసరించి దర్శించేందుకు వచ్చే భక్తులకు మంచి సౌకర్యాలు ఉండాలని సీఎం జగన్ ఉపముఖ్యమంత్రి సూచించారు.మన రాష్ట్రంలో ప్రతి పుణ్యక్షేత్రంలోను ఆధ్యాతిక శోభతో పాటు,పర్యాటకులను ఆకర్షించే దిశలో చర్యలుండాలన్నారు.ఆలయాలు అభివృద్ధి చెందిన ప్రాంతాలు విశేషంగా అభ్యున్నతి సాధిస్తాయన్నారు.ఆలయాల పరిరక్షణకు చర్యలు ముమ్మరం చేయాలన్నారు.

## కార్డుల పంపిణి

≫ ఒక్కరి డాటా అందుబాటులో ఉంటుందన్నారు. మరింత మెరుగ్గా జనవరి నుంచి జగనన్న ఆరోగ్య సురక్షణ-2 కార్యక్రమం జరుగుతుందన్నారు. వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మువ్వాల తిరుమల కృష్ణబాబు,వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ మంజుల, ఆరోగ్యకుటుం సంక్షేమశాఖ కమీషనర్ జె,నివాస్, ఆరోగ్యశ్రీ సిఇఒ డాక్టర్ వెంకటేశ్వర్, డిఎంఇ డాక్టర్ నర్సింహం తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

## అందరికీ సంక్షేమ పథకాలు : గవర్నర్ నజీర్

≫ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు పథకాలు అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఇవి నూటికినూరుశాతం లబ్దిదారులకు అందించాలన్న ఆశయంతో వికసిత్ భారత్ జరుగుతుందన్నారు. గ్రామ,నగర పంచాయతీలు, పట్టణ,నగర పాలక సంస్థల పరిధిలో పథకాలపై అవగాహన కల్పించే దిశలో యాత్ర సాగుతుందన్నారు. అర్హత ఉండి ఇంకా ఎవ్వరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు వర్తింప చేయడం జరుగుతుందన్నారు.బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా వారికి కూడా పథకాలను చేరువ చేసే లక్ష్యంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా కార్యక్రమం జరుగుతుందన్నారు.మహిళలు స్వయం సహాయ సంఘాలు,వ్యవసాయ రంగంలో సాంకేతికతను ఉపయోగించుకుని ప్రోత్సహించేందుకు ప్రధాన మంత్రి మహిళా డ్రోను కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు.ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు,శాసనసభ్యులు మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి,జెడ్పీ చైర్పర్సన్ ఉప్పాల హారిక.ఎమ్మెల్సీ రుహుల్లా,జాయింట్ కలెక్టర్ డాక్టర్ సంపత్‌కుమార్, విజయవాడ నగర కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,సబ్ కలెక్టర్ అదితిసింగ్,వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు. ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో పలువురు లబ్దిదారులకు ఉజ్వల గ్యాస్ సిలెండర్లు(నమునా)లను, ఆయుస్మాన్ భారత్.స్వానిధి కార్డులను గవర్నర్ అబ్దుల్ నజీర్ అందించారు. రెండో ప్రపంచ యుద్దంలో సైనికునిగా సేవలందించిన 98ఏళ్ల నాగభూషణం,సేంద్రియ విధానాలతో వ్యవసాయరంగానికి విశేష సేవలు అందించిన రైతు మధుసూదన్‌రెడ్డిని గవర్నర్ సన్మానించారు.

# మీ కష్టాల్లో నేనుంటా..

≫ కోసం వలస వెళ్లిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. యువత ఉత్తరాంధ్రలోనే ఉండాలంటే ఉద్యోగాలు రావాలని అభివృద్ధి చెందితేనే ఉద్యోగాలు వస్తాయని ఆయన తెలిపారు. గతంలో విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో బోట్లు కాలిపోతే జనసేన ఆదుకుందని సుమారు 30 లక్షలరూపాయలు వరకు సహాయం అందించామని వాళ్లకు తాము ఇచ్చినవి సరిపోవు కానీ తమకు జనసేన అండగా ఉండేందుకే అందించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం పొత్తులు తప్పనిసరి అని తిరిగి 5 సంత్సరాలు చేతిలో నుంచి జారిపోతే నేటి యువత భవిష్యత్తు ఏమైపోతుందని వీటి కోసం తాను ఎంతైనా తగ్గుతానని తెలిపారు. రాష్ట్రంలో ఎంతో మంది ఆడపిల్లలు కనిపించకుండా పోతున్నారని వాటిపై తాను స్పందిస్తే ఎద్దేవాచేసారని అన్నారు. పోలీసులకు ఎఫ్ఐఆర్ నమోదు అయితే గాని లెక్కలు తెలియవని తను ఎఫ్ఐఆర్ వేయకుండానే తన వద్ద లెక్కలు ఉన్నాయని ఆయన అన్నారు. తాను విశాఖలో జనవాణి నిర్వహించే సమయంలో అనకాపల్లి నుండి ఒక వ్యక్తి వచ్చి తన కుమార్తె కనిపించటంలేదని చెప్పడంతో జనసైనుకుల వాటిపై ఆరా తీసేసరికి వారం రోజుల్లో ఆపిల్ల ఇంటికి చేరిందని ఆయన తెలిపారు. పోలీసు వ్యవస్థను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వాళ్లు బలపడాలని ఆయన సూచించారు. జనసేన, టిడిపి సంయుక్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసాకా పోలీసులకు పూర్వవైభవం వస్తుందని ఆయన తెలిపారు. తన సినిమా వస్తే చీఫ్ సెక్రటరీ దగ్గర నుండి ఎంఆర్‌ఓ వరకూ సినిమాధియేటర్లు వద్ద ఉంచి టికెట్లు ధర తగ్గించిన ఉద్యోగాలు చెయ్యించారని ఇంత దిగజారుడు రాజకీయాలు తాము చేయ్యామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.నాగబాబు, పంచకర్ల రమేష్ బాబు, కోన తాతారావు, పంచకర్ల సందీప్, భీశెట్టి వసంతలక్ష్మి.మూగి శ్రీనివాసరావు, పరుచూరి భాస్కరావు, పశుపులేటి ఉషాకిరణ్, శివదత్తు , కందులనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచే సామాజిక విప్లవం

≫ లక్షల మందికిపైగా ఇంటి స్థలాలను ఇచ్చి పక్కా గృహాలను కడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న మహనీయుడు సిఎం జగన్ ఒక్కరేనని కీర్తించారు. ఒకటో తేదీ ఉదయాన గడపల దగ్గరే పింఛన్లు అందిస్తూ, అవ్వాతాతల మొహాల్లో వెలుగులు నింపుతున్నారు. ఎంపి నందిగాం సురేష్ మాట్లాడుతూ.. 25 మంది మంత్రి వర్గంలో సామాజిక న్యాయాన్ని ఎలా చేయాలో దేశానికి చాటి చెప్పిన ఘనుడు జగన్ అన్నారు. ఐదుగురు డిప్యూటీ సిఎంలను నియమిస్తే, నలుగురు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల వారేకావడం హర్షించ దగ్గ విషయం. 2022 మంత్రి వర్గ పునర్ వ్యవస్థీకరణలో ఆ వర్గాలకు చెందిన వారికి ఏకంగా 17 పదవులిచ్చారు. ఎవరు మనకు ధైర్యాన్ని ఇస్తారో ఎవరు మనకు మంచి చేస్తారో ఆలోచించి సరైన నిర్ణయాలు తీసుకొని ఓటు వేయాలని సూచించారు. మనకు సాధికారత ఇచ్చిన జగనన్నకు మనం తిరిగి అధికారం ఇవ్వాలన్నారు. మడకశిర అబ్జర్వర్ పోకల అశోక్‌బాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ వారి సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అట్టడుగువర్గాల పిల్లల కోసం, పేద పిల్లల కోసం వారి ప్రాథమిక విద్య నుంచే లబ్ది చేకూరేలా సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు ద్వారా కార్పోరేషన్ స్కూళ్ల స్థాయికి అభివృద్ధి చేశారన్నారు. ఇంగ్లీష్ మీడియం బోధనను ప్రవేశ పెట్టి, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన పథకాల ద్వారా నాణ్యమైన విద్యను అందించారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో జగనన్నతో పోటీ పడే వారే లేరన్నారు. భవిష్యత్తులో రారన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి శంకర్‌నారాయణ, ఎంఎల్ఏ తిప్పేస్వామి, ఎంపిలు గోరంట్ల మాధవ్, హిందూపురం సమన్వయకర్త దీపిక, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పి చైర్మన్ గిరిజమ్మ, బోయ వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్‌లు పొగాకు రామచంద్ర, నళిని, రంగే గౌడ్ నియోజకవర్గంలోని ఎంపిపిలు, జడ్పిటిసిలు, కన్వీనర్లు సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 08-12-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ఏకాదశి పూర్తి, హస్త ఉ.8.53,
వ.సా.5.30-7.13, దు.ఉ.8.38-9.23,
2) మ.12.21-1.06
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** అవసరాలను పరిగణలోనికి తీసుకుని ఇష్టం లేకపోయినా కొన్ని కార్యక్రమాలను చేపడతారు.

**వృషభం :** చెవి, ముక్కు ,గొంతు సంబంధిత ఇబ్బందులను ఎదుర్కొన వలసి వస్తుంది. దైవదర్శనం.

**మిథునం :** వృత్తి, ఉద్యోగాలపరంగా ఆధిక్యతను కలిగి ఉంటారు. ఉన్నతాధికారుల మెప్పును సాధిస్తారు.

**కర్కాటకం :** కుటుంబ వాతావరణం అనుకూలంగా ఉంటుంది. సంతాన విషయమై సుదీర్ఘ ఆలోచనలు చేస్తారు.

**సింహం :** ప్రజా సంబంధాలు పెంచుకొనడానికి గాను చేసే ప్రయత్నాలు సూత్రప్రాయంగా ఉంటాయి.

**కన్య :** సామాజిక సేవలో పాల్గొని ఔదార్యం కలిగిన వ్యక్తిగా పేరు తెచ్చుకుంటారు. వాహన యోగం.

**తుల :** విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. బ్యాంక్ లావాదేవీల పైన ప్రత్యేక దృష్టిని సారిస్తారు.

**వృశ్చికం :** బాధ్యతల నిర్వహణలో ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా నిబ్బరంగా వ్యవహరిస్తారు.

**ధనుస్సు :** మీరంటే ఇష్టం లేని వారు మిమ్మల్ని నిందారోపణలకు గురి చేస్తారు. వస్తు లాభాలు.

**మకరం :** దైనందిన కార్యక్రమాలలో స్వల్పమైన మార్పులను చేస్తారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**కుంభం :** వివాదాలు, కోపతాపాలతో కాలహరణం కానివ్వకుండా జాగ్రత్తలు తీసుకోగలుగుతారు. ధనలాభం.

**మీనం :** పెట్టుబడులు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. అపాత్రదానం కూడదన్న సత్యాన్ని తెలుసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కౌలి, హైదరాబాద్

సండే వార్త
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
8-12-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 308, పేజీలు : 12 వెల : 6.50

ఆలయాల సంరక్షణకు కట్టుబడి ఉన్నాం: సిఎం జగన్ 2లో

వచ్చే మార్చి 17న రష్యా అధ్యక్ష ఎన్నికలు 5లో



# తక్షణమే సహాయచర్యలు చేపట్టండి: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాను ప్రభావిత జిల్లాలపై పూర్తి దృష్టి పెట్టి సహాయక చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేసారు. మాండూస్ తుఫాను తీరం దాటినప్పటికి ఆ ప్రభావం రాష్ట్రంలోని పలు జిల్లాలపై పడింది. కీలకంగా ఆరు జిల్లాల్లో తుఫాను కారణంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు ఇంకా కురుస్తున్నాయి. నెల్లూరు, చిత్తూరు, బాపట్ల, తిరుపతి, ఉమ్మడిగోదావరి, గుంటూరు జిల్లాలో ప్రభావం స్పష్టంగా కన్పిస్తోంది. సిఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. తుఫాను తీరం దాటినప్పటికి మరో రెండు రోజులు ఆ ప్రభావం రాష్ట్రంపై ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో సిఎం జగన్ అధికారులకు సహాయకచర్యలపై పలు ఆదేశాలు ఇచ్చారు. వర్షాలు తగ్గిన ప్రాంతాలో పంట నష్టం చురుగ్గా జరగాలన్నారు. వర్షాలకు ఇబ్బందులు పడ్డ వారిని ఆదుకోవాలన్నారు. తుఫాను తగ్గింది కదా అనే ఆలోచనతో మత్స్యకారులు ఎవరు సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళకుండా నిరోదించాలనే ఆదేశాల అమలు విషయంలో అత్యంత కీలకంగా వ్యవహారించాలని కోరారు. ఎక్కడా మత్స్యకారులు గల్లంతు వంటి సమాచారం వెలుగులోకి రాకూడదేదన్నారు. ఒక వేళ తగిన సమాచారం తెలియక మత్స్యకారులు వేటకు వెళ్ళితే, వెంటనే వారిని వెనక్కు తెప్పించే ప్రయత్నం చేయాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సిఎం జగన్ ఆదేశించారు. ప్రతి సహాయక శిబిరంలో వైద్యసేవలు, నాణ్యమైన ఆహారం, మంచినీరు ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు జరగాలన్నారు. ప్రతి బాధిత కుటుంబానికి రూ. 2000తో పాటుగా వారు వెళ్లే సమయానికి అవసరమైన అన్ని సహాయక చర్యలు తీసుకోవాలన్నారు. సహాయక కార్యక్రమాల్లో ఎక్కడా రాజీలేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సిఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయా జిల్లాలకు అదనంగా నిధులను కేటాయించినట్లు అధికారులకు సిఎం జగన్ తెలిపారు. బాధితులకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. మంచి భోజనం, మంచినీరు అందించాలన్నారు. వర్షాల తరువాత కూడా వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. తిరుమల దర్శనానికి వచ్చిన భక్తులకు సహాయంగా నిలవాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. రైళ్ళు, విమానా రద్దయిన పరిస్థితుల్లో వారికి అన్ని రకాలుగా తోడుగా ఉండాలన్నారు. ప్రమాదకర పరిస్థితుల నేపథ్యంలో భక్తులు కిందకు రాకుండా పైనే ఉంచాలని ఆదేశాలు జారీ చేసారు. కనీసం ఒకటి, రెండు రోజుల పాటి వారికి తగిన వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, వంటనూనె ప్యాకెట్, ఉప్పు, పప్పు, కారం, ఉల్లిపాయలు అందించాలని సిఎం జగన్ సూచించారు. వానలు తగ్గిన వెంటనే పంట చేలను పరిశీలించి నష్టం అంచనావేయాలని తెలిపారు.


గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న రేవంత్ రెడ్డి

## తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్
# సిఎంగా రేవంత్

డిప్యూటీ సిఎం భట్టి, మరో 10 మంది మంత్రుల ప్రమాణం

ప్రమాణం చేయించిన గవర్నర్ తమిళిసై

హాజరైన సోనియా, ఖర్గే, రాహుల్, ప్రియాంక తదితర కాంగ్రెస్ నేతలు

వేలాది ప్రజల హర్షధ్వానాలతో దద్దరిల్లిన ఎల్బీ స్టేడియం

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** జనం..ఎటు చూస్తే అటు జనం... వేలాదిమంది ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు సబ్బండ వర్గాల హర్షధ్వానాలు, కేరింతలు, కాంగ్రెస్ పార్టీ జెండాల రెపరెపలు , ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా ఎనుముల ంవంతరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. లాల్ బహదూర్ స్టేడియం (ఎల్‌బి స్టేడియంలో) గురువారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. జనంలో జోష్ నింపింది. ఆ ప్రాంతమంతా పండుగ వాతావర ణాన్ని తలపించింది. మహిళలు, యువకులు, వృద్ధులుఅనే తారతమ్యం లేకుండా వేలాది మంది ఈ కార్యక్రమానికి రావడంతో స్టేడియం లోపల, బయట కార్యకర్తలు, ప్రజలతో నిండిపోయింది. స్టేడియం నలువైపుల ఉన్న రోడ్లపై కూడా నిలబడేందుకు కూడా వీలు కానంతగా జనం అశేష సంఖ్యలో తరలి వచ్చారు. రాష్ట్రం నుంచే గాక, ఎపి, కర్నాటక, మహారాష్ట్ర నుంచి కూడా కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చారు. మధ్యాహ్నం 1.04 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉండగా 12 గంటల నుంచే జనం రావడం మొదలైంది. 12.30 వరకే స్టేడియం క్రిక్కిరిసిపోయింది. వివిఐపి, విఐపి, మీడియా గ్యాలరీల్లోకి జనం రావడంతో కూర్చున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదు >>2

# 8 లక్షల ఎకరాల్లో పంట నష్టం

మిచౌంగ్ తుఫానుతో అన్నదాతకుదేలు

తీవ్రంగా దెబ్బతిన్న ఏడు జిల్లాలు

రహదారులు అస్తవ్యస్తం

నీటిలోనే పంటచేలు, కాలనీలు


వర్షానికి తడిసి మొలకలొచ్చిన ధాన్యాన్ని చూపుతున్న రైతు


నీటమునిగిన ధాన్యం

**అమరావతి - ప్రభాతవార్త నెట్‌వర్క్:** మిచౌంగ్ తుఫాను రాష్ట్రాన్ని కుదిపివేసింది. చేతికి వచ్చిన పంట వరద నీటిలో మునిగిపోయింది. రహదారులు దెబ్బతిన్నాయి. తుఫాను తీరందాటి రెండు రోజులు అవుతున్నా పలు కాలనీల్లో ఇంకా నీరు నిలిచేఉంది. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడంతో పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా పునరుద్దరించడంలో సమస్యలు తలెత్తాయి. సముద్ర తీర గ్రామాలు నేలమట్టం అయ్యాయి. తిరుపతి, నెల్లూరు. ప్రకాశం, గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి జిల్లాల్లోని తీరప్రాంతాల్లో విషాదపు ఛాయలు అలుముకని ఉన్నాయి. కనీసం వంట చేసుకునేందుకు సామాగ్రి, సరుకులు కూడా లేని దుస్థితి నెలకొంది. సుమారు నాలుగు వందల వరకు పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసినా ఆశించిన మేరకు బాధితులను ఆదుకోలేని పరిస్థితి ఉంది. ఖరీఫ్ సీజన్‌లో 64 లక్షల 35 వేల ఎకరాల్లో వ్యవసాయ పంటలు, సుమారు 29 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగుచేస్తున్నారు.
వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇప్పటికే ఈ ఏడు జిల్లాల్లో 14 లక్షల 91 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఇక మిగిలిన 17 లక్షల ఎకరాల్లో పంటల కోతలు పూర్తయ్యాయి. సుమారు మూడు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. మరో పక్క కోతలు పూర్తయిన పంట కూడా నీటిలో తడిసి నాణ్యత కోల్పోయిందని రైతులు వాపోతున్నారు. వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, పొగాకు, మినప, పెసర వంటి >>2


ఆరోగ్యశ్రీపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి విడదల రజని

# 18 నుంచి ఆరోగ్యశ్రీ కొత్త కార్డుల పంపిణి

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం వైద్య రంగంలో సంచలనం సృష్టించే దిశలో సిఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారని వైద్య ఆరోగ్య శాఖామంత్రి విడదల రజని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల18 నుంచి కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తామన్నరు. ఇప్పటికే కార్డుల ప్రక్రియ ప్రారంభమైందన్నారు, సచివాలయాల వారిగా ప్రతి ఒక్కరికి నూతన కార్డులు అందుతాయని తెలిపారు. కార్డుల జారీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. వైద్యరంగంలో అమలువుతున్న కార్యక్రమాలపై ఆమె అధికారులతో బుధవారం సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్డుల జారీలో ఎటువంటి అక్రమాలు జరుగుకుండా చర్యలు తీసుకున్నామన్నారు. సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి ప్రతి >>2

## తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డికి సిఎం జగన్ శుభాకాంక్షలు

**విజయవాడ, డిసెంబరు7, ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు, మంత్రులకు సిఎం జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వై(ట్విటరు) వేదిక ట్వీట్ చేస్తూ నూతనంగా తెలంగాణాలో కొలువు దీరిన కొత్త ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలిపారు. రెండు తెలుగురాష్ట్రాలమధ్య సోదర భావం, సహకారం పరిఢవిల్లాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని సీఎం జగన్ ఆకాంక్షించారు.

# గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** పబ్లిక్ సర్వీసు కమీషన్ నోటిఫికేషన్ ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ప్రభుత్వం గ్రూపు-2 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటీఫికేషన్ నిరుద్యోగులు ఎదురు చూస్తున్న తరుణంలో త్వరలో విడుదల చేస్తామని గత నెలల్లో ఏపీ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో 331 ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఏపీ పబ్లిక్ సర్వీస్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఫిబ్రవరి 25వ తేదిన గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పబ్లిక్ సర్వీసు కమిషన్ తెలిపింది. ఈ పరీక్షలకు సంబంధించి దరఖాస్తులను ఈ నెల 21 నుంచి జనవరి10వరకు ఆన్‌లైన్ విధానంలో స్వీకరిస్తారు. పరీక్షార్ధులకు అర్హతలు, అనుసరించాల్సి విధానాలను పబ్లిక్ సర్వీసు కమీషన్ నోటీఫికేషన్‌లో వివరించింది. మొత్తం 897 పోస్టులకు విడుదలైన ఈనోటిఫికేషన్‌లో 331ఎగ్జిక్యూటీవ్ పోస్టుల వివరాలు, 566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల వివరాలు తెలిపింది.



గురువారం మడకశవిర సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి జయరామ్. సభకు హాజరైన జనసందోహం

# చరిత్రలో నిలిచే సామాజిక విప్లవం

మడకశిర సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రి జయరామ్

**మడకశిర టౌన్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** మడకశిర పట్టణంలో అమరాపురం సర్కిల్‌లో గురువారం జరిగిన బిసి సాధికారిక బస్సు యాత్రకు నియో జకవర్గంలోని ప్రజలు మహిళలు తరలివచ్చి బస్సు యాత్రను పండుగ వాతావరణంలా మార్చారు. ఇసుకేస్తే రాలనంత జనం ఎండలో సైతం నిలబడి నాయకుల ప్రసంగాలను విన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ.. రాష్ట్రంలో సామాజిక విప్లవానికి నాంది పలికిన వ్యక్తిగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. సామాజిక న్యాయం నినాదం కాదు అమలు చేయాల్సిన విధానమని అధికారంలోకి వచ్చిన మొదటి రోజు జగనన్న చెప్పారని దానికి అనుగుణంగానే కనీవిని ఎరుగని రీతిలో నవరత్నాల్లోని సంక్షేమ పథకాల ద్వారా పేదల ఖాతాల్లోకి రూ. 2.40 లక్షల కోట్లను డిబిటి ద్వారా జమ చేశారు. ఇందులో 75శాతం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకే చేరాయి. 30 >>2


ఉజ్వల గ్యాస్ లబ్దిదారుకు నమునా సిలెండరు అందిస్తున్న గవర్నర్ జస్టిస్ నజీర్

# అందరికీ సంక్షేమ పథకాలు : గవర్నర్ నజీర్

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు ద్వారా లబ్ది చేకూరాలని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. ప్రతి సంక్షేమ పథకం గురించి అందరికి తెలియాలన్నదే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఏర్పాటు చేసారన్నారు. విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాశాల ప్రాంగణం వెలుపల నుంచి వికసిత సంకల్పయాత్రకు సంబంధించిన పట్టణ ప్రాంత ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఇఐసీ) వాహనాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన, ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన, జన ఔషధి సుగమ్ తదితర స్టాళ్ల కళాక్షేత్రం ప్రాంగణంలో ప్రారంభించారు. అనుసరణగా కళా క్షేత్రం వేదికపై జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ >>2


గురువారం సుందరపు సతీష్‌కుమార్‌ను జనసేనపార్టీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ అధినేత పవన్ కల్యాణ్

# మీ కష్టాల్లో నేనుంటా..

మార్పు కోసం ప్రతీ ఒక్కరూ ఓటు వెయ్యండి

పోలీసుశాఖకు పునర్వైభవం తీసుకొస్తాం

ఆంధ్ర భవిష్యత్తు కోసం పొత్తు తప్పనిసరి

సతీష్‌కుమార్ పార్టీలోకి రావడంతో మరింత బలం పెరిగింది

విశాఖ బహిరంగసభలో పవన్ కల్యాణ్

**విశాఖసిటీ, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఓటు మార్పు, సుస్థిరతతోపాటు బలమైన రాష్ట్ర నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ ఓటు వెయ్యాలని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. గురువారం ఎంవిపి కాలనీలో గల ఏఎస్‌రాజా గ్రౌండ్‌లో సుందరపు సతీష్‌కుమార్ జనసేన పార్టీలో చేరే కార్యక్రమంలో పాల్గొనడానికి పవన్‌కల్యాణ్ నగరానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అంతా వైఎస్సార్సీ విముక్తి ప్రకటించేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సుందరపు సతీష్ ఎన్నో ఏళ్లుగా తనకు తెలుసునని పది సంత్సరాల క్రిందటే ఆయనకు పార్టీలోకి ఆహ్వానించామని ఆయన వ్యాపార రీత్యా రాజకీయాలలోకి రాలేనని తన వంతు మద్దతు ఇస్తానని తెలిపినట్లు చెప్పారు. ఆయన మద్దతు ఉన్నాప్పటికీ ప్రత్యేక్ష రాజకీయలలోకి సతీష్ రావడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.
ఎవరికి కష్టం వచ్చినా నేను ఉంటానని అది ఎవరూ మరచిపోవద్దు అనిఅన్నారు. రాష్ట్రభవిష్యత్తు కోసమే తాను టిడిపి, బిజెపితో మద్దతుఇస్తున్నానని స్పష్టం చేసారు. అధికారం కోసం ఓట్లు అడగటం లేదు మార్పుకోసమే ఓట్లు అడుగుతున్నానని ఉత్తరాంధ్ర చైతన్యవంతమైన నేలఅని కానీ ఇటువంటి ప్రదేశం నుండి యువత ఉద్యోగాల >>2



# సత్వరమే లాకుల వద్ద పేరుకుపోయిన చెత్త తొలగించాలి

## -మంత్రి విశ్వరూప్ ఆదేశం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 7 (ప్రభాతవార్త):**

తుఫాన్ ప్రభావంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణ పరిధిలో పలుచోట్ల లాకులు వద్ద పేరుకు పోయిన గుర్రపు డెక్క, తూడు వెంటనే తొలగించాలని రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పినిపే విశ్వరూప్ పురపాలక సంఘ, డ్రైనేజీ అధికారులను ఆదేశించారు. గురువారం డంపింగ్ యార్డ్ వద్ద, బస్టాండ్ వద్ద వంతెనలలో పేరుకుపోయిన తూడును, పూడికను అదేవిధంగా ఈదరపల్లి -నడిపూడి మార్గంలోని కుమ్మరి కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను మంత్రి విశ్వరూప్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ పేరుకుపోయిన తూడును పూడికలను పూర్తిగా తొలగించి ముంపుకు తావు లేకుండా చర్యలు గైకొనాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో పంట కాలువలు డ్రైన్లలో పూడికలు పేరుకుపోయిన నేపథ్యంలో వెంటనే వీటిని తొలగించి ఏ విధమైన ముంపుకు తావు లేకుండా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల తుఫాన్ మూలంగా కుంభవృష్టిగా కురిసిన భారీ వర్షాలకు తోడు ఈ యొక్క తూడు మూలంగా ముంపు నీరు సక్రమంగా క్రిందికి పారడం లేదని క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించడం జరిగిందని ఈ యొక్క పూడికతీత పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. స్థానిక పురపాలక సంఘ కమిషనర్ విఐపి నాయుడు స్థానిక తాసిల్దార్ పి శ్రీ పల్లవి, ఎంపీపీ కుడిపూడి భాగ్య లక్ష్మి ఎంపీడీవో జె వెంకటే శ్వరరావు తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.



# ఇర్రిపాకలో కోటి మట్టి శివలింగాల తో మహా కుంభాభిషేకం

## -మట్టి శివలింగాల తయారీ ప్రారంభించిన జ్యోతుల నెహ్రూ, నవీన్ దంపతులు

**జగ్గంపేట/గండేపల్లి డిసెంబర్ 7 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని మట్టి శివలింగాలతో మహా కుంభాభిషేకం నిర్వహించడానికి జ్యోతుల నెహ్రూ,మణి దంపతులు నిర్ణయించ తలపెట్టారు. డిసెంబర్ 7వ తేదీ గురువారం వేదపండితుల ముహూర్తం ప్రకారం 8:30 మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమం జ్యోతుల నెహ్రూ శ్రీమతి మణి దంపతులు, జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మట్టి శివలింగాల తయారీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ మట్టి శివలింగాలతో మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నామని ఈ మట్టి శివలింగాల తయారీలో యావన్మంది భక్తులు ప్రతిరోజు పాల్గొని కోటి మట్టి శివలింగాల తయారీలో భాగస్వాములై ఆ పరమశివుడి కృపకు పాత్రులు అవుతారని ఈ దైవ కార్యక్రమానికి మట్టి శివలింగాల తయారీకి మీ అందరి సహాయ సహకారాలు కావాలని జ్యోతుల నెహ్రూ కోరారు.







# మహాశక్తి యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు

## : భగలాముఖి అమ్మ వారికి ప్రత్యేక పూజలు

**కాకినాడ రూరల్,డిసెంబర్ 7(ప్రభాతవార్త):**

శ్రీ పీఠం శ్రీ ఐశ్వర్యాంబిక సమేత సుందరేశ్వర స్వామి గోశాల ప్రాంగణంలో పరిపూర్ణానంద స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాశక్తి యాగం లోస్థానిక శాసనసభ్యులు కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ గురువారం పాల్గొని బలముఖి అమ్మవారిని దర్శించుకొని స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు. 24వ రోజు నిర్విరామంగా నిర్వహిస్తున్న కుంకుమార్చనలో వేలాదిగా మాతృమూర్తులు పాల్గొన్నారు.స్వామీజీ భక్తులకు అనుగ్రహ భాషణ చేశారు.3,33,333 లలితా సహస్రనామ పారాయణాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. భగలాముఖి అమ్మవారికి విశేష ద్రవ్యాలతో ప్రత్యేక హెూమం నిర్వహించారు. కార్తీక మాసం కావడంతో భక్తులు కోటి దీపార్చన లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థులలో సృజనాత్మక ప్రతిభ వెలికితీసేందుకే క్విజ్ పోటీలు

## -జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 7 (ప్రభాతవార్త):**

విద్యార్థినీ విద్యార్థుల్లో దాగియున్న సృజనాత్మక శక్తిని, నిబిడీకృతమైన ప్రతిభను, వెలికి తీయడంతో పాటుగా నైపుణ్యాలను మెరుగు పరచేందుకు క్విజ్ పోటీలు దోహ దపడతాయని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొ న్నారు. గురువారం స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ లో రిలయన్స్ ధీరూభాయి అంబానీ సంస్థ ఆధ్వర్యంలో 8, 9,10 తరగతుల విద్యార్థులకు నిర్వ హించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీలను జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యా ర్థులలో పోటీ తత్వం ఉన్నప్పుడే అనేక విషయాలు నేర్చుకునేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. గురువులు ,స్నేహితుల ద్వారా విజ్ఞానాన్ని సముపార్జించి నేటి పోటీ ప్రపంచంలో రాణిస్తూ గుర్తింపు పొందాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు 2010 నుంచి రిలయన్స్ సంస్థ వ్యవస్థాపకులు ధీరుభాయి అంబానీ పుట్టినరోజు పురస్కరించుకుని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా క్విజ్ పోటీలు నిర్వహించడం అభి నందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగియున్న ప్రతిభను నైపుణ్యా లను మెరుగు పరచేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయని ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయ న్నారు. ఇటువంటి క్విజ్ పోటీల్లో పాల్గొనడం ద్వారా భవిష్యత్తులో పోటీ పరీక్షలను ధైర్యంగా వ్రాయ గలుగుతారన్నారు . ఉపాధ్యా యులు రోజువారీ పాఠ్యాంశాలతో పాటుగా క్విజ్ పోటీల్లో పాల్గొనే విధంగా విద్యార్థులకు శిక్షణ తర్ఫీదును ఇచ్చి, ప్రోత్సహించాలని సూచించారు.ప్రతి విద్యార్థి లోను కనబడని నైపుణ్యత దాగి వుంటుం దని, ఆ మేధస్సును వెలికితీయడా నికి రిలయన్సు సంస్థ చేస్తున్న కృషి శ్లాఘనీయమన్నారు. నేర్చుకున్న అంశాలు త్వరగా గుర్తుకు తెచ్చు కోవడానికి క్విజ్లు దోహదపడ్డాయని, ఈ క్విజ్లో నేర్చుకున్న అంశాలు జీవితాంతం గుర్తుండి పోతాయని, దీనిద్వారా విద్యార్థులకు సమయ పాలనపై సరియైన స్పష్టత వస్తుం దన్నారు. మేధస్సుకు మరింత పదును పెడితే తద్వారా ప్యారెన్స్, నైపుణ్యతలు అలవడి భవిష్యత్తు పోటీ పరీక్షలలో సులభంగా విజ యం సాధించ గలుగుతారనేది తథ్యమన్నారు. కష్టపడి చదవటం, తదనుగుణంగా పాఠ్యాంశాలపై ప్రాక్టీస్ చేస్తే అవే విద్యార్థుల విజయానికి సోపానాలుగా నిలు స్తాయన్నారు. తక్కువ వ్యవధిలో స్పందించేందుకు సిలబస్ తోపాటు, జనరల్ నాలెడ్జ్, కరెంటు అఫైర్సు తెలుసుకునేందుకు ఈ క్విజ్లు దోహదపడ తాయన్నారు. ఈ క్విజ్లు మూలంగా రెగ్యులర్గా చదివే చదువులోనూ భయాందోళనలు తొలగి ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం పెంపొంది ఉన్నత శిఖరాలు అధిరో హించేందుకు మార్గం సుగమం అవు తుందని, విద్యార్థినీ, విద్యార్థులలో నిగూఢంగా ఉన్నమేధా సంపత్తిని, సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ క్విజ్లు దోహదపడ్డాయన్నారు. జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో క్విజ్లు నిర్వహిస్తూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభా పాటవాలను వెలికితీస్తూ కోనసీమ ప్రాంత కీర్తిని ఇనుమడింప చేయా లని విద్యార్థిని విద్యా ర్థులను సూచించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ కార్పొరేట్ సామాజిక భాధ్యతలో భాగంగా విద్యారంగ అభివృద్ధికి ప్రోత్సాహాలు అందించ డంతో పాటుగా క్విజ్ల స్కీముల ద్వారా ఎంతగానో కృషిచేస్తోందన్నారు. గత 13 సంవత్సరాలుగా సంస్థ ధీరూబాయి అంబానీ పేరిట క్విజ్ పోటీలు. నిర్వహిస్తూ విద్యారినీ, విద్యార్థులను ప్రోత్సాహించడం అభినంద నీయమన్నారు. ధీరూ భాయి అంబానీ చిత్రపటం వద్ద జిల్లా కలెక్టర్ సిఎస్ఆర్ హెడ్ సుబ్రహ్మణ్యం జ్యోతిప్రజ్వలన చేసి,చిత్రపటానికి పూలమాల అలంకరించి శ్రద్ధాంజలి ఘటిం చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రిలయన్స్ సంస్థ చేస్తున్న పలు సేవా కార్య క్రమాలను జిల్లా కలెక్టరు ఈ సందర్భంగా ప్రశంసించారు.కోనసీమ జిల్లాకు సంబంధించి రిలయన్స్ క్విజ్ పోటీలలో భాగంగా విజేత లుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా బహుమ తులు అందజేశామని సి ఎస్ ఆర్ హెడ్ పి సుబ్రహ్మణ్యం తెలిపారు. వీరందరికి తొలుతగా వ్రాత పరీక్ష నిర్వహించి టీములను ఎంపిక చేశామన్నారు. సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీ ధీరూభాయి అంబానీ జయంతిని పురస్కరించు కొని ప్రతి ఏడాది ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రధమ బహుమతిగా జిల్లా పరిషత్ హై స్కూల్ వీరవల్లి పాలెం చెందిన ఎస్ చిరంజీవి, కే మౌనికలకు ఒక్కొక్కరికి రూ. 40 వేల రూపాయలు విలువ గల రెండు లాప్ ట్యాప్లను అందజేశారు. ద్వితీయ బహుమతిగా వేదిరేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కే సాత్విక్, ఆర్ వర్షితలకు ఒక్కొక్కరికి రూ. 20 వేల రూపాయలు విలువ గల రెండు ట్యాబ్ లను అందజేశారు.తృతీయ బహుమతిగా వివిధ ప్రభుత్వం, ప్రయివేట్ పాఠశాలల నుంచి విజేతులగా నిలిచిన 14 మంది విద్యార్థినీ,విద్యా ర్థులకు రూ. 7000/- లు విలువ గల సైకిళ్ళను విద్యార్థులకు అందజేశారు. లక్కీ డిప్ ద్వారా మూడు పాఠశాలలు ఎంపిక చేసి స్పోర్ట్స్ కిట్స్ బహు కరించారు..క్విజ్ పోటీల లో110 పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని వీరందరికీ ఎగ్జామినేషన్ ప్యాడ్స్, ధ్రువపత్రాలు అందజేయడంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పోటీలో పాల్గొ నేందుకు వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు రాను,పోను బస్ ఛార్జీలు అందజేశారుఈ కార్యక్ర మంలో, రిలయన్స్ సంస్థ ప్రతి నిధులు హెచ్ ఆర్ హెడ్ వి. శ్రీనివాసరావు, క్విజ్ మాస్టర్ కమాండెంట్ శ్రీనివాసు, షరీఫ్ రిలయన్స్ సంస్థ ఉద్యోగులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావంతో పంట ఆస్థి నష్టాల గణన వేగవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

**కాకినాడ కలెక్టరేట్ డిసెంబర్ 7 (ప్రభాతవార్త):**

మిచౌంగ్ తుపాను ప్రభావం తగ్గిన నేపథ్యంలో జిల్లాలో సహాయక చర్యలు, పంట, ఆస్తిని నష్టాల గణన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లో తుపాను అనంతర పరిణామాలపై తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా,జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. తుపాను కారణంగా వ్యవసాయ, ఉద్యాన పంటలు, పశుసంవర్ధక, పౌల్ట్రీ, మత్స్య రంగాలు,రోడ్లు భవనాలు, విద్యుత్ సరఫరా, ఇరిగేషన్, డ్రైయిన్ల తదితర వ్యవస్థలకు జరిగిన నష్టం అంచనాలు, తాత్కాలిక, శాశ్వత పునరుద్దరణకు ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్ జవహార్ రెడ్డి అమరావతి నుంచి తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా,జేసీ ఇలక్కియ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రాథమిక అంచనా ప్రకారం జిల్లాలో తుఫాను కారణంగా 12వేల హెక్టార్ల విస్తీర్ణంలో లో వరి పంటలు నేల కొరిగాయని, 7 వేల హెక్టార్లలో పంటలు ముంపుకు లోనైయ్యాయని కలెక్టర్ సిఎస్ కు వివరించారు. 726 హెక్టార్లలో ఉద్యాన పంటలు ప్రభావితమైయ్యారని, ఇందులో 309 హెక్టార్లలో కూరగాయ పంటలు, 225 హెక్టార్లలో అరటి తోటలు దెబ్బతిన్నాయని తెలిపారు. కాకినాడ డివిజన్లో 102, పెద్దాపురం డివిజన్లో 170, వెరసి జిల్లాలో 272 ఇళ్ళకు నష్టం వాటిల్లిందని తెలిపారు. తుఫాను భారీ వర్షాల కారణంగా జిల్లాలో వాగులు, డ్రెయిన్లు పొంగి ప్రవహిస్తున్నాయని, ఉధృతి తగ్గిన వెంటనే ఈ నెల 11 నుండి నష్టాల ఎన్యూమరేషన్ నిర్వహించి సమగ్ర నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, మత్స్య శాఖ జేడీ పీ.సత్యనారాయణ, ఆర్ అండ్ బి ఎస్ఈ హరిప్రసాద్ బాబు, ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ ప్రసాద్, ఇరిగేషన్ ఎస్ఈ జీ. శ్రీనివాసరావు, పెద్దాపురం డివిజన్ ఈఈ రామ్ గోపాల్, డ్రైయిన్స్ ఈఈ కె. ఏడుకొండలు, డీఎస్వో ఎంవీ ప్రసాద్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఇట్ల కిషోర్, జే సీతారామరావు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పి.డి.ఎస్ బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా


## -ఎవ్వరైనా పి.డి.ఎస్ బియ్యం కొన్నా అమ్మినా చట్టపరమైన చర్యలు

## -రీజనల్ విజిలెన్స్ ఇన్చార్జ్ ఎస్.పి. ఎ.సురేష్ బాబు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 7 (ప్రభాతవార్త):**

రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస్ బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎవ్వరైనా పి.డి.ఎస్ బియ్యం కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రీజనల్ విజిలెన్స్ ఇన్చార్జ్ ఎస్.పి. ఎ.సురేష్ బాబు అన్నారు.గురువారం తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు మండలంలోని కాపవరం గ్రామములోని ఎన్.హెచ్.16 రహదారిలో గల హర్ష టీ హబ్ సమీపములో అశోక్ లేలాండ్ లారీ వాహనం నెం. ఎపి 12 యు9598 లో పి.డి.ఎస్రేషన్ బియ్యంతో వెళ్ళుతుందన్న సమాచారముతో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ సివిల్ సప్లయ్స్ అధికారులతో వాహనంను అదుపులోకి తీసుకొని తనిఖీ చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వాహనంలో 246 ప్లాస్టిక్ బస్తాలలో సుమారు 12000 కేజీల పి.డి.ఎస్ బియ్యంనుగుర్తించామన్నారు. పి.డి.ఎస్ బియ్యంను కొయ్యలగూడెం మండలములోని కన్నాపురం గ్రామమునకు చెందిన లారీ డ్రైవరు నందూరి బాపిరాజు జంగారెడ్డిగూడెం నుండి కాకినాడకు తరలించుచున్నారని తెలిపారు. పి.డి.ఎస్ బియ్యం జంగారెడ్డిగూడెంకు చెందిన తొండెపు శ్రీనివాసరెడ్డి కి చెందినవని,లారీ రాజమహేంద్రవరం పట్టణములోని హౌసింగ్ బోర్డు కాలనీకు చెందిన మహంకాళి శ్రీనివాసరావు కి చెందినదన్నారు. పి.డి.ఎస్ బియ్యంను అక్రమముగా తరలించుట కారణముగా సుమారు రూ 13,04,000/- లు విలువ గల 12000 కేజీల రేషన్ బియ్యంను పైన తెలిపిన వాహనంను సివిల్ సప్లయ్స్ అధికారులు, కొవ్వూరు వారు సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి సదరు పి.డి.ఎస్రేషన్ బియ్యం ఓనర్, వాహనం యజమాని, డ్రైవరు, సంబందిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు కొరకు పోలీసు స్టేషన్ కు సిఫారసు చేయటమైనదని రీజనల్ విజిలెన్స్ ఇన్చార్జ్ ఎస్.పి. ఎ సురేష్ బాబు తెలిపారు.ఉమ్మడి జిల్లాపరిధిలో పి.డి.ఎస్ బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎవ్వరైనా పి.డి.ఎస్ బియ్యం కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖిలలో కార్యాలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, కానిస్టేబుల్స్ వీరబాబు, లోవరాజు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు .





# అమెరికాలో మరోసారి కాల్పుల మోత.. ముగ్గురు మృతి

**వాషింగ్టన్, డిసెంబరు 7:** అమెరికాలోమళ్లీ కాల్పుల మోత మోగింది. గుర్తు తెలియని వ్యక్తి ఓ విశ్వ విద్యాలయంలో కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటన లాస్ వేగాస్‌లో బుధవారం చోటుచేసుకొంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం నెవాడా విశ్వవిద్యాల యంలో మధ్యాహ్నం ఓ ఆగంతకుడు కాల్పులు జరిపాడు. ఈఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా, మరొకరు తీవ్రంగాగాయపడ్డారు. కాల్పుల నుంచి తమ ప్రాణాలు కాపాడుకునేందుకు విద్యార్థులు పరుగులు తీసి సమీపగదుల్లో దాక్కొ న్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. అయితే చనిపోయిన వారిలో అనుమానితుడు కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# బిజెపి ఎమ్మెల్యేల్లో 205 మంది కరోడ్‌పతీలు

**భోపాల్, డిసెంబరు 7:** మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికయిన ఎమ్మెల్యేల్లో 205 మంది ఎమ్మెల్యేలు కరోడ్‌పతిలుగా ఉన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కమల్ నాథ్ కూడా ముగ్గురు సంపన్న ప్రజాప్రతినిధుల్లో ఒకరిగా నమోదయ్యారు. ఆయన సంపద 134కోట్ల విలువైనదిగా ఆయన అఫిడవిట్లలోచూపించారు. కొత్తగా ఎన్నికయిన రత్లామ్ సిటీ నియోజకవర్గ ఎమ్మెల్యే చైతన్యకశ్యప్ ఈ కోటీశ్వరుల్లో అగ్రస్థానంలో ఉన్నారు. ఆయన ఆస్తులను 296 కోట్లుగా చూపించారు. అదే పార్టీ సహచరుడు సంజయ్ సత్యేంద్రపాఠక్ విజయరాఘవఘర్‌నుంచి పోటీచేసిన ఆయన ఆస్తులు 242 కోట్లుగాచూపించారు. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎడిఆర్)ఈమేరకు వివరాలనుప్రకటించింది. మొత్తం కోటిరూపాయలు అంతకుమించి ఆస్తులున్న ఎమ్మెల్యేలు 205 మందివరకూ ఉన్నారు. అదే 2018 ఎన్నికలపుడు కేవలం 187 మంది మాత్రమే ఉన్నట్లు ఎడిఆర్ వివరించింది. సగటున ఎమ్మెల్యేల ఆస్తులు 11.77 కోట్లుగా ఉన్నట్లు తేలింది. ఈ ఎమ్మెల్యేల్లో 144 మంది బిజెపినుంచి ఎన్నిక కాగా 61 మంది కాంగ్రెస్‌నుంచి ఎన్నికయ్యారు.

## స్కూటర్స్ ఇండియా లిమిటెడ్

పబ్లిక్ షేర్ హోల్డర్‌ల యొక్క గమనిక నిమిత్తం

CIN : L25111UP1972GOI003599

నమోదిత కార్యాలయం : 3/481, 1వ అంతస్తు, వికల్ప ఖండ్, గోమ్తి నగర్, లక్నో, ఉత్తర ప్రదేశ్-226010, ఇండియా: టెలి.నం.: 0522-3178490; వెబ్‌సైట్ : www.scootersindialimited.com; ఇమెయిల్ Id: csscootersindia@gmail.com; కంప్లైయన్స్ అధికారి : శ్రీ రాజ్ శేఖర్ తివారీ

భారత రాష్ట్రపతి తరపున, భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ భారత ప్రభుత్వం న్యూఢిల్లీ ద్వారా కంపెనీ యొక్క ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ (CMD) శ్రీ అమిత్ శ్రీవాత్సవ్ ప్రాతినిధ్యంతో కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్, ఆఫర్ కొరకు మేనేజర్ (మేనేజర్)చే ఈ ప్రకటన జారీ చేయబడుతోంది. కంపెనీ (ఇకపైన "ఎక్వైరర్"గా రిఫర్ చేబడును) పబ్లిక్ షేర్ హోల్డర్స్ ఆఫ్ స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ (ది కంపెనీ) వారికి తెలిపే ఉద్దేశంతో : (ఎ) పబ్లిక్ షేర్ హోల్డర్‌లు కలిగివున్న ఈక్విటీ షేర్‌లు ఎక్వైర్ చేసుకోండి మరియు బి) BSE లిమిటెడ్ (BSE)/ "స్టాక్ ఎక్స్ ఛేంజ్") ఏకైక స్టాక్ ఎక్స్ ఛేంజ్ ఏదైతే కంపెనీ యొక్క ఈ క్విటీ షేర్‌లు ప్రస్తుతం లిస్టెడ్ అయివున్నాయో దాని నుండి డీలిస్టింగ్ ఆఫర్ చేసుకొని సెక్యూరిటీలు మరియు క్స్ ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా లెటర్ నం. SEBI/HO/CFD/DCR3/P/OW/2021/26908/1 అక్టోబరు 04, 2021 ("మినహాయింపు ఉత్తరం1") ఉత్తరం నం. SEBI/HO/CFD/DCR3/P/OW/2023/2508/1 తేదీ జనవరి 18, 2023 ("మినహాయింపు ఉత్తరం 2") ఉత్తరం నం. SEBI/HO/CFD/RAC/DCR2/P/OW/2023/1786/1 తేదీ మే 02, 2023 ("మినహాయింపు ఉత్తరం 3") మరియు ముమ్ముందు SEBI నుంచి వచ్చే మినహాయింపులు (మినహాయింపు ఉత్తరాలు) మరియు సెక్యూరిటీస్ మరియు ఎక్స్ ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా యొక్క వర్తించే ఏర్పాట్లు (ఈక్విటీ షేర్‌ల యొక్క డీలిస్టింగ్) నిబంధనలు 2021 "డీలిస్టింగ్ నిబంధనలు") ("డీలిస్టింగ్ ప్రతిపాదన" లేదా "డీలిస్టింగ్ ఆఫర్") ద్వారా స్వచ్ఛందంగా ఈక్విటీ షేర్‌ల డీలిస్ట్ చేసుకోండి.

**1. డీలిస్టింగ్ ప్రతిపాదనల నేపథ్యం**

1.1. డీలిస్టింగ్ నిబంధనల ఛాప్టర్ VI అనుసరించి పబ్లిక్ షేర్ హోల్డర్‌లు నుండి కంపెనీ యొక్క పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ కేపిటల్ యొక్క 6.13% ప్రాతినిధ్యం ("ఆఫర్ షేర్‌లు") 53,48,226 ఈక్విటీ షేర్‌ల వరకు ఎక్వైర్‌కు, ఎక్వైరర్, ఈ డీలిస్టింగ్ ఆఫర్ చేస్తున్నారు.

1.2. భారత ప్రభుత్వం (GOI) భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ వారి లెటర్ నం. F.No.3 (1)/2020-PE-VI తేదీ జనవరి 28,2021 ప్రకారం కంపెనీ మూసివేత మరియు కంపెనీ ప్లాంట్/యూనిట్‌ల ఆపరేషన్‌లను షట్ డౌన్‌చేసే నిర్ణయాన్ని తెలియపరిచింది. తదుపరి సదరు ఉత్తరంలో డీలిస్టింగ్ నిబంధనల నిర్దేశ విధానం ప్రకారం భారత ప్రభుత్వంచే పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు ఈక్విటీ షేర్‌లను పబ్లిక్‌తో ఎక్వైర్ చేసుకొని అవుట్ చేయవలసినదిగా మరియు స్టాక్ ఎక్స్‌ఛేంజ్ నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్స్‌ను డీలిస్ట్ చేయాలని, 2013 కంపెనీల చట్టం 248(2) సెక్షన్ క్రింద కంపెనీ మూసివేతకు ముందే తెలియపరిచింది. ఈ విషయంలో కంపెనీ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ("CMD") శ్రీ అమిత్ శ్రీవాత్సవ్ ఎక్వైరర్‌గా అధీకృతం చేసి, ఎక్వైరర్ తరపున ప్రతిపాదిత స్వచ్ఛంద డీలిస్టింగ్ కొరకు అవసరమైన చర్యలు చేపట్టవలసినదిగా ఆదేశించింది.

1.3. ఆ ప్రకారం, కంపెనీ జూలై 05, 2021న ప్రతిపాదిత డీలిస్టింగ్ ప్రతిపాదనకు ఒక మెర్చంట్ బ్యాంకర్‌ను నియమించడానికి టెండర్‌కు పిలుపు ఇచ్చింది. పై ఆదేశాల ప్రకారం మరియు డీలిస్టింగ్ నిబంధనలు యొక్క నిబంధన 9 యొక్క ఏర్పాట్లు అనుసరించి, ఎక్వైరర్, ప్రతిపాదిత డీలిస్టింగ్ ప్రతిపాదనకు మేనేజర్‌గా వ్యవహరించడానికి కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్‌ను నియమించారు.

1.4. ఎక్వైరర్ తరపున CMD, మే 03, 2023 ఉత్తరం ప్రకారం ప్రత్యామ్నాయంగా డీలిస్టింగ్ నిబంధనలను అనుసరించి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్స్‌ను స్వచ్ఛందంగా డీలిస్ట్ చేసే ఉద్దేశాన్ని కంపెనీ యొక్క పబ్లిక్ షేర్ హోల్డర్‌లు కలిగి వున్న ఈక్విటీ షేర్‌లు ఎక్వైర్ చేయడం ద్వారా వ్యక్తపరిచారు.

1.5. పై వాటి దృష్ట్యా, డీలిస్టింగ్ నిబంధనలు యొక్క నిబంధన 8 ఏర్పాట్లు ప్రకారం ఎక్వైరర్ తరపున మేనేజర్ తొలి బహిరంగ ప్రకటనను ("IPA") మే 03, 2023న డీలిస్టింగ్ ప్రతిపాదన చేపట్టే ఉద్దేశం వర్తించే చట్టం మరియు డీలిస్టింగ్ నిబంధనలు మరియు మినహాయింపు పత్రాల ప్రకారం స్టాక్ ఎక్స్ ఛేంజ్ నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్‌లు స్వచ్ఛంధంగా డీలిస్ట్‌కు ఆఫర్ చేసారు.

1.6. IPA ను స్వీకరించిన తరువాత, కంపెనీ మే 17, 2023న స్టాక్ ఎక్స్ ఛేంజ్‌కు మే 22, 2023న బోర్డు మీటింగ్ నిర్వహిస్తున్నట్లో ప్రకటించింది. ఆపైన బోర్డ్ సమావేశం మే 24, 2023కు బోర్డ్ మీటింగ్ వాయిదా పడింది. సమావేశంలో డీలిస్టింగ్ ప్రతిపాదన పరిగణింపబడి మరియు ఆమోదింపబడింది.

1.7. డీలిస్టింగ్ నిబంధనలు యొక్క నిబంధన 10(2) ప్రకారం ఒక పీర్-రెవ్యూడ్ కంపెనీ సెక్రటరీగా, ప్రాక్టీసింగ్ కంపెనీ కార్యదర్శి CS అమిత్ గుప్తాను కంపెనీ నియమించింది.

1.8. మినహాయింపు పత్రాలు మరియు సెక్యూరిటీస్ మరియు ఎక్స్ ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (దృఢమైన ఎక్విజిషన్ ఆఫ్ షేర్ & టేక్ ఓవర్స్) నిబంధన 2011 (టేక్ ఓవర్ నిబంధనలు) యొక్క నిబంధన 8తో చదువబడే డీలిస్టింగ్ నిబంధనలు యొక్క నిబంధన 20 ప్రకారం మరియు మినహాయింపు పత్రాలలో పేర్కొన్న షరతుల ప్రకారం, కంపెనీ యొక్క ఫెయిర్ విలువ కంప్యూటింగ్‌కు ఫ్లోర్ ప్రైస్, షేర్ ఒక్కంటికి INR 31.78/- వద్ద కంప్యూటెడ్ చేయబడింది. ఆపైన ఎక్వైరర్ తరపున CMD, భారత ప్రభుత్వం భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీకు ప్రతిపాదిత స్వచ్ఛంద డీలిస్టింగ్‌కు ఫ్లోర్ ప్రైస్ ఆమోదం కోరుతూ దరఖాస్తు పెట్టారు. మంత్రివర్గం, ఫిబ్రవరి 9, 2023 ఉత్తరం ప్రకారం, ఒక్కొక్క షేర్‌కు INR 31.78/- ఫ్లోర్ ప్రైస్ ఆమోదిస్తూ మంజూరు ఇచ్చింది.

1.9. కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరక్టర్లు మే 24, 2023న వారి సమావేశంలో ఈ క్రింది అంశాలు రికార్డు పూర్వకంగా ప్రకటించారు.

i) వారి మినహాయింపు పత్రాల ద్వారా SEBI గ్రాంట్ చేసిన విధంగా మినహాయింపులు.

ii) పీర్ రివ్యూకంపెనీ కార్యదర్శి అమిత్‌గుప్తా & అసోసియేట్స్ సమర్పించిన మే 24, 2023 నాటి డ్యూ డిలిజన్స్ నివేదిక

iii) డీలిస్టింగ్ యొక్క వివిధ అనుకూలతలు, ప్రయోజనాలు పరిగణించి, బోర్డ్ నిబంధనలు 10(4) డీలిస్టింగ్ నిబంధనల క్రింద స్వచ్ఛందంగా కంపెనీ ఈ క్విటీ షేర్‌ల స్వచ్ఛంద డీలిస్ట్ ప్రతిపాదన సిఫార్సు చేసింది స్టాక్ ఎక్స్ ఛేంజ్ నుండి కంపెనీ ఈ క్విటీ షేర్‌ల డీలిస్ట్‌కు పోస్టల్ బ్యాలట్ ద్వారా షేర్ హోల్డర్‌ల ఆమోదం లభించింది, బోర్డ్ దానిని ధృవీకరించింది.

(ఎ) సెక్యూరిటీ చట్టాల వర్తింపులో నిబంధన 17(1), నిబంధన 31, నిబంధన 38, నిబంధన 107, నిబంధన 108, మరియు సెక్యూరిటీస్ & ఎక్స్ ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధన 6 తప్పు కంపెనీ వర్తింపు ఆమోదించింది (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) నిబంధనలు 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్").

(బి) డీలిస్టింగ్ నిబంధనలు యొక్క 4(5) నిబంధనలతో ఎక్వైరర్ ఏకీభవించారు.

(సి) ప్రతిపాదిత డీలిస్టింగ్ కంపెనీ షేర్ హోల్డర్‌ల ప్రయోజనం కోసం.

1.10. జూన్ 05, 2023న ఇ-ఓటింగ్ మరియు పోస్టల్ బ్యాలట్ ద్వారా షేర్ హోల్డర్‌ల ఆమోదం పొందడానికి కంపెనీ పోస్టల్ బ్యాలట్ ప్రకటన విడుదల చేసింది.

1.11. జూలై 07, 2023న పోస్టల్ బ్యాలట్ ఫలితాలు ప్రకటించబడ్డాయి. ఆపైన BSE, డీలిస్టింగ్ నిబంధనలు 12 నిబంధన ప్రకారం అక్టోబర్ 30, 2023 తేదీ పత్రం ప్రకారం డీలిస్టింగ్ ఆఫర్, ఇన్ ప్రిన్స్‌పుల్ ఆమోదం జారీ చేసింది.

1.12. బహిరంగ ప్రకటన రోజున, ఎక్వైరర్ 93.87% పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ ప్రాతినిధ్యంగల 8,19,24,029 ఈక్విటీ షేర్ కలిగి వున్నారు మరియు కంపెనీ పబ్లిక్ షేర్ హోల్డర్ 53,48,226 6.13% పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ ప్రాతినిధ్యంతో కలిగి ఉన్నారు.

1.13. డీలిస్టింగ్ నిబంధనలను అనుసరించి ప్రామోటర్ & ప్రామోటర్ గ్రూప్ తప్ప కంపెనీ షేర్ హోల్డర్‌లు కావడంతో పబ్లిక్ షేర్ హోల్డర్‌ల నుండి పెయిడ్ అప్ ఈ క్విటీ షేర్ క్యాపిటల్ యొక్క 6.13% బ్యాలన్స్ ప్రాతినిధ్యంతో 53,48,226 ఈక్విటీ షేర్‌ల ఎక్వైర్ చేయడానికి ఎక్వైరర్‌కు ఆఫర్ అనుసరించారు.

1.14. ఆఫర్ ఫలితంగా, డీలిస్టింగ్ నిబంధనల ఏర్పాట్లు ప్రకారం స్టాక్ ఎక్స్ ఛేంజ్ నుండి ఈక్విటీ షేర్‌ల డీలిస్టింగ్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మరియు లెటర్ ఆఫ్ ఆఫర్‌లో వున్న నియమ నిబంధనలు, మరియు డీలిస్టింగ్ ఆఫర్‌కు సంబంధించిన ఏ ఇతర డాక్యుమెంట్‌ల తత్ఫలితంగా స్టాక్ ఎక్స్ ఛేంజ్ నుండి ఈక్విటీ షేర్లు స్వచ్ఛందంగా డీలిస్ట్ అవుతాయి.

1.15. మినహాయింపు పత్రం 1 మరియు డీలిస్టింగ్ నిబంధనల క్రింద కావలసినట్టుగా ఈ క్రింది వార్తా పత్రికలలో ఈ బహిరంగ ప్రకటన (PA) జారీ చేయబడుతోంది.

| వార్తాపత్రికలు | భాష | ఎడిషన్లు |
|---|---|---|
| ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ | ఇంగ్లీష్ | ఆల్ ఇండియా |
| జన్‌సత్తా | హిందీ | ఆల్ ఇండియా |
| డైలీ ఎక్సెల్షియర్ | ఇంగ్లీష్ | జమ్ము & శ్రీనగర్ |
| డైలీ అఫ్తాబ్ | ఉర్దూ | శ్రీనగర్ |
| దైనిక్ జాగరణ్ | హిందీ | All UP & ఉత్తరాఖండ్ |
| విజయవాణి | కన్నడ | కర్ణాటక |
| సందేశ్ | గుజరాతీ | గుజరాత్ |
| దైనిక్ భాస్కర్ | హిందీ | ఎంపి & చత్తీస్‌గడ్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, చండీఘర్ + హిమాచల్‌ప్రదేశ్, బీహార్ + జార్ఖండ్ |
| లోక్‌సత్తా | మరాఠీ | మహారాష్ట్ర |
| పుణ్యనగరి | మరాఠీ | మహారాష్ట్ర |
| బర్తమాన్ | బెంగాలీ | వెస్ట్ బెంగాల్ |
| తెలుగు జె.డి.వార్త | తెలుగు | ఆంధ్రప్రదేశ్ + తెలంగాణ |
| ది హిందూ | తమిళం | తమిళనాడు |
| కేరళ కౌముది | మలయాళం | కేరళ |
| విజయవాణి | కన్నడ | కర్ణాటక |

**2. ప్రతిపాదిత తొలగింపు యొక్క హేతుబద్ధత మరియు లక్ష్యం**

ప్రారంభ పబ్లిక్ అనౌన్స్‌మెంట్‌లో, డీలిస్టింగ్ ఆఫర్‌కు హేతుబద్ధంగా అక్వైరర్ క్రింది వాటిని పేర్కొన్నాడు.

2.1 భారత ప్రభుత్వం, భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ ("MHI") న్యూఢిల్లీ ప్రకారం లెటర్ నెం. జనవరి 28,2021 నాటి F.No.3(1)/2020-PE-VI కంపెనీ ప్లాంట్/యూనిట్ కార్యకలాపాలను మూసివేయాలని మరియు కంపెనీని మూసివేయాలని నిర్ణయించింది.

2.2 అలాగే, అదే లేఖను పరిశీలిస్తే, 2013లోని సెక్షన్ 248(2) ప్రకారం కంపెనీని మూసివేయడానికి ముందు, BSE లిమిటెడ్ నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లను తొలగించడాన్ని MHI ఆమోదించింది.

2.3 దానికి అనుగుణంగా, కంపెనీ ఆందోళనను నిలిపివేసింది మరియు పైన పేర్కొన్న లేఖ ప్రకారం అవసరమైన చర్యలు ప్రారంభించబడ్డాయి.

2.4 MHI తీసుకున్న నిర్ణయం ప్రకారం, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 248(2) నిబంధనల ప్రకారం కంపెనీ రద్దు చేయబడాలి.

2.5 అలాగే, కంపెనీ INR 87,27,38,188 యొక్క పెయిడ్-అప్ క్యాపిటల్‌ను కలిగి ఉంది, ఒక్కొక్కటి INR 10% ముఖ విలువ యొక్క 8,72,79,255 ఈక్విటీ షేర్‌లుగా విభజించబడింది. కంపెనీలో ప్రమోటర్ల వాటా 93.87% మరియు పబ్లిక్ హోల్డింగ్ కేవలం 6.13% కంపెనీ షేర్లలో చాలా మైనస్ ట్రేడింగ్ ఉంది మరియు బిఎస్ఇ లిమిటెడ్‌లో లిస్ట్ కావడం వల్ల ఎటువంటి ప్రయోజనం పొందడం లేదు. కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లు ప్రస్తుతం చాలా అరుదుగా వర్తకం చేయబడ్డాయి. గత 12 నెలల్లో కేవలం 1.79 శాతం ట్రేడింగ్ మాత్రమే జరిగింది.

2.6. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఈక్విటీ షేర్ల పరిమిత లిక్విడిటీ దృష్ట్యా, ప్రతిపాదిత డీలిస్టింగ్ పబ్లిక్ షేర్‌హోల్డర్‌లకు డీలిస్టింగ్ నిబంధనలకు అనుగుణంగా నిర్ణయించబడిన ధరతో కంపెనీ నుండి నిష్క్రమించే అవకాశాన్ని అందిస్తుంది.

**3. సెబీ మినహాయింపు లేఖ**

కొనుగోలుదారు కోరిన సెబీ మినహాయింపు క్రింది విధంగా ఉన్నాయి:

3.1. సెబీ మినహాయింపు లేఖ నం. **SEBI/HO/CFD/DCR3/P/0W/2021/26908/1** తేదీ అక్టోబర్ 04,2021 నాటి **SEBI/HO/CFD/DCR3/P/0W/2023/2508/1** తేదీ జనవరి **18, 2023** మరియు మే 02,2023 నాటి SEBI/HO/CFD/RAC/DCR2/P/0W/2023/1786/1 ప్రతిపాదిత డీలిస్టింగ్ కోసం వివిధ మినహాయింపులను మంజూరు చేసింది. ఈ లేఖల ద్వారా మంజూరు చేయబడిన మినహాయింపుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

3.1.1. SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("**LORD** రెగ్యులేషన్స్") నిబంధనలను పాటించడం తప్పనిసరి చేస్తూ, డీలిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్స్ 12(4)(డి) నిబంధనల **SEBI/** నుండి మినహాయింపులు పొందిన **LORD** నిబంధనల యొక్క వివిధ నిబంధనలను లెక్కించబడ్డాయి.

క్రింద:

3.1.1.1. **LORD** రెగ్యులేషన్స్,2015 యొక్క రెగ్యులేషన్ (1) సంస్థ యొక్క డైరెక్టర్ల బోర్డులో కనీసం సగం మంది స్వతంత్ర డైరెక్టర్లను కలిగి ఉండాలి.

3.1.1.2. **LORD** రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 31, ప్రమోటర్(లు) మరియు ప్రమోటర్ గ్రూప్ యొక్క వంద శాతం వాటాను కంపెనీలో ఉండేలా చూసుకోవాలి.

డీమెటీరియలైజ్డ్ రూపం మరియు అదే పద్ధతిలో నిరంతర ప్రాతిపదికన నిర్వహించబడుతుంది.

3.1.1.3. **LORD** రెగ్యులేషన్స్ 38, 2015 రూల్ 19(2) మరియు రూల్ 19 ఏ ఆఫ్ సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (రెగ్యులేషన్స్) రూల్స్, 1957తో పాటు కంపెనీ ఎప్పటికప్పుడు సెబీ పేర్కొన్న విధంగా కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్ అవసరాలను పాటించాలని కోరింది.

3.1.1.4. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో సెక్యూరిటీల జాబితాపై **LORD** రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 107 మరియు 108.

3.1.1.5. **LORD** రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 6, 2015 ప్రకారం కంపెనీకి అర్హత కలిగిన కంపెనీ సెక్రటరీని కంప్లైయెన్స్ ఆఫీసర్‌గా నియమించాలి.

3.1.2 ఇంకా, మార్చి 31, 2021 నాటికి కంపెనీ నికర విలువ **INR 50.24** లక్షలుగా ఉన్నందున, డీలిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 35(1) క్రింద పేర్కొన్న చిన్న కంపెనీల అర్హత ప్రమాణాల నుండి సడలింపు కోరబడింది, అయితే ఇది చెల్లించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉంది. వాటా మూలధనం **INR 87.27** కోట్లు, ఇది డీలిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్స్ 35(1) క్రింద పేర్కొన్న పరిమితిని మించిపోయింది.

3.1.3. వాలంటరీ డీలిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయడం కోసం గడువును డిసెంబర్ 31, 2023 వరకు పొడిగించడం కోసం డీలిస్టింగ్ నిబంధనల యొక్క రెగ్యులేషన్ 42 క్రింద మినహాయింపు.

3.1.4. పబ్లిక్ షేర్ హోల్డర్‌ల నుండి సూచిక ధర కోరడం నుండి మినహాయింపు మరియు పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌లో 90% లేదా అంతకంటే ఎక్కువ కలిగి ఉన్న పబ్లిక్ షేర్‌హోల్డర్ల సమ్మతి.

క్రింది షరతులు:

3.1.4.1 అక్వైరర్ ఆఫర్‌కు మేనేజర్‌ని నియమించాలి మరియు సంప్రదింపుల తర్వాత నిష్క్రమణ ధరను నిర్ణయిస్తారు. పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు అందించే నిష్క్రమణ ధర, టేకోవర్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 8లోని సబ్-రెగ్యులేషన్ (2) క్లాజ్ (ఇ) ప్రకారం నిర్ణయించబడిన ఫ్లోర్ ధర కంటే తక్కువగా ఉండకూడదు.

3.1.4.2. ఈక్విటీ షేర్లను డీలిస్ట్ చేయాలనే ఉద్దేశ్యం, నిష్క్రమణ ధరతో పాటు దాని జస్టిఫికేషన్ మరియు డీలిస్టింగ్ ప్రతిపాదనకు వారి సమ్మతిని కోరుతూ అక్వైరర్ కంపెనీ పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు వ్యక్తిగతంగా వ్రాస్తుంది.

3.1.4.3. పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు చేసిన కమ్యూనికేషన్‌లో వర్తించే పారామీటర్‌లకు నిర్దిష్ట సూచనలో ఆఫర్ ధరకే జస్టిఫికేషన్ ఉంటుంది. ప్రతిపాదన కోసం సమ్మతి రివర్స్ బుక్-బిల్డింగ్ పద్ధతి ద్వారా నిష్క్రమణ ధర ఆవిష్కరణతో పంపిణీ చేయడానికి సమ్మతిని కలిగి ఉంటుంది.

3.1.4.4. దాని ఈక్విటీ షేర్ల తొలగింపుకు అనుగుణంగా, ప్రమోటర్లు అటువంటి ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న మిగిలిన పబ్లిక్ షేర్‌హోల్డర్ ద్వారా టెండర్ చేసిన షేర్లను అంగీకరించడం కొనసాగిస్తారు. డీలిస్టింగ్ తేదీ నుండి 2 సంవత్సరాల వ్యవధి వరకు, ఇంతకు ముందు షేర్ల ఆమోదం పొందిన అదే ధరకు.

3.1.4.5. ఆఫర్‌కు మేనేజర్, కొనుగోలుదారుతో సమన్వయంతో, మిగిలిన పబ్లిక్ షేర్‌హోల్డర్‌ల హక్కులు రక్షించబడతాయని నిర్ధారిస్తారు మరియు దాని కొనసాగింపులో.

3.1.4.5.1. త్రైమాసిక ప్రాతిపదికన అదే వార్తాపత్రికలలో ఈక్విటీ షేర్ల డీలిస్టింగ్ ఆఫర్ యొక్క పబ్లిక్ ప్రకటన ప్రచురించబడిన ఒక ప్రకటనను ప్రచురించండి, మిగిలిన పబ్లిక్ షేర్ హోల్డర్‌లను షేర్లను తొలగించిన తర్వాత రెండు సంవత్సరాల నిష్క్రమణ విండోలో నిష్క్రమణ అవకాశాన్ని పొందేందుకు ఆహ్వానిస్తుంది.

3.1.4.5.2. త్రైమాసిక ప్రాతిపదికన మిగిలిన పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు ఫాలో-అప్ కమ్యూనికేషన్‌లను పంపండి మరియు

3.1.4.5.3. స్టాక్ ఎక్స్ఛేంజ్(ల)కి త్రైమాసిక పురోగతి నివేదికను ఫైల్ చేయండి, ఆ తర్వాత స్టాక్ ఎక్స్ఛేంజ్ (లు) ద్వారా ప్రజలకు పంపిణీ చేయబడుతుంది. ఈ క్రింది వాటిని వెల్లడిస్తుంది.

ఎ) త్రైమాసిక ప్రారంభంలో మరియు చివరిలో మిగిలిన పబ్లిక్ వాటాదారుల సంఖ్య: మరియు

బి) త్రైమాసికంలో నిష్క్రమణ అవకాశాన్ని వినియోగించుకున్న పబ్లిక్ వాటాదారుల వివరాలు.

4. కంపెనీ యొక్క ప్రస్తుత మరియు ఆశించిన మూలధన నిర్మాణం మరియు షేర్ హోల్డింగ్ నమూనా.

4.1. ఈ వార్తాపత్రిక ప్రచురణ తేదీ నాటికి, కంపెనీ యొక్క అధీకృత వాటా మూలధనం **INR 25,00,00,000** ఒక్కొక్కటి **INR 10%** ముఖ విలువ కలిగిన 25,00,00,000 ఈక్విటీ షేర్‌లుగా విభజించబడింది. కంపెనీ జారీ చేసిన ఈక్విటీ షేర్ క్యాపిటల్ **INR 87,27,38,188,** ఒక్కొక్కటి **INR 10/-** ముఖ విలువ కలిగిన 8,72,72,255 ఈక్విటీ షేర్‌లుగా విభజించబడింది.

4.2. ఈ పబ్లిక్ ప్రకటన తేదీ నాటికి షేర్ హోల్డింగ్ నిర్మాణం క్రింది విధంగా ఉంది.

| | ముందు | | పోస్ట్‌లు | |
|---|---|---|---|---|
| విశేషాలు | షేర్ల సంఖ్య | % | షేర్ల సంఖ్య | % |
| ప్రమోటర్ మరియు ప్రమోటర్ గ్రూప్ | 8,19,24,029 | 93.87 | 8,72,72,255# | 100.00 |
| మొత్తం ప్రమోటర్ హోల్డింగ్ (A) | 8,19,24,029 | 93.87 | 8,72,72,255 | 100.00 |
| మొత్తం పబ్లిక్ హోల్డింగ్ (B) | 53,48,226 | 6.13 | Nil | 0.00 |
| గ్రాండ్ టోటల్ (a+b) | 8,72,72,255 | 100.00 | 8,72,72,255 | 100.00 |

# ప్రతిపాదిత డీలిస్టింగ్ ఆఫర్‌లో 100% టెండరింగ్ జరిగినట్లు భావించడం

4.3. 8,72,72,255 ఈక్విటీ షేర్ల మొత్తం పెయిడ్ అప్ షేర్ క్యాపిటల్లో, 19,90,010 ఈక్విటీ షేర్లు BSEలో జాబితా చేయబడ్డాయి, 8,19,24,029 షేర్లు అక్వైరర్ కేటాయించబడ్డాయి మరియు 33,61,461 ఈక్విటీ షేర్లు స్పెషల్ నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ కలిగి ఉన్నాయి. జాబితా చేయబడనివి మరియు SBEI, దాని మినహాయింపు లేఖ 1 ప్రకారం దానికి మినహాయింపును మంజూరు చేసింది.

**5. ఫ్లోర్ ధర మరియు నిష్క్రమణ ధర యొక్క నిర్ణయం**

5.1. మినహాయింపు లేఖలలో పేర్కొన్న షరతుల ప్రకారం, అక్వైరర్ ఇద్దరు స్వతంత్ర పీర్ సమీక్షించిన చార్టర్డ్ అకౌంటెంట్ల నుండి కంపెనీ యొక్క ఈక్విటీ షేర్ల వాల్యుయేషన్‌ను పొందవలసి ఉంటుంది మరియు డీలిస్టింగ్ కోసం ఫ్లోర్ ప్రైస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అధికం కంటే తక్కువగా ఉండకూడదు. రెండవ విలువలు.

5.2. దీని ప్రకారం, అక్వైరర్ ఇద్దరు పీర్ సమీక్షించిన చార్టర్డ్ అకౌంటెంట్లను నియమించారు, అవి M/s. సచిన్ & అసోసియేట్ (పీర్ రివ్యూ సర్టిఫికేట్ నం. 010929 మరియు FRN015090C మరియు M/s. ఓం రస్తోగి & కో. (పీర్ రివ్యూ సర్టిఫికేట్ నం. 011300. మరియు FRN: 002604C) 20 కంపెనీకి సంబంధించిన వాల్యూమెంట్ ఆఫ్ ది ఫేయిర్ రివ్యూతో కంప్యూటింగ్ సెప్టెంబర్ 19, 2022 మరియు అక్టోబర్ 03, 2022 నాటి తమ సర్టిఫికేట్లను టేకోవర్ రెగ్యులేషన్స్‌ని 8వ నిబంధనలతో చదువబడిన డీలిస్టింగ్ నిబంధనలు, ఒక్కో షేరుకు వరుసగా INR 31.78/- మరియు INR 28.35/- ఫ్లోర్ ధరను గణించారు.

5.3. ఆ తర్వాత, అక్వైరర్ తరపున CMD ప్రతిపాదిత స్వచ్ఛంద డీలిస్టింగ్ కోసం ఫ్లోర్ ధర ఆమోదం కోసం భారత ప్రభుత్వం భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీకి దరఖాస్తు చేసుకున్నారు మరియు మంత్రిత్వశాఖ ఫిబ్రవరి 09, 2023 నాటి వారి లేఖ ద్వారా ఫ్లోర్ ధరకు ఆమోదం తెలిపింది. ఒక్కో షేరుకు INR 31.78/-.

5.4. పైన పేర్కొన్న వాటికి సంబంధించి, డీలిస్టింగ్ ఆఫర్ యొక్క ఫ్లోర్ ధర 31.78/- (రూపాయలు ముప్పై ఒకటి మరియు డెబ్బై ఎనిమిది పైసాలు మాత్రమే) కంపెనీకి తెలియజేసేందుకు అక్వైరర్ నుండి మరియు కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ నుండి డీలిస్టింగ్ ఆఫర్ నుండి అందుకున్న మే 24, 2023 నాటి లేఖను బోర్డు రికార్డ్ చేసింది. ప్రతి ఈక్విటీ షేర్, ఇది టేకోవర్ రెగ్యులేషన్స్‌ని రెగ్యులేషన్ 8 మరియు మినహాయింపు లేఖలతో చదివిన డీలిస్టింగ్ రెగ్యులేషన్స్‌ని రెగ్యులేషన్ 20(2) ప్రకారం నిర్ణయించబడుతుంది.

5.5. ఇంకా, డీలిస్టింగ్ రెగ్యులేషన్స్ మరియు SEBI ద్వారా మంజూరు చేయబడిన మినహాయింపు లేఖల యొక్క రెగ్యులేషన్ 35(2) నిబంధనల ప్రకారం మరియు పబ్లిక్ షేర్ హోల్డర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, అక్వైరర్ నిష్క్రమణ ధర రూ.31.78/- ఈక్విటీ షేరుకు మేనేజర్‌తో సంప్రదించిన తర్వాత, ఇది టేకోవర్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 8(2)(ఇ) ప్రకారం నిర్ణయించబడిన ఫ్లోర్ ధర కంటే తక్కువ కాదు.

5.6. మే 24, 2023న జరిగిన బోర్డు సమావేశం ఫలితాల్లో భాగంగా ఫ్లోర్ ధర మరియు నిష్క్రమణ ధరను కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేసింది.

**6. డీలిస్టింగ్ ఆఫర్ చెల్లుబాటు అయ్యే కాలం**

6.1. మినహాయింపు లేఖల ప్రకారం, అక్వైరర్ మిగిలిన పబ్లిక్ షేర్‌హోల్డర్ల ద్వారా టెండర్ చేయబడిన షేర్లను డీలిస్ట్ చేసిన తేదీ నుండి రెండేళ్ల వరకు అదే ధరకు షేర్లను అంగీకరించడం కొనసాగించాలి.

6.2. మిగిలిన షేర్ హోల్డర్ల హక్కులు రక్షించబడుతున్నాయని మరియు డీలిస్టింగ్ రెగ్యులేషన్స్ మరియు ఎక్సెంప్షన్ లెటర్స్‌ని రెగ్యులేషన్ 27కి అనుగుణంగా బాధ్యత వహించాలని అక్వైరర్ నిర్ధారిస్తారు మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ దాని సమ్మతిని పర్యవేక్షిస్తుంది.

**7. ఎస్క్రో ఖాతా వివరాలు మరియు అందులో జమ చేసిన మొత్తం**

7.1. ఈక్విటీ షేరు ఆఫర్ షేర్ల సంఖ్యతో గుణిస్తే అంటే 53,48,226 INR ఈక్విటీ షేర్ల నిష్క్రమణ ధర INR 31.78/- (భారతీయ రూపాయలు ముప్పై ఒకటి మరియు డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) డీలిస్టింగ్ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన పరిగణన. 16,99,66,622.28/- (భారత రూపాయలు పదహారు కోట్ల తొంభై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల ఆరు వందల ఇరవై రెండు మరియు ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) **("ఎస్క్రో అమౌంట్").**

7.2. డీలిస్టింగ్ నిబంధనలు మరిము మినహాయింపు లేఖలకు అనుగుణంగా, అక్వైరర్, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ **("ఎస్క్రోబ్యాంక్")** మరియు ఆఫర్ మేనేజర్ జూలై 13, 2023 నాటి ఎస్క్రో ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు, దీని ప్రకారం అక్వైరర్ ఎస్క్రోను తెరిచారు లక్నోలోని వారి శాఖలో ఎస్క్రో బ్యాంక్ "స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ డీలిస్టింగ్ ఎస్క్రో ఖాతా" పేరుతో ఖాతా. ఎస్క్రో ఖాతాకు సంబంధించిన 100% పరిగణనను ఆర్జితుడు జమ చేశారు, మొత్తం INR 16,99,66,622.28/- (భారత రూపాయలు పదహారు కోట్ల తొంభై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల ఆరు వందల ఇరవై రెండు మరియు ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) జూలై 24, 2023న.

**8. స్వచ్ఛంద డీలిస్టింగ్ కింద ఈక్విటీ షేర్లను టెండర్ చేసే విధానం**

డీమెటీరియలైజ్డ్ ఫారమ్లో ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న పబ్లిక్ వాటాదారుల కోసం ప్రక్రియ :

8.1. డీలిస్టింగ్ ఆఫర్లు తమ ఈక్విటీ షేర్లను టెండర్ చేయాలనుకునే డీమెటీరియలైజ్డ్ రూపంలో ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న పబ్లిక్ షేర్ హోల్డర్లు ఈ క్రింది పత్రాలను ఇమెయిల్ లేదా హ్యాండ్ డెలివరీ ద్వారా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించాలి (తమ స్వంత పూచీ మరియు ఖర్చుతో) "స్కూటర్స్ ఇండియా లిమిటెడ్ డీలిస్టింగ్ ఆఫర్" అని గుర్తించబడిన కవరుతో, డీలిస్టింగ్ ఆఫర్కు రిజిస్ట్రారుకు చేరుకోవడానికి, స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా : D-153-A, 1వ అంతస్తు, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా-ఫేజ్-1, న్యూఢిల్లీ, 110020, భారత దేశం: టెలి నంబర్: 011-26812682/83 శుక్రవారం, ఏప్రిల్ 05, 2024 (అంటే ఆఫర్ వ్యవధి చివరి రోజు) :

8.1.1. దరఖాస్తు ఫారమ్, లెటర్ ఆఫ్ ఆఫర్‌తో జతచేయబడి, వర్తించే విధంగా, అవసరమైన పత్రాలతో సక్రమంగా నింపి సంతకం చేయబడింది; మరియు.

8.1.2. ఇక్కడ వివరించిన విధంగా డీమెటీరియలైజ్డ్ ఈక్విటీ షేర్‌లను డీమ్యాట్ ఎస్క్రో ఖాతాకు బదిలీ చేయడానికి రుజువు చేసే వారి డిపాజిటరీ పార్టిసిపెంట్ సూచనల కౌంటర్ ఫాయిల్/ఫోటో కాపీ :

i. డీలిస్టింగ్ ఆఫర్‌కి రిజిస్ట్రార్ పైన జాబితా చేయబడిన డాక్యుమెంట్‌లను స్వీకరించకపోయినా, డీమ్యాట్ ఎస్క్రోఖాతాలో ఈక్విటీ షేర్‌లను పొందినట్లయితే (క్రింద నిర్వచించినట్లుగా), అప్పుడు కొనుగోలుదారు ఆఫర్‌ను అటువంటి పబ్లిక్ షేర్ హోల్డర్‌లు ఆమోదించినట్లు భావించవచ్చు.

ii. పబ్లిక్ షేర్ హోల్డర్‌లు తమ డీమెటీరియలైజ్డ్ ఈక్విటీ షేర్‌లను వారి సంబంధిత డిపాజిటరీ ఖాతా నుండి ఆఫ్-మార్కెట్ మోడ్‌లో డీమ్యాట్ ఎస్క్రో ఖాతాకు బదిలీ చేయాలి, వాటి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :

| | |
|---|---|
| ఎస్క్రో ఖాతాదారుని పేరు | స్కూటర్ ఇండియా లిమిటెడ్- డీలిస్టింగ్ |
| డిపాజిటరీ | జాతీయ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (NSDL) |
| డిపాజిటరీ పార్టిసిపెంట్ పేరు | నికుంజ్ స్టాక్ బ్రోకర్స్ లిమిటెడ్ |
| DP ID/ క్లయింట్ ID : | IN302994/ 10111316 |
| కంపెనీకి చెందిన ISIN | INE959E01011 |

**అటువంటి బదిలీలన్నీ ఆఫ్-మార్కెట్ మోడ్‌లో ఉండాలని దయచేసి గమనించండి. డీమ్యాట్ ఎస్క్రో ఖాతాలో మీ డీమెటీరియలైజ్డ్ ఈక్విటీ షేర్లను క్రెడిట్ చేయడంలో విఫలమైతే మీ టెండర్ చెల్లదు.**

iii. ఒకవేళ మీ డిపాజిటరీ పార్టిసిపెంట్ ఈక్విటీ షేర్ల ఆన్‌లైన్ బదిలీ సౌకర్యాన్ని అందిస్తే అంగీకరించబడిన డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క ఫోటోకాపీకి బదులుగా మీరు ఈక్విటీ షేర్ల బదిలీకి సంబంధించిన కంప్యూటర్‌లో రూపొందించిన నిర్ధారణ యొక్క ప్రింట్ అవుట్‌ను జతచేయవచ్చు. బదిలీని ఆఫ్-మార్కెట్ మోడ్‌లో చేయాలని గుర్తుంచుకోండి.

iv. పైన పేర్కొన్న విధంగా వారి ఈక్విటీ షేర్లు డీమ్యాట్ ఎస్క్రో ఖాతాలో జమ చేయబడతాయని మరియు ఆఫర్ వ్యవధి ముగిసేలోపు వారి దరఖాస్తు ఫారమ్ డీలిస్టింగ్ ఆఫర్‌కు రిజిస్ట్రార్‌కు చేరుతుందని నిర్ధారించుకోవడం పబ్లిక్ షేర్‌హోల్డర్‌ల బాధ్యత.

v. ఈక్విటీ షేర్లు సంబంధిత వాటాదారులకు చెల్లించాల్సిన/చెల్లించబడే వరకు డీమ్యాట్ ఎస్క్రో ఖాతాలో ఉంచబడతాయి. ఏదైనా సందర్భంలో, ఈక్విటీ షేర్లు ఆమెదించబడకపోతే, ఆమోదించబడని ఈక్విటీ షేర్లు పబ్లిక్ షేర్‌హోల్డర్ల డిపాజిటరీ ఖాతాకు తిరిగి జమ చేయబడతాయి.

vi. డీలిస్టింగ్ ఆఫర్‌లో టెండరింగ్ చేయడానికి ముందు అవసరమైన అన్ని అనుమతులను (కార్పొరేట్, చట్టబద్ధమైన లేదా రెగ్యులేటరీ ఆమోదాలతో సహా) పొందడం డీలిస్టింగ్ ఆఫర్‌లో టెండర్ చేసే వాటాదారుల బాధ్యత.

vii. డీలిస్టింగ్ ఆఫర్ కింద పొందే ఈక్విటీ షేర్‌లు అన్ని తాత్కాలిక హక్కులు, ఛార్జీలు మరియు భారాల నుండి ఉచితంగా పొందబడతాయి మరియు వాటికి జోడించబడిన అన్ని హక్కులతో కలిపి ఉంటాయి.

viii. కొంతమంది పబ్లిక్ షేర్‌హోల్డర్‌లు తమ ఆఫర్ లెటర్‌ను అందుకోకపోయినా లేదా తప్పుగా ఉంచిన సందర్భంలో, వారు రిజిస్ట్రార్ ది డీలిస్టింగ్ ఆఫర్‌కి వ్రాయడం ద్వారా కాపీని పొందవచ్చు. స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా : D-153-A, 1వ అంతస్తు, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా, ఫేజ్-1, న్యూ ఢిల్లీ-110020, భారతదేశం, 'స్కూటర్స్ ఇండియా లిమిటెడ్-డీలిస్టింగ్ ఆఫర్' అనే కవరును స్పష్టంగా సూచిస్తుంది. ఇంకా, పబ్లిక్ షేర్ హోల్డర్‌లు రిజిస్ట్రార్ ది డీలిస్టింగ్ ఆఫర్ వెబ్‌సైట్ నుండి ఆఫర్ లెటర్ యొక్క సాఫ్ట్ కాపీని పొందవచ్చు అంటే www.skylinerta.com లేదా మేనేజర్ యొక్క వెబ్‌సైట్ నుండి డీలిస్టింగ్ ఆఫర్‌ని పొందవచ్చు అంటే www.cornoratenrofessionals.com.

ix. మీ ఈక్విటీ షేర్‌లను అందించే విధానానికి సంబంధించి మీకు ఏదైనా స్పష్టత అవసరమైతే, దయచేసి డీలిస్టింగ్ ఆఫర్‌కు రిజిస్ట్రార్‌ను సంప్రదించండి లేదా డీలిస్టింగ్ ఆఫర్‌ను నిర్వహించండి.

**8.2. భౌతిక రూపంలో ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న పబ్లిక్ వాటాదారుల కోసం ప్రక్రియ :**

8.2.1. జూలై 31, 2020 నాటి SEBI సర్క్యులర్ నంబర్. SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/144 ప్రకారం, ఫిజికల్ ఫారమ్‌లో షేర్‌లను కలిగి ఉన్న పబ్లిక్ షేర్ హోల్డర్‌లు తమ ఈక్విటీ షేర్‌లను డీలిస్టింగ్ ఆఫర్ కింద పాల్గొనడానికి/టెండర్ చేయడానికి అనుమతించబడతారు. నిష్క్రమణ అవకాశాన్ని పొందాలనుకునే పబ్లిక్ షేర్ హోల్డర్‌లు మరియు డీలిస్టింగ్ ఆఫర్‌లో పాల్గొనాలని భావిస్తున్న వారు ధృవీకరణ ప్రక్రియల కోసం క్రింది పత్రాన్ని పంపవలసి ఉంటుంది:

i. ఒరిజినల్ షేర్ సర్టిఫికేట్ (లు) :

ii. చెల్లుబాటు అయ్యే షేర్ ట్రాన్స్‌ఫర్ ఫారమ్(లు) బదిలీదారులు (అంటే, అన్ని నమోదిత షేర్ హోల్డర్‌లు ఒకే క్రమంలో మరియు కంపెనీలో రిజిస్టర్ చేయబడిన నమూనా సంతకాల ప్రకారం) పూరించి సంతకం చేసి, బదిలీకి అధికారం ఇచ్చే సముచిత స్థలంలో తగిన సాక్ష్యమివ్వాలి. ధృవీకరణ, అవసరమైన చోట, (బొటనవేలు ముద్రలు, సంతకం వ్యత్యాసం మొదలైనవి) వారి అధికారిక ముద్ర క్రింద మేజిస్ట్రేట్/నోటరీ పబ్లిక్/బ్యాంక్ మేనేజర్ ద్వారా చేయాలి.

iii. స్వీయ-ధృవీకరించబడిన PAN కార్డ్ కాపీ (జాయింట్ హోల్డర్ల విషయంలో, అన్ని బదిలీదారుల PAN కార్డ్ కాపీలు) :

iv. వారు ఆఫర్ షేర్లను కలిగి ఉన్న క్రమంలోనే (ఆఫర్ షేర్లు ఉమ్మడి షేర్లలో ఉన్న సందర్భాలలో పబ్లిక్ షేర్ హోల్డర్లందరూ) సక్రమంగా సంతకం చేసిన దరఖాస్తు ఫారమ్ :

v. పవర్ ఆఫ్ అటార్నీ, కార్పొరేట్ ఆథరైజేషన్ (బోర్డు రిజల్యూషన్/నమూనా సంతకంతో సహా), మరణ ధృవీకరణ పత్రం మరియు వారసత్వ ధృవీకరణ పత్రం యొక్క నోటరీ చేయబడిన కాపీ లేదా అసలు వాటాదారు మరణించినట్లయితే, వర్తించే వీలునామా వంటి ఏవైనా ఇతర సంబంధిత పత్రాలు. అదనంగా, పబ్లిక్ షేర్ హోల్డర్ యొక్క చిరునామా కంపెనీ సభ్యుల రిజిస్టర్‌లో నమోదు చేయబడిన చిరునామా నుండి మార్పుకు గురైతే, పబ్లిక్ షేర్ హోల్డర్ ఏదైనా ఒక దానితో కూడిన చిరునామా రుజువు యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీని సమర్పించవలసి ఉంటుంది. క్రింది పత్రాలు: చెల్లుబాటు అయ్యే ఆధార్ కార్డ్, ఓటరు గుర్తింపు కార్డు లేదా పాస్‌పోర్ట్ :

vi. డీలిస్టింగ్ ఆఫర్‌లో టెండర్ ఆఫర్ షేర్‌లకు సమ్మతిస్తూ జాయింట్ హోల్డర్‌ల ప్రకటన, వర్తిస్తే మరియు.

vii. వ్యక్తిగత/వ్యక్తిగతేతర వాటాదారుల కోసం FATCA మరియు CRS ఫారమ్‌లు.

8.2.2. ఈక్విటీ షేర్లను భౌతిక రూపంలో కలిగి ఉన్న పబ్లిక్ షేర్ హోల్డర్‌లు పూర్తి పత్రాల సెట్‌ను సమర్పించకపోతే ఈక్విటీ షేర్‌లు అంగీకరించబడవని గమనించాలి. అక్వైరర్ ద్వారా ఆఫర్ షేర్ల అంగీకారం పత్రాల ధృవీకరణకు లోబడి ఉంటుంది. డీలిస్టింగ్ ఆఫర్‌కి రిజిస్ట్రార్ ఈక్విటీ షేర్‌లు/షేర్ సర్టిఫికేట్‌లు మరియు బదిలీ ఫారమ్(లు)ను డీలిస్టింగ్ నిబంధనలకు అనుగుణంగా డీలిస్టింగ్ ఆఫర్ కింద తన బాధ్యతలను పూర్తి చేసే వరకు విశ్వసిస్తారు.

8.2.3. ఏదైనా పబ్లిక్ షేర్ హోల్డర్ ఆఫర్ లెటర్‌ను స్వీకరించడంలో విఫలమైతే లేదా తప్పుగా ఉంచినట్లయితే, కంపెనీ లేదా రిజిస్ట్రార్‌కు ఆఫర్‌కు వారి చిరునామాలో రాయడం ద్వారా కాపీని పొందవచ్చు, **"స్కూటర్స్ ఇండియా లిమిటెడ్-డీలిస్టింగ్ ఆఫర్"** అని స్పష్టంగా గుర్తు పెట్టండి.

8.2.4. ఈ డీలిస్టింగ్ ఆఫర్ కింద పొందే ఈక్విటీ షేర్‌లు అన్ని తాత్కాలిక హక్కులు, ఛార్జీలు మరియు భారాల నుండి ఉచితంగా పొందబడతాయి మరియు వాటికి జోడించబడిన అన్ని హక్కులతో కలిపి ఉంటాయి. ఏదైనా ఛార్జీ, తాత్కాలిక హక్కు లేదా భారానికి లోబడి ఉన్న ఈక్విటీ షేర్లు తిరస్కరించబడటానికి బాధ్యత వహిస్తాయి.

8.2.5. ఆఫర్‌లో టెండరింగ్ చేయడానికి ముందు అవసరమైన అన్ని ఆమోదాలు (కార్పొరేట్, చట్టబద్ధమైన లేదా నియంత్రణ ఆమోదాలతో సహా) పొందడం తమ షేర్‌లను టెండర్ చేసే పబ్లిక్ షేర్‌హోల్డర్‌లందరి బాధ్యత, వాటాదారు దరఖాస్తుకు అటువంటి అన్ని ఆమోదాల కాపీని జతచేయాలి.

8.2.6. నాన్-రెసిడెంట్ షేర్‌హోల్డర్‌లు తాము టెండర్ చేసిన షేర్ల కొనుగోలుకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) నుండి పొందిన అసలు అనుమతి కాపీని కూడా జతచేయాలి. ఒకవేళ అవసరమైన RBI అనుమతిని సమర్పించనట్లయితే, ఆఫర్‌లో టెండర్ చేయబడిన అటువంటి ఈక్విటీ షేర్లను తిరస్కరించే హక్కు అక్వైరర్‌కు ఉంది.

8.3. పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ ("PoA హోల్డర్స్") ద్వారా పబ్లిక్ షేర్‌హోల్డర్ల తరపున ఈక్విటీ షేర్లు టెండర్ చేయబడిన సందర్భంలో, అప్లికేషన్ ఫారమ్‌లపై PoA హోల్డర్లు సంతకం చేయాలి. ఇంకా, PoA హోల్డర్‌లకు అనుకూలంగా అమలు చేయబడిన పవర్ ఆఫ్ అటార్నీ కాపీని కూడా అందించాలి, అలాంటి పవర్ ఆఫ్ అటార్నీ వారి డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో సక్రమంగా నమోదు చేయబడలేదు.

8.4. పబ్లిక్ షేర్ హోల్డర్‌లు దరఖాస్తు ఫారమ్‌తో పాటు వర్తించే విధంగా దిగువ పేర్కొన్న పత్రాలను సమర్పించవలసిందిగా అభ్యర్థించబడ్డారు :

| వర్గం | విధానం/సమర్పించాల్సిపత్రాలు |
|---|---|
| వ్యక్తిగత/HUF | 1. దరఖాస్తు ఫారమ్ సక్రమంగా పూరించి, నమోదిత వాటాదారు(లు)చే సంతకం చేయబడింది.<br>2. డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క సక్రమంగా అమలు చేయబడిన/అంగీకరింపబడిన కాపీ/కంప్యూటర్ యొక్క ప్రింటవుట్ షేర్ల బదిలీ యొక్క నిర్ధారణ (షేర్ల యొక్క ఆన్‌లైన్ బదిలీ విషయంలో). |
| కార్పొరేట్ | 1. బోర్డు రిజల్యూషన్ ద్వారా అధికారికంగా అధికారం పొందిన అధీకృత సంతకం ద్వారా కార్పొరేట్ లా దరఖాస్తు ఫారమ్ సక్రమంగా నింపబడి సంతకం చేయబడింది.<br>2. డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క సక్రమంగా అమలు చేయబడిన/అంగీకరింపబడిన కాపీ/కంప్యూటర్ యొక్క ప్రింట్ అవుట్ షేర్ల బదిలీ యొక్క నిర్ధారణ (షేర్ల యొక్క ఆన్‌లైన్ బదిలీ విషయంలో).<br>3. కార్పొరేట్ ఆథరైజేషన్/బోర్డ్ రిజల్యూషన్. |
| పవర్ ఆఫ్ అటార్నీ ("POA") ద్వారా సమర్పించబడిన బిడ్స్ | 1. POA హోల్డర్(లు) ద్వారా పూరించి, సంతకం చేసిన దరఖాస్తు ఫారమ్.<br>2. డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క సక్రమంగా అమలు చేయబడిన/అంగీకరింపబడిన కాపీ/కంప్యూటర్ యొక్క ప్రింట్ అవుట్ షేర్ల బదిలీ యొక్క నిర్ధారణ (షేర్ల యొక్క ఆన్‌లైన్ బదిలీ విషయంలో).<br>3. డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో POA రిజిస్టర్ చేయకుంటే, PoA హోల్డర్‌లకు అనుకూలంగా PoA కాపీ సక్రమంగా అమలు చేయబడుతుంది. |
| సంరక్షకుడు | 1. సంరక్షకుడు/అప్లికేషన్ ఫారమ్ సక్రమంగా నింపబడి, అధీకృత సంతకందారుచే సంతకం చేయబడింది.<br>2. డెలివరీ ఇన్‌స్ట్రక్షన్ స్లిప్ యొక్క సక్రమంగా అమలు చేయబడిన/అంగీకరించబడిన కాపీ/కంప్యూటర్ యొక్క ప్రింట్ అవుట్ ఉత్పత్తి చేయబడిన షేర్ల బదిలీ యొక్క నిర్ధారణ (షేర్ల యొక్క ఆన్‌లైన్ బదిలీ విషయంలో).<br>3. కార్పొరేట్ ఆథరైజేషన్/బోర్డ్ రిజల్యూషన్. |

**9. కార్యాచరణ షెడ్యూల్**

| Particulars | రోజు మరియు తేదీ |
|---|---|
| ప్రారంభ పబ్లిక్ ప్రకటన | బుధవారం, మే 03, 2023 |
| కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదించిన డీలిస్టింగ్ ఆఫర్ ఆమోదం కోసం రిజల్యూషన్. | బుధవారం, మే 24, 2023 |
| కంపెనీ వాటాదారులు ఆమోదించిన డీలిస్టింగ్ ఆఫర్ ఆమోదం కోసం తీర్మానం. | బుధవారం, జూలై 05, 2023 |
| BSE నుండి సూత్రప్రాయ ఆమోదం పొందిన తేదీ. | సోమవారం, అక్టోబర్ 30, 2023 |
| పేర్కొన్న తేదీ లేదా *లెటర్ ఆఫ్ ఆఫర్ పంపబడే వాటాదారుల పేర్లను నిర్ణయించడం. | గురువారం, డిసెంబర్ 07,2023 |
| వార్తాపత్రిక ప్రకటన ప్రచురణ తేదీ | శుక్రవారం, డిసెంబర్ 08, 2023 & శనివారం డిసెంబర్ 09,2023 |
| ఆఫర్ లేటర్ పంపాడానికి చివరి తేది | గురువారం, డిసెంబర్ 21, 2023 |
| ఆఫర్ ప్రారంభ తేదీ | మంగళవారం, డిసెంబర్ 26, 2023 |
| ఆఫర్ ముగింపు తేదీ | శుక్రవారం, ఏప్రిల్ 05,2024 |
| కొనుగోలుదారు ద్వారా షేర్ల ధృవీకరణ మరియు ఆమోదం కోసం చివరి తేదీ. | శుక్రవారం, ఏప్రిల్ 26, 2024 |
| పరిశీలన చెల్లింపు కోసం ప్రతిపాదిత తేదీ. | మంగళవారం, ఏప్రిల్ 30, 2024 |

గమనిక: SEBI ద్వారా 2024 సంవత్సరానికి పబ్లిక్ సెలవుల ప్రకటనపై ఆధారపడి పై షెడ్యూల్ మారవచ్చు.

(☆) పేర్కొన్న తేదీ పబ్లిక్ షేర్ హోల్డర్‌ల పేరును నిర్ణయించడం కోసం మాత్రమే, ఆఫర్ లెటర్ ఎవరికి పంపబడుతుందో. అయితే, కంపెనీకి చెందిన పబ్లిక్ షేర్ హోల్డర్లందరూ డీలిస్టింగ్ ఆఫర్‌లో పాల్గొనడానికి అర్హులు.

**10. సమ్మతి అధికారి**

10.1. కంప్లయన్స్ ఆఫీసర్ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

**పేరు: మిస్టర్ రాజ్ శేఖర్ తివారీ చిరునామా:** 3/481, 1వ అంతస్తు, వికల్ప ఖండ్, గోమ్తి నగర్, లక్నో, ఉత్తరప్రదేశ్-226010 ఇ.మెయిల్: **cssootersindia@gmail.com.**

**ఫోన్ నంబర్: 0522-3178490.**

10.2. పబ్లిక్ షేర్ హోల్డర్‌లకు క్రెడిట్ రాకపోవడం లేదా ఆఫర్ షేర్‌ల చెల్లింపు లేదా డీలిస్టింగ్ ప్రాసెస్ మరియు ప్రొసీజర్ గురించి ఏవైనా సందేహాలు ఉంటే, వారు ఆఫర్‌కు రిజిస్ట్రార్‌కు లేదా ఆఫర్ మేనేజర్‌కి వాటిని పరిష్కరించవచ్చు.

| Corporate Professionals | Skyline Financial Services Pvt. Ltd. |
|---|---|
| కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్<br>D-28, సౌత్ ఎక్స్‌టెన్షన్ పార్ట్-1, న్యూఢిల్లీ-110049, ఇండియా<br>సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీమతి.అంజలి అగర్వాల్, ఫోన్: 011-40622230/40622209<br>ఇ-మెయిల్: mb@indiacp.com; వెబ్‌సైట్: www.corporateprofessionals.com<br>SEBI రిజిస్ట్రేషన్ నంబర్: INM000011435<br>చెల్లుబాటు వ్యవధి:శాశ్వతం<br>కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: U74899DL2000PTC104508 | స్కైలైన్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్<br>D-153-A, 1వ అంతస్తు, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఏరియా, ఫేజ్-1,న్యూఢిల్లీ-110020,ఇండియా<br>సంప్రదింపు వ్యక్తి: శ్రీ పవన్‌సింగ్ బిష్త్: ఫోన్: 011-26812682/83 & 40450193 నుండి 97<br>ఇ-మెయిల్: admin@skylinerta.com; వెబ్‌సైట్: www.skylinerta.com<br>SEBI రిజిస్ట్రేషన్ నంబర్: INR000003241<br>చెల్లుబాటు వ్యవధి:శాశ్వతం<br>కార్పొరేట్ గుర్తింపు సంఖ్య: U74899DL1995PTC071324 |

అక్వైరర్ కోసం మరియు తరపున

సం/- అమిత్ శ్రీవాత్సవ్

ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

తేది : 06.12.2023

ప్రదేశం : జగదీష్‌పూర్

# శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా సామూహిక వ్రతాలు.

**మామిడికుదురు.డిసెంబరు08 ప్రభాతవార్త.**

శ్రీ సత్యసాయి బాబా 98వ.జయంతి సందర్భంగా మామిడికుదురు మండలం లోని మొగలికుదురు సత్యసాయి కళ్యాణ మండపంలో గురువారం సామూహిక సత్యసాయి వ్రతాలు ఘనంగా నిర్వహించారు.తొలుత ప్రశాంతి పతాక ఆవిష్కరణ జరిగింది.ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలు 98 సంకీర్తనలతో భజన గీతాలు ఆలపించారు.నారాయణ సేవ వైభవంగా జరిగింది.అనంతరం విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా రాజమహేంద్రవరం జి.ఎస్.ఆసుపత్రికి చెందిన పలు విభాగాల వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు.సత్య సాయి సేవా సంస్థల ప్రతినిధి డాక్టర్ కాశిన ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలోపలు సేవా సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.



# ఆదర్శ ప్రాయులు నున్న శేఖర్ రావు

## -తిరుమల చైర్మన్ తిరుమల రావు, సురేష్,కృష్ణ లను పలువురు పరామర్శ

**రాజమండ్రి బ్యూరో డిసెంబర్ 7 (ప్రభాతవార్త):**

తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమల రావు తండ్రి నున్న శేఖర్ రావు ఆదర్శ ప్రాయులని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ లు అన్నారు.తిరుమలరావు తండ్రి నున్న శేఖర్ రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న వారు ఆయన కుమారులు నున్న తిరుమలరావు, నున్న సురేష్, నున్న కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి శేఖర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పరామర్శించిన వారిలో కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, పలు విద్యా సంస్థల చైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులున్నారు.



# మిచౌంగ్ తుపాను కారణంగా నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

## భారతీయ కిసాన్ సేవా సంఘ్

**ప్రత్తిపాడు డిసెంబర్ 07 ప్రభాతవార్త:**

ప్రత్తిపాడు మునసబుగారి రామాలయంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది.ఈసమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యల్లపు సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రత్తిపాడు మండలంలోని పంటలు పూర్తిగా దెబ్బ తినడం జరిగిందని అలాగే జిల్లాలో మిగతా మండలాలలో కొంతవరకు దెబ్బ తినడం జరిగింది అని అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలన చేసి రైతులుకు నష్టపరిహారం ఎకరా ఒక్కంటికి 20 వేలు ఇవ్వాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాసంశెట్టి రాజా మాట్లాడుతూ అప్పులు తెచ్చి ఎకరాకు 30 లకు పైగా పెట్టుబడి పెట్టామని తీరా పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్ వచ్చి మొత్తం పాడుచేసిందని,కొన్ని చోట్ల వరిపనలు కుళ్లిపోయాయని కొన్ని చోట్ల మొలకలు వస్తున్నాయి అని, నేలనంటిన వరిచేలు కోయడానికి కూలీలు రావడం లేదని,వచ్చిన రెట్టింపు కూలీ అడుగుతున్నారు అని సమయానికి కూలీలు దొరకడంలేదని రైతులు చాలా కష్టాల్లో ఉన్నారని వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ న్యాయ సలహా దారు ఆకుల హరిబాబు, మండల ఉపాధ్యక్షుడు సింగిలిదేవి అప్పారావు,జిల్లా కమిటీ సభ్యుడు భేరి రాము రైతులు పాల్గొన్నారు.



# తుపాన్ బాధితులకు ఆకలి తీర్చిన కటకంశెట్టి ఫౌండేషన్

## :తుఫాన్ ప్రభావిత ప్రాంతంలో అన్నా క్యాంటీన్ తో భోజన వితరణ

**కాకినాడ రూరల్ ,డిసెంబర్ 7(ప్రభాతవార్త):**

తూఫాను ప్రభావిత ప్రాంతాల్లో కటకం శెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితులకు అన్న క్యాంటీన్ ద్వారా భోజనాన్ని అందించి ఆకలి తీర్చారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు మాజీ తెలుగు యువత అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం శెట్టి వెంకట ప్రభాకర్ రావు ముంపుకు గురైన తుఫాన్ బాధితులను ఆదుకోడమే ధ్యేయం గా చేసుకొని కాకినాడ రూరల్ మండలం సూర్యారావు పేట మత్సకార ప్రాతం లో తన ఫౌండేషన్ ద్వారా గత 123 రోజులుగా నిర్వహిస్తున్నారు. అన్నా క్యాంటిన్ తో గురువారం స్ధానిక లైట్ హౌస్ వద్ద సుమారు మూడు వందలమంది మత్సకారులకు భోజనం పంపిణి చేసారు. కటకం శెట్టి బాబీ మీడియా తో మాట్లాడుతూ పేద ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, అపద లో ఉన్నవారికి తమ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందజేస్తామని అన్నారు.




# మిచౌంగ్ తుఫాన్ బాధితులకు అండగా “బత్తుల”

## -250 మందికి నిత్యావసర సరుకులు పంపిణీ





**రాజమండ్రి బ్యూరో డిసెంబర్ 7 (ప్రభాతవార్త):**

మిచౌంగ్ తుఫాన్ దాటికి కురిసిన అతి భారీ వర్షాలు, ఈదురు గాలుల వల్ల దివాన్ చెరువు దాని చుట్టు పక్కల ఉన్న పరిసర గ్రామాలన్నీ లోతట్టు ప్రాంతంలో ఉండడం వల్ల జలదిగ్బంధమై ఇంట్లో నడుము లోతు నీరు నిలిచిపోవడం వల్ల కనీసం ఆహారాన్ని వండుకునే అవకాశం లేకుండా జనం ఇక్కట్లు పడుతున్నా ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడం లేదని రాజానగరం జనసేన పార్టీ ఇన్చార్జి బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు.త్రాగేందుకు నీరు లేదని నిత్యవసర సరుకులు అన్నీ తడిచిపోయి పాడైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.భోజనం టిఫిన్ వంటి కనీస ఆహారం లేక చిన్న పిల్లలు, వయోవృద్ధులతో కుటుంబాలన్నీ ఆకలితో అలమటిస్తున్నారని వారి పరిస్థితి అత్యంత దుర్భరంగా ఉందని ఇప్పటివరకు ఒక్క ప్రభుత్వాధికారి గానీ, ప్రజా ప్రతినిధులు గాని, ఓట్ల కోసం వెంబడించే వాలంటీర్లు గాని, స్థానిక ఎమ్మెల్యే గాని చూసిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలంతా తిండి, నిద్ర కనీసం కూర్చోవడానికి అవకాశం లేని పరిస్థితుల్లో రోడ్లపై మేడలపై, ఇంటి ముంగిట వరద నీటిలో నిలుచుని సహాయం కోసం నిరీక్షిస్తున్నారన్నారు.విషయం తెలిసిన జనసేన పార్టీ ఇన్చార్జి బత్తుల బలరామకృష్ణ తన టీం తో వచ్చి కన్నీటి పర్యంతమై తక్షణం 250 మంది దివాన్ చెరువు గ్రామ ప్రజలకు బియ్యం, కూరగాయలు, మంచినీరు, నిత్యావసర సరుకులతో పాటు ఆహారం అందించి ఆదుకున్నారని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని టిడిపి ఇన్చార్జ్ సత్యప్రభ

**శంకవరం డిసెంబర్ 7 ప్రభాతవార్త**

ఏలేశ్వరం మండలం ఎర్రవరం లో మిచౌంగ్ తుఫాన్ దాటికి ముంపుకి గురై దెబ్బ తిన్న పంట పొలాలను నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా పరిశీలించారు.. వర్షాలకు, వరదకి కోసిన వరి పనలు నీట కొట్టుకు పోవడం, నీటమునగడం తో అధికశాతం రైతులు నష్టపోయారు... పంట పొలాలు పరిశీలించిన సత్య ప్రభ అక్కడ ఉన్న రైతులను అన్ని విషయాలు అడిగి తెలుసుకొన్నారు..అప్పులు చేసి వ్యవసాయం చేశామని , పంట చేతికి అందే సమయంలో తుఫాన్ తీవ్రంగా నష్టపరిచింది అని రైతులు ఆమె వద్ద ఆవేదన వ్యక్తం చేసారు... ఈ సందర్భంగా సత్య ప్రభ మాట్లాడుతూ రైతుల కష్టాలు వింటుంటే బాధ అన్పిస్తుంది...ఇలాంటి కష్టకాలంలో అండగా ఉండాల్సిన ప్రభుత్వం కనీసము స్పందించక పోవడం దారుణం అన్నారు.....నష్టపోయిన రైతాంగం ను ఆదుకోవాలని ఆమె ఈ సందర్భంగా ప్రభుత్వం ను డిమాండ్ చేశారు... రైతులు ధైర్యం గా ఉండాలి అని , మీ తరుపున టీడీపీ పోరాడుతుంది అని ఆమె భరోసా ఇచ్చారు.....కార్యక్రమం లో టీడీపీ శ్రేణులు, జనసైనికులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు....



# పెందుర్తి వెంకటేష్ ని పలువురు పరామర్శ

**సీతానగరం డిసెంబర్ 7 (ప్రభాతవార్త):**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ తండ్రి పెందుర్తి రామచంద్రరావు ఇటీవలే మరణించడంతో మాజీ మంత్రి తూర్పు గోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు జవహర్,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ వెంకటేష్ ను పరామర్శించి రామచంద్ర రావు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలిపారు.వెంకటేష్ ను పరామర్శించిన వారిలో రాజానగరం టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీకాకుళపు శివరామ సుబ్రహ్మణ్యం, కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# రైతులను ఆదుకోవాలి...జనసేన

**అమలాపురం,డిసెంబర్7,ప్రభాతవార్త.**

మీచాంగ్ తుపాన్ వల్ల నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని అమలాపురం జనసేన నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు జనాసేన నాయకులు డిఎంఆర్ శేఖర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు కి మెమరాండం సమర్పించారు.ఎకరానికి 30వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలని, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులకు గిట్టబాటు ధర కల్పించాలని కోరారు.అంతకు ముందు వర్షాలకు దెబ్బతిన్న పంట చేలను పరిశీలించి రైతులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ నాగ సతీష్,ఇసుకపట్ల రఘుబాబు, లింగోలు పండు,అకుల సూర్యనారాయణ మూర్తి, కొప్పుల నాగ మానస, బట్టు పండు,చేట్ల మంగ తాయారు, కరీముల్ల బాబా, సాధనాల మురళి,పోలిశెట్టి మహేష్, నిమ్మకాయల సాయి,యాళ్ళ సురేష్,కొతారి ఏసు, సుందరనీడి సాయి తదితరులు పాల్గొన్నారు



# హలో మాదిగ..

## చలో అమలాపురం కార్యక్రమం విజయవంతం చేయండి.

**మామిడికుదురు.డిసెంబరు07 ప్రభాతవార్త.**

హలో మాదిగ చలో అమలాపురం కార్యక్రమంలో మాదిగ సోదరులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ పిలుపునిచ్చారు. గురువారం మామిడికుదురులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల11వ.తేదీన అమలాపురం లోని కొంకాపల్లి సత్తెమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో కార్యక్రమం జరుగనున్నదని ఇజ్రాయిల్ తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం చేసి మాదిగల సత్తా చాటాలన్నారు. ఈకార్యక్రమంలో దండోరా ప్రతినిధులు చాట్ల సత్యనారాయణ మంద గాంధీ,చాట్ల రామారావు, బొంతు సుధాకర్,చుట్టుగుల్ల రమేష్,పెదపూడి మణికంత, ఉల్లంపర్తి వెంకటేశ్వరరావు,ఉందుర్తి ప్రసాద్,మల్లవరపు శ్రీను పాల్గొన్నారు.



# తుఫాన్ లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

**రాజవొమ్మంగి, డిసెంబరు 7, ప్రభాతవార్త**

అల్లూరిజిల్లా ,రాజవొమ్మంగి మండలంలో మీచాంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలోని ఎడతెరిపిలేని వర్షాలకు పంటలు నీటమునిగి తీవ్ర నష్టాలు గురైన రైతులకు ప్రభుత్వం రూ 50వేలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు గురువారం డిమాండ్ చేశారు. లోదొడ్డి పంచాయతీ గ్రామాల్లో గురువారం సిపిఎం బృందం పర్యటించారు. లోదొడ్డి, పూదేడు, కేశవరం , పాకవెల్తి గ్రామాలలో నేత మునిగిన పంట పొలాలను పరిశీలించారు,ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు మాట్లాడుతూ, రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు చేతికి వచ్చిన పంట వర్షం పాలయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు సర్వే చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మేలిన రమేష్, పొత్తూరి సత్యనారాయణ, పోలిశెట్టి లోవరాజు,గోము బుల్లబ్బాయి, ఎమ్.మురళి, ఎమ్ సురేష్, ఎల్.అర్జున్, జె అబ్బాయి, చెల్లరావు, కొండబాబు పాల్గొన్నారు.



# తుఫాన్ బాధితులకు జనసేన సహాయం

**యు.కొత్తపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :**

మండలంలోని కొండెవరం ఇంద్ర కాలనీలో మిచాంగ్ తుఫాను ప్రభావంతో సుడిగాలి కారణంగా పెంకుటిళ్ళు పైకప్పులు లేచిపోయి నిరాశ్రయులైన బాధితులను గురువారం పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరామర్శించారు.500 మందికి భోజనాలు,110 మందికి నిత్యావసర సరుకులను అందజేసారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని నష్టపోయినా రైతుల ధాన్యాన్ని కొనుగోలుకు చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. బాధితులను ఆదుకోవడంలో అలసత్వం చేస్తే జనసేన పార్టీ తరఫున పెద్ద ఎత్తున నిరసన చర్యలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మాదేపల్లి శ్రీనివాస్, తెలగం శెట్టి వెంకటేశ్వరరావు, సారిపల్లి నాగేశ్వరరావు,, కంద చక్ర రావు, మేడిశెట్టి కామేష్, కందా తలుపుల రావు, కోన రామకృష్ణ ధారకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్‌లో రైల్వే రక్షణ దళం రికవరీ చేసుకున్న అక్రమ సొత్తు



కోట్లాది రూపాయల విలువగల అక్రమ గంజాయిని స్వాధీనం చేసుకున్న ఆర్‌పిఎఫ్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 7 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే రక్షక దళం గత నవంబర్ మాసంలో భారీ స్థాయిలో అక్రమ సొత్తు, గంజాయిలను స్వాధీనం చేసుకున్నట్లు రైల్వే వర్గాల సమాచారం. నాన్హే ఫరిస్టేలో భాగంగా నవంబర్ 2023లో 107 మంది చిన్నారులను దక్షిణ మధ్య రైల్వే ఆర్‌పిఎఫ్ సిబ్బంది రక్షించారు. అలాగే అదే మాసంలో దాదాపు 30 మంది వ్యక్తులను అరెస్టు చేసి రూ.1.79 కోట్లకుపైగా విలువగల అక్రమ విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నారు. రైల్వే రక్షణ దళం (ఆర్‌పిఎఫ్)కు రైల్వే ఆస్తులు, ప్రయాణికులు సంచరించే ప్రదేశాలు, ప్రయాణికుల భద్రతను నిర్వహించే బాధ్యతలను అప్పగించబడింది. దీంతో రైల్వే ఆస్తుల పరిరక్షణలో నేరస్తులను గుర్తించేందుకు నిరంతరం అలుపెరగని పోరాటాన్ని కొనసాగించడం, ప్రయాణికుల రక్షణ, భద్రతను కాపాడటంతోపాటు ఆర్‌పిఎఫ్ రైల్వే ఆస్తులను కాపాడటంలో తమవంతుగా ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రయాణికుల ప్రాణాలను కాపాడటంతో ఊడా ఆర్‌పిఎఫ్ ప్రథమ కర్తవ్యంగా ముందంజలో ఉంటుంది. రైల్వే ఆస్తుల భద్రత, ప్రయాణికుల రక్షణ వివిధ ప్రతికూల పరిస్థితుల్లో ప్రయాణికులకు సహాయం అందించడం వంటి వాటిపై దృష్టి సారించి ప్రభుత్వ పోలీసులు చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ ఆర్‌పిఎఫ్ అనే కార్యకలాపాలను నిర్వహించి మెరుగైన పనితీరును నమోదు చేసింది. నవంబర్ 2023 నెలలో ఆర్‌పిఎఫ్/దక్షిణ మధ్య రైల్వే సాధించిన విజయాల సంక్షిప్త సమాచారం కింద విధంగా ఉంది.. ఆపరేషన్ యాత్రి సురక్ష ద్వారా నెంబర్-20233లో, ఆర్‌పిఎఫ్/దక్షిణ మధ్య రైల్వే 44 మంది నేరస్తులను అరెస్టు చేసి చోరీకి గురైన రూ.25.92లక్షల విలువ గల సొత్తును స్వాధీనపర్చుకోవడంతోపాటు, ఈ ఘటనలకు సంబంధించి 52 కేసులు నమోదు చేశారు. ఆపరేషన్ అమానత్ సామాను తిరిగి పొందడం, అప్పగించడం కింద నవంబర్ 2023లో ఆర్‌పిఎఫ్ సిబ్బంది 184 ప్రయాణికులకు సంబంధించిన సుమారు 53 లక్షల పైబడి విలువగల సామానులను సురక్షితంగా కాపాడి వారికి తిరిగి అందించడంలో సహాయపడటం జరిగింది. రైల్వేల ద్వారా మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆపరేషన్ నార్కోస్‌ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ కింద, నవంబర్ నెలలో 30 మంది వ్యక్తులను అరెస్టుతో రూ.1.79 కోట్లకుపైగా విలువ గల గంజాయిని ఆర్‌పిఎఫ్ జప్తు చేసింది. ఆపరేషన్ నాన్ హే ఫరిస్టే క ఇంద, వివిధ కారణాల వల్ల వారి కుటుంబం నుంచి తప్పిపోయిన/పారిపోయి సంరక్షణ/రక్షణ అవసరమైన పిల్లలను గుర్తించి వీరిని రక్షించే ఒక ఉన్నతమైన గొప్ప కార్యక్రమాన్ని ఆర్‌పిఎఫ్ చేపట్టింది. తద్వారా నవంబర్‌లో మొత్తం 107 మంది పిల్లలకు (93 మంది బాబు+14 మంది బాలికలు) భద్రత కల్పించారు. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా-ఆపరేషన్ ఆహ్టాని చేపట్టిన తద్వారా ఆర్‌పిఎఫ్/దక్షిణ మధ్య రైల్వే 08 మంది ట్రాఫికర్ల భారి నుంచి 46 మంది అబ్బాయిలను విముక్తి చేసింది. నవంబర్ నెలలో ఆపరేషన్ సటార్క్ కింద, రైళ్లలో అక్రమంగా రవాణా చేస్తున్న రూ.4,56,037 విలువగల అక్రమ మద్యాన్ని, 13 మంది అరెస్టు చేసి, ఆపై ఎక్సైజ్ శాఖకు అప్పగించారు. వారు నేరస్తులపై 35 కేసులు నమోదు చేశారు. దళారుల కార్యకలాపాలను గణనీయంగా అరికట్టడానికి, సామాన్యులకు రైల్వే టికెట్లను అందుబాటులో ఉంచడానికి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆపరేషన్ ఉపలబ్ద్ కింద నవంబర్‌లో, 36 దళారులను అరెస్టు చేయడం ద్వారా 39 కేసులు నమోదు చేశారు. 201 లైవ్ టికెట్లు, మొత్తం రూ.5,13,685 విలువైన టిక్కెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ఆస్తికి వ్యతిరేకంగా జరిగే నేరాల కార్యకలాపాలను అరికట్టేందుకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆపరేషన్ రైల్ సురక్షను ప్రారంభించింది. నవంబర్‌లో రూ.3,32,591 విలువైన చోరీకి గురైన రైల్వేకు చెందిన 35 కేసులు నమోదు చేసి రికవరీ చేశారు.



# కృష్ణామిల్క్‌యూనియన్ పాల ఉత్పత్తుల కర్మాగారాన్ని ప్రారంభించిన జీయర్‌స్వామి

**గన్నవరం(కృష్ణా), డిసెంబర్ 7, ప్రభాతవార్త :** సహకార రంగంలో పాడి రైతులకు విశేషసేవలు అందిస్తున్న కృష్ణామిల్క్‌యూనియన్ రూ.188కోట్ల ఖర్చుతో నిర్మించిన అధునాతన పాల ఉత్పత్తుల కర్మాగారం కామధేనువు ను త్రిదండి చినజియర్‌స్వామి గురువారం ఉదయం ప్రారంభించారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో 20ఎకరాల విస్తీర్ణంలో అదునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో నిర్మించిన ఈకర్మాగారంలో రోజుకు 6లక్షల లీటర్ల పాలను ప్రోసెస్ చేసే వీలుందని కృష్ణాపాలసమితి చైర్మన్ చలసాని ఆంజనేయులు ఈసందర్భంగా తెలిపారు. అవసరమైతే రోజుకు 8లక్షల లీటర్ల పాలను ప్రోసెస్ చేసేందుకు అనుకూలంగా ఈకర్మాగారం నిర్మించినట్లు ఆయన చెప్పారు. విజయవాడలో 59 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న కర్మాగారం పాతది కావటంతో నిర్వహణా వ్యయం అధికమవుతుందని, నూతన కర్మాగారంలో నిర్వహణ వ్యయం తక్కువగా ఉంటుంద న్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యతా ప్రమాణాలతో కూడిన పాల ఉత్పత్తులను ఇక్కడ తయారు చేయనున్నట్లు ఆంజనే యులు వివరించారు. జియర్‌స్వామి మాట్లా డుతూ అటు రైతులతోపాటు, ఇటు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ కృష్ణామిల్క్ యూనియన్ మరింత అభివృద్ది చెందాలని దీవించారు.

ఈసందర్బంగా రూ.12.26కోట్లను బోనస్‌ల రూపేణా జియర్‌స్వామి చేతుల మీదుగా రైతులకు అందచేసారు.

ఈకార్యక్రమంలో కృష్ణామిల్క్ యూనియన్ డైరెక్టర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకటబాలవర్ధనరావు, డెరెక్టర్‌లు పాలడుగు నాని, పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కుమార్, యండి కొల్లి ఈశ్వరబాబు తదితరులు పాలకేంద్రాల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యా, వైజ్ఞానిక సహకారంపై ఎంఒయు ఒప్పందం



**క్షుపర్పేడు(శ్రీకాళహస్తిరూరల్), డిసెంబర్ 7 ప్రభాతవార్త** ఐఐటి మరియు ఆర్‌జియుకెటి విద్యా మరియు వైజ్ఞానిక సహాకారంపై ఎంఒయు సంతకం చేశాయి. ఐఐటి తిరుపతి మరియు రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ అకడమిక్ మరియు సైంటిఫిక్ సంబం దాన్ని సులభతరం చేయడానికి, ఉమ్మడి పరిశోధన కార్యకలాపాలను అందించడానికి మరియు అండర్ గ్రాడ్యుయేట్ పోస్టు గ్రాడ్యుయేట్ మరియు డాక్టోరల్ ప్రోగ్రామ్‌లలో పరస్పర సహాయాన్ని అందించడానికి అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఎంఒయుపై ప్రొపెసర్, ఐఐడి డైరెక్టర్ డాక్టర్ కెఎన్. సత్యనారాయణ, ఆర్‌జియుకెటి వైస్ ఛాన్సలర్ ఎం.విజయ్‌కుమార్‌లు ఒప్పందం కుదుర్చుకుని సంతకాలు చేశారు. రెండు సంస్థల మధ్య అధ్యాపకులు మరియు విద్యార్థుల మార్పిడి, సాంకేతిక సహకారాలు, అకడమిక్ ఇంటారక్షన్‌లు మరియు మద్దతును ప్రోత్సహించడం ఈ ఎంఒయు లక్ష్యం. ఇది పరిశోధకుల ఉమ్మడి పర్యవేక్షణ, సెమినార్లు, వర్క్‌షాపులు మరియు సమావేశాల ఉమ్మడి సంస్థ, ఉమ్మడి ప్రచురణలు మరియు పేటెంట్ మరియు సౌకర్యాలు మరియు వనరులను పంచుకోవడం వంటివి కూడా ఊహించింది. ఐఐటి మరియు ఆర్‌జియుకెటి రెండుఇంజనీరింగ్, సైన్సు, హ్యూమానిటీస్ మరియు సాంఘిక శాస్త్రాల యొక్క వివిధ డొమైన్లలో తమ బలాలు, మరియు నైపుణ్యాన్ని ఉపయోగించుకునేందుకు వీలు కల్పిస్తుందని ప్రతినిధులు తెలిపారు. ఇది రెండు సంస్థల అధ్యాపకులు మరియు విద్యార్థులతో ఆవిష్కరణ మరియు శ్రేష్ఠత యొక్క సంస్కృతిని కూడా ప్రోత్సహిస్తుందన్నారు.

## ఆదివాసీలకు ఆరోగ్యశ్రీ, జనన ధృవీకరణ పత్రాలు అందించాలి

### - రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు పడిత్యాశంకర్‌నాయక్

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీలంతా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందడానికి ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలని రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు పడిత్యా శంకర్‌నాయక్ విజ్ఞప్తి చేసారు. ఆ మేరకు ఆయన బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి విజ్ఞాపన పత్రం అందజేసారు. గిరిజనులకు ప్రభుత్వం సీఎం జగన్ నేతృత్వంలో వాటిని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గిరిజన శివారు ప్రాంతాల వారికి ఆధార్,జనన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం లేదన్నారు. అధికారులే ప్రత్యేక కార్యచరణ చేపట్టి ఆధార్‌కార్డుతో సహా వారికి పలు సదుపాయాలు అందుబాటులోకి తేవాలన్నారు.

# పార్లమెంట్‌లో కులగణనపై నోరు విప్పని ప్రతిపక్షాలు

## ఓట్లతో విజయం సాధించినా.. కుల గణనకు ముందుకు రారు

### బిసి సంక్షేమ సంఘం రాష్ట అధ్యక్షుడు కేశన శంకర్రావు



**మంగళగిరి,డిసెంబర్ 7,ప్రభాతవార్త :** పార్లమెంట్ లోపల కుల గణనపై ప్రతిపక్ష పార్టీలు నోరు విప్పరు ఎందుకని బిసిసంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు విమర్శించారు.గురువారం మంగళగిరి పట్టణంలోని బిసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు మాట్లాడారు.అసమానతలు తొలగి సామాజిక న్యాయం జరగాలంటే ఓబిసి కుల గణన తప్పనిసరిగా చేయాలన్నారు,దీనికి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించినప్పటికి ప్రధాని నరేంద్రమోడీ కుల గణనపై మాట్లాడడం లేదని ప్రశ్నించారు.సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు కుమ్మరి క్రాంతికుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలైన కుల గణన చేపట్టాలని లేనిచో 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

**--బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ మాట్లాడుతూ...**

కల్లబొల్లి మాటలతో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని,బిసీల అభ్యున్నతి కోసం ఉన్న అవకాశాలను ప్రయోజనాలను దారుణంగా దెబ్బతీస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు.పదేళ్ళుగా అధికారంలో ఉన్న బిసి ప్రధానిగా నరేంద్రమోడీ ఉండి కూడా,బిసీలకు మేలు చేయలేకపోయారని ఆందోళన వ్యక్తంచేశారు.2018లో భాజపా ప్రభుత్వం కుల గణనకు తాము అనుకూలమంటూ చేసిన ప్రకటన నేటికి అమలుకు నోచుకోకపోవడం కేంద్ర ప్రభుత్వానికి కులగణనపై ఉన్న చిత్తశుద్ధి ఏంటో స్పష్టమైందన్నారు.

**--బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వర మాట్లాడుతూ..కేంద్రంలో బిజెపి.రాష్ట్రంలోని** వైసీపీ ప్రభుత్వం బిసి ఓట్లు దండుకొని పబ్బం గడుపుకోవడానికి చూస్తున్నాయని విమర్శించారు.ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్ లోపల కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో బిసీలు ఓట్లతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో సాంస్కృతిక కార్యదర్శి ముప్పన వెంకటేశ్వరరావు,గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్,మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాసరావు,యువజన అధ్యక్షులు ఆలా శివాజీ,పట్టణ అధ్యక్షులు మంద్రు సత్యనారాయణ,మహిళా నాయకులు గొడ్డెలగల జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రూ. 216.05 కోట్లతో దుర్గమ్మ ఆలయాభివృద్ధి పనులు

## పనులు ప్రారంభానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 7, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయాభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. రు.216,05కోట్ల నిధులతో ఈ పనులు జరగనున్నాయి. మాస్టర్ ప్లాన్‌ను రూపొందించిన అధికారులు ఈ మేరకు పనులు చేపట్టనున్నారు. అమ్మవారి ఆలయంలో ప్రసాదాల పోటు, నూతన అన్నదాన భవనం, మల్టీలెవల్ కార్‌పార్కింగ్ వంటి అధునాతన నిర్మాణాలను పూర్తి చేయనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనానంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ మహమ్మద్ రుహుల్లా, మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, దేవదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ, దేవదాయ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ కరాకల వల్లవన్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, ఇతర ప్రజా ప్రతినిధులు, దేవదాయశాఖాధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వారు



అలరించిన కళాకారుల ప్రదర్శనలు

ప్రచురించిన శ్రీ కనకదుర్గా వైభవం ఉపాసనా విధానం (పరిశోధనాత్మక గ్రంథం)ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. గ్రంథ రచయిత ఎస్ ఎల్ సీతారామాంజనేయ శర్మ కు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

సిఎం శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. కేరళ సంప్రదాయ డ్రమ్స్, తెలంగాణ కొత్తగూడెం గిరిజనుల కొమ్ముకోయ నృత్యం, తూర్పుగోదావరి మరియు విజయనగరం జిల్లాల గరగ నృత్యం, భద్రాచలం కళాకారుల ఒగ్గుడోలు, గిరిజన గుప్పాడి (నెమలి నృత్యం), కోలాటాలు, కూచిపూడి నృత్యబృందాలు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. దుర్గమ్మ ఆలయంలో పవిత్ర కార్తీకమాసంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్థిస్తూ వేదోక ంగా సహస్ర లింగార్చనను గురువారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

# పంట ఆస్తినష్టాల గణన వేగవంతం చేయాలి

## - కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాను ప్రభావం తగ్గిన నేపథ్యంలో జిల్లాలో సహాయక చర్యలు, పంట, ఆస్తిని నష్టాల గణన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో తుఫాను అనంతర పరిణామాలపై తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. తుఫాను కారణంగా వ్యవసాయ, ఉద్యాన పంటలు, పశుసంవర్థకశాఖ, పౌల్ట్రీ, మత్స్యరంగాలు, రోడ్లు భవనాలు, విద్యుత్ సరఫరా,ఇరిగేషన్, డ్రైయిన్ల తదితర వ్యవస్థలకు జరిగిన నష్టం అంచనాలు, తాత్కాలిక, శాశ్వత పునరుద్దరణకు ప్రతిపాదలనపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి అమరావతి నుంచి తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జేసీ ఇలక్కియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక అంచనా ప్రకారం జిల్లాలో తుఫాను కారణంగా 12వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరి పంటలు నేలకొరిగాయని, 7వేల హెక్టార్లలో పంటలు ముంపులోనయ్యాయని కలెక్టర్ సిఎస్‌కు వివరించారు. 726 హెక్టార్లలో ఉద్యాన పంటలు ప్రభావితమయ్యాయని, ఇందులో 309 హెక్టార్లలో కూరగాయ పంటలు, 225 హెక్టార్లలో అరటి తోటలు దెబ్బతిన్నాయని తెలిపారు. కాకినాడ డివిజన్లో 102, పెద్దాపురం డివిజన్లో 170, వెరసి జిల్లాలో 272 ఇళ్ళకు నష్టం వాటిల్లిందని తెలిపారు. తుఫాను భారీ వర్షాల కారణంగా జిల్లాలో వాగులు, డ్రెయిన్లు పొంగి ప్రవహిస్తున్నాయని, ఉధృతి తగ్గిన వెంటనే ఈనెల 11 నుండి నష్టాల ఎన్యూమరేషన్ నిర్వహించి సమగ్ర నివేదిక సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు.

# ప్రతి ఒక్కరికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య

## - మన విశ్వవిద్యాలయాలకు జాతీయ స్థాయి ర్యాంకులు రావాలి : సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు చదువులు పూర్తయిన వెంటనే అందుబాటులో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.ఏపీలో ఉపాధి అవకాశాల కల్పన దిశలో ఇంజినీరింగ్,మెడికల్ గ్రాడ్యుయేషన్లతో సహా డిగ్రీ కోర్సులను తీర్చిదిద్దుతుంది.డిగ్రీ స్థాయిలో ఉపాధి అవకాశాలు లభ్యతకు అనుగుణంగా కోర్సులను తీర్చిదిద్దారు.ఈ క్రమంలో ఆయా కోర్సుల నిర్వాహణ,ఉపాధి శిక్షణ తదితరంశాలపై సీఎం జగన్ అధికారులతో ఆయన తరచు ఇంట్రాక్ట్ అవుతున్నారు.జరుగుతున్న విద్యాసంవత్సరంలో అయిదు వైద్యకళాశాలల్లో తరగతులు ప్రారంభమయ్యాయి.వచ్చే విద్యాసంవత్సరం నుంచి మరో మూడు వైద్యకళాశాలలు ప్రారంభం కానున్నాయి.ప్రభుత్వ పాఠశాలలను డిజిటలైజేషన్ చేస్తూ ప్రాథమిక విద్యాస్థాయి నుంచే టోఫెల్ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు.ప్రభుత్వ విద్యను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దారు.కేవలం పేద విద్యార్థులకు అంతర్జాతీయ విద్యను,ఉపాధి అవకాశాలను కల్పించడం తమ లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది ఈ సందర్భంలో ఆయన అధికారులకు విద్యావ్యవస్థ,ఆరోగ్య వ్యవస్థ బాగుపడాలనే తపనతో రూ.వేల కోట్లతో ఖర్చు చేస్తున్నా విషయాన్ని ప్రస్తావిస్తున్నారు.రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీలు ఐఐటీల స్థాయిలో తీర్చిదిద్దాలన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్(ఎన్‌ఐఆర్ఎఫ్)లో విశ్వవిద్యాలయాలను ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్ళే దిశలో అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరించాలన్నారు.కాకినాడ,అనంతపురం రెండు జెఎన్టీయూ విశ్వవిద్యాలయాలు,ఆంధ్రా విశ్వవిద్యాలయలం, ఎస్వీ యూనివర్శిటీ.పద్మావతి మహిళా యూనివర్శిటీతో పాటు, ట్రిపుల్ ఐటీలను ఇప్పుడున్న పరిస్థితి నుంచి మెరుగైన పరిస్థితుల్లోకి తీసుకునివెళ్ళడంపై కార్యాచరణ రూపొందించాలన్నారు.ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి ఎన్ని నిధులు అవసరమో చెప్పాలన్నారు.కడపలో రానున్న ఆర్కిటెక్ విశ్వవిద్యాలయంపైన కుడా ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.ఎన్‌ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 19వ స్థానంలోను,ఎస్వీ విశ్వవిద్యాలయం 38వ స్థానంలో ఉన్నాయన్నారు. ఇంజినీరింగ్,వైద్యం,యాజమాన్య నిర్వాహణం,వాణిజ్యాభివృద్ధి వంటి ఉన్నత కోర్సులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోంది.ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేరీతిలో అంతర్జాతీయ స్థాయి కోర్సులను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. ఇందుకు అనుగుణంగా నూతన సంస్కరణలకు ఏపీ ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది.



త్రిపుల్‌ఐటీలు, పాలిటెక్నిక్, ఐటిఐ సాంకేతిక విద్యావ్యవస్థలో ప్రభుత్వం పాఠ్యంశాల దగ్గర నుంచి బోధనా విధానాల్లో మార్పులు తీసుకుని వస్తోంది. కళాశాల, విశ్వవిద్యాలయాల చదువులు పూర్తి కాగానే ఉపాధి,ఉద్యోగాలు లభించే దిశలో చర్యలను చేపట్టింది.రాబోయే విద్యాసంవత్సరం నుంచి నూతన మార్పులు ఉన్నత విద్యావ్యవస్థలో అందుబాటులోకి రానున్నాయి.రాబోయే రెండేళ్ళలో వీటి ర్యాంకులను అనుహ్యాంగా వృద్ధి చేయాలన్నారు. అందుకు అనుగుణంగా కార్యచరణ చేపట్టాలన్నారు.ఎన్‌ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఉత్తమస్థానాల్లో ఉన్న విశ్వవిద్యాలయాల్లో పద్ధతులను అధ్యయనం చేయాలన్నారు.మౌలిక సదుపాయాలు,బోధనా పద్ధతు,బోధనా సిబ్బంది తదితర అంశాల్లో తీసుకోవాల్సిన పద్ధతులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిభ ఉన్నవారినే యూనివర్శిటీల్లో బోధనా సిబ్బందిగా నియమించాలన్నారు.ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.రిక్రూట్‌మెంట్ కోసం పటిష్టమైన పద్ధతులను రూపొందించాలన్నారు. విదేశాల్లోని అత్యుత్తమ యూనివర్శిటీల పద్ధతులను,విధానాలను కుడా అధ్యయనం చేసి వాటిని మన యూనివర్శిటీల్లోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేయాలన్నారు.వారి పాఠ్య ప్రణాళికలను ఎక్కడ అనుసంధానం చేసుకోవడంపైనా దృష్టిని కేంద్రీకరించాలన్నారు. బోధనతో పాటు,కోర్సులకు సంబంధించి విదేశీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో 22,946మంది విద్యార్థులున్నారన్నారు. శ్రీకాకుళం, ఒంగోలులో ట్రిపుల్ ఐటీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.గత ప్రభుత్వ హయంలో త్రీపుల్ ఐటీలకు సంబంధించి రూ.180 కోట్లుకు పైగా నిధులను మళ్ళించారు.మళ్ళీ ట్రిపుల్ ఐటీలు మెరుగుపడాలన్నారు.ఇప్పుడున్న మౌలిక సదుపాయాలను మరింత మెరుగు పర్చాలన్నారు.దీని కోసం ప్రత్యేకంగా ఒక కార్యచరణ అవసరమన్నారు.ట్రిపుల్ ఐటీల్లో మంచి బిజినెస్ కోర్సులను ప్రవేశపెట్టడంపై దృష్టి పెట్టాలన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మిచాంగ్ తుఫానుతో చేతికొచ్చిన పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, తడిచిన, రంగుమారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయటం జరుగుతుందని, నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలంలోని ముచ్చింతాల, అనిగండ్లపాడు, గుమ్మడిదుర్రు గ్రామాలలో గురువారం పర్యటించిన విప్ ఉదయభాను తుపానుతో దెబ్బతిన్న వరి పొలాలను, తడిచి ముద్దయిన ధాన్యం రాశులను పరశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం తరపున వారికి భరోసా ఇచ్చారు. వర్షపు నీరు తగ్గిన వెంటనే వ్యవసాయశాఖ అధికారులు పంట నష్టాలను అంచనా వేస్తారన్నారు. అదే చంద్రబాబు పాలనలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు చాలా ఉన్నాయన్నారు. నేడు జగనన్న ప్రభుత్వంలో అలాంటి సంఘటనలు ఎక్కడా జరుగటంలేదన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పంట నష్టపోతే అదే సీజన్లో నష్టపరిహారం అందించటం జరిగిందన్నారు.

## ఎపిలో తగ్గుముఖం పట్టిన మిచౌంగ్ తుపాను

**విజయవాడ,డిసెంబర ు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మీచౌంగ్ తుఫాను ప్రభావం తగ్గింది.తుఫాను తీరం దాటి బలహీనపడినప్పటికి గురువారం కుడా పలు జిల్లాలో సాధారణ వర్షాలు కురిసాయి.ఒకటి రెండు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి.అనుహ్యాంగా తుఫాను అన్ని పంటల రైతులను నట్టేట ముంచింది. ధాన్యం లక్షల టన్నుల్లో దెబ్బతింది.

ఈ దెబ్బతిన్న పంటను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-530 013.
e-Tender Notice
The APEPDCL invites e-Tenders from the registered vendors for Manufacturing and supply of 9.1 M/280 Kg and 11.0M/365Kg WL PSCC Poles to Srikakulam and Vizianagaram Circles & Supply of AB Switches, 12V, 100 Ah Batteries through ap e-Procurement. Further details can be viewed in www.apeprocurement.gov.in Contact Phone No: 0891-2582107, 2582302,303. Email: cgm_pmm@apeasternpower.com
Advt-76 Chief General Manager/P&MM,

# రైతుల వద్ద తడిసిన ధాన్యాన్ని తక్షణం కొనుగోలు చేయాలి

## :బీజేపీ జాతీయకార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు

**కాకినాడ రూరల్, కరపడిసెంబర్ 7:**

మించౌంగ్ తూఫాను ప్రభావితం కారణంగా ప్రతి రైతు వద్ద తడిసిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాలు నిర్ణయించిన తేమ శాతం ప్రకారం మిల్లర్లు తక్షణం కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు డిమాండ్ చేశారు. గురువారం ఉదయం రూరల్ నియోజకవర్గం లోని యండమూరు గ్రామంలో తూఫాను ప్రభావిత ప్రాంతాలను జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్, బిజెపి నేతలతో కలిసి సందర్శించారు.రైతులను మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, ప్రభుత్వంలోని కొందరు పెద్దలు కలిసి వారికి అన్యాయం చేస్తున్నారని సోము వీర్రాజు అన్నారు. సుమారు నాలుగు వందల ఎకరాల పంట భూమి ముంపుకు గురి అవుతూ ఉంటుందని, ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ వంటి సురక్షిత ప్రాంతాలకు తరలించి భద్రపరచడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ నివేదికను బట్టి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. రైతు కొనుగోలు కేంద్రం వద్ద అక్కడ అవసరమైన బరకాలు, సంచులు రైతు ధాన్యాన్ని రక్షించే ఏర్పాట్లు ఏమీ లేవని దీనిపై తాను ప్రశ్నించగా జిల్లా కలెక్టర్కు తెలియజేశామని చెప్పి వారు తప్పించుకుంటున్నారన్నారు. మొత్తంగా రైతును మిల్లర్లతో పాటు పౌరసరఫరాల అధికారులు, ప్రభుత్వ పెద్దలు కలిసి దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫానుల నుండి ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 1500 కోట్లు నిధులను కేటాయించిందని తద్వారా ముందుగా వాటిని ఖర్చు చేసి మిగిలిన పరిహారం కోసం కేంద్రాన్ని అడగాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించారు. నష్టపోయిన రైతుకు కేంద్రం కేటాయించిన నిధులను చెక్కులు ద్వారా అందించి వారికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వద్ద తుఫాను అంచనాన్ని ఎదుర్కొనేందుకు, నష్టం అంచనాన్ని తెలుసుకొనేందుకు, రైతు రక్షణకు సంబంధించి బ్లూ ప్రింట్ సిద్ధంగా ఉంచాలని సోము వీర్రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేధావి విభాగం ముత్తా నవీన్, కాకినాడ రూరల్ కన్వీనర్ పితాని లీలా , జిల్లా ప్రధాన కార్యదర్శి రంబాల వెంకటేశ్వరరావు, ట్రెజరర్ చో డిశెట్టి రమేష్ బాబు, జిల్లా మీడియా కోఆర్డినేటర్ తుమ్మలపల్లి నాని, బీజేపీ నాయకులు తుమ్మల పద్మజ, యెనిమిరెడ్డి మాలకొండయ్య, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, దువ్వూరి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వనువులమ్మ అమ్మవారి పంట జాతర..

**అంబాజీపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త..**

మండలంలోని చిరతపూడి గ్రామదేవత శ్రీ వనువులమ్మ అమ్మవారి పంట జాతరనుగురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. అమ్మవారి పూజగటాలతో గ్రామ వీధుల్లో ఊరేగుతూవివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామస్థులు నిర్వహించారు. అమ్మవారి పంట జాతరనునిర్వహించడం వలన పంటలు బాగా పండుతాయని గ్రామస్తులు నమ్మకం.వేకువజాము నుండి అమ్మవారికి ముడుపులు, ముక్కుబడులు, చలివిడి పానకాలుచెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతీ ఏటా అమ్మవారి జాతరనునిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ,గ్రామస్తులు తెలిపారు.



# తడిసిన వరి మొలకెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

**అంబాజీపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త..**

తుఫాన్ ప్రభావంతో మూడు రోజులపాటు కురిసిన భారీ వర్షాలకు నేలకొరిగి నీటి పాలైన వరి మొలకెత్తకుండాముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త పి.బి.ప్రదీప్, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ ఎ.రాజశేఖర్ లు సూచించారు. మండలంలోని పుల్లేటికుర్రు, గంగలకుర్రు గ్రామాల్లోనీట మునిగిన వరి చేలను ఏఓ సీహెచ్.డి.విజయ్ కుమార్ అధ్వర్యంలో గురువారంపరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యంను కల్లాలలోరెండు మూడు రోజులు ఎండ బెట్టే అవకాశం లేకపోతే సస్యరక్షణ చర్యలుతీసుకోవాలని రైతులకు వివరించారు. తడిచిన ధాన్యం గింజలు మొలకెత్తడమేకాకుండా రంగు మారే అవకాశం ఉందని, వీటిని నివారించేందుకు ఒక క్వింటాళ్లుధాన్యానికి ఒక కిలో ఉప్పును 20 కిలోల పొడి ఊక లేదా 4 కిలోల వరి గడ్డితో గానికలిపి పొగపెట్టాలన్నారు. దీనివలన గింజ మొలకెత్తడం అరికట్టవచ్చున్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ జల్లి బాలరాజు, సొసైటీ అధ్యక్షుడు నందుల ఆదినారాయణ,రైతులు పితాని శ్రీనివాసరావు, గంటి సత్యనారాయణ, బట్టు సత్యనారాయణ,నాగాబత్తుల బూరుగులు, పలివెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 195 మంది పోషక లోపం పిల్లల గుర్తింపు

## సిడిపిఓ పద్మావతి

**శంఖవరం డిసెంబర్ 7 ప్రభాత వార్త**

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని గ్రామాల్లో గల అంగన్వాడి కేంద్రాల పరిధిలో 195 మంది పిల్లలు పోషకాల లోపం ఎదుర్కొంటున్నట్లు గుర్తించినట్లు సిడిపిఓ పద్మావతి తెలిపారు. శంఖవరం మండలంలోని మండపం గ్రామంలోగల 3వ నెంబర్ అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ పద్మావతి అధ్యక్షతన గురువారం నిర్వహించిన పోషకాహార కిట్ల పంపిణీ కార్యక్రమానికి సర్పంచ్ కూనిశెట్టి మాణిక్యం ముఖ్య అతిథిగా హాజరై కిట్లను పిల్లల తల్లితండ్రులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలోని పోషక లోపం గల పిల్లలకు సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పోరేషన్ ఇండియా లిమిటెడ్ వారు పోషకాహార కిట్లను అందిస్తున్నారన్నారు. వీటిలో శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గుర్తించిన 195 మంది పిల్లలకు పోషకాహారం కిట్లను పంపిణీ చేస్తామన్నారు. మండపం గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాల పరిధిలో 22 మంది పోషక లోపం గల పిల్లలు ఉన్నారని, ఒక్కొక్కరికీ 200 గ్రాముల ఆవు నెయ్యి, 20 మిల్లెట్ చిక్కీలు గల కిట్లను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్లు బివి రజనీ, అరుణశ్రీ, అంగన్వాడి కార్యకర్త మేరీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# తుఫాన్ బాధిత రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి మరోతి శివ గణేష్

**గోకవరం డిసెంబర్ 7ప్రభాత వార్త**

గోకవరం మండలంలో వివిధ గ్రామాల్లో తుఫాన్ వల్ల దెబ్బతిన్న వరి పంట పొలాలను జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ సందర్శించారు. వరి రైతుల దీన పరిస్థితిని స్వయంగా వీక్షించారు.ఈ సందర్భంగా మండలంలో ఉన్నా తంటి కొండ గ్రామంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రైతులను మరోతి శివ గణేష్ వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు తుఫాను వల్ల దెబ్బతిన్న ప్రతి ఎకరం భూమికి 30 వేల రూపాయలు తక్షణ ప్రభుత్వం సహాయం అందించాలని, తడిచిన మొలకలు మొలిచిన ప్రతి ధాన్యపు గింజను ఏ విధమైన షరతులు విధించకుండా గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని, ప్రతి ధాన్యపు బస్తాకు ఎం ఎస్ పి గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ అందించాలని, తుఫాన్ ప్రభావిత మొత్తం ప్రాంతంలో క్రాఫ్ లోన్లు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ని కలిసి ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్న తీరును ఆరా తీశారు. ఐదు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గోకవరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల రత్నాజీరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ కొండా శ్రీను, జగ్గంపేట నియోజకవర్గం బ్లాక్ టు అధ్యక్షులు బొల్లం బాపిరాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కన్వీనర్ కోలపర్తి వీర వెంకటరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బధి రెడ్డి ప్రాసద్ ,జగ్గంపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటేజయ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# పరిహారం పై తక్షణమే ప్రకటన చేయాలి

## - పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ జవహర్.

**సీతానగరం డిసెంబర్ 7 ప్రభాతవార్త.**

మిచౌంగ్ తుఫాన్ దాటికి పంట నష్టపోయిన రైతాంగానికి పరిహారంపై తక్షణమే ప్రకటన చేయాలని తెలుగుదేశం పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్షులు కేజీ జవహర్ డిమాండ్ చేశారు మండలంలో రఘుదేవపురం పరిధిలో నీట మునిగిన పొగాకు తదితర పంటలను నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జవహర్ మాట్లాడుతూ తుఫాన్ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులకు అవసరమైన సామాగ్రి అందించలేకపోయినా సందర్భంలో రైతాంగం పెద్ద ఎత్తున నష్టపోయిందని దీనికి కారణం ప్రభుత్వమే కాబట్టి తక్షణమే పరిహారం ప్రకటించాలని తడిసిన రంగు మారిన ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయాలని పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన పంటకు పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ తుఫాను వల్ల దెబ్బతిన్న వరి పైరుకు సంబంధించి హెక్టార్కు 30 వేల రూపాయలు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని మొక్కజొన్న అపరాలు తదితర పంటలకు 15 వేల రూపాయలు అందించాలని చనిపోయిన గొర్రెలు ఇతర పశువుల తోపాటు కూలిపోయిన ఇల్లు ఇతర నిర్మాణాలకు ఆర్థిక సహాయం తక్షణమే అందించి ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వలవల రాజా తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతను ఆదుకోవడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం..

## రైతుల సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లిన టిడిపి నాయకులు..

**అంబాజీపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త..**

ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి నీటిపాలు కావడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్న రైతన్నను ఆదుకోవడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని టిడిపి నాయకులు ఆరోపించారు.మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మూడు రోజులు పాటు కురిసిన వర్షానికి నీట మునిగిన వరి మొలకలెత్తుతున్నా పంట నష్టాన్ని అంచనావేసే అధికారులు కనుచూపు మేరలో కనిపించడంలేదన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలోకి వెళ్లి నష్టపోయిన వరి, ఉద్యాన పంటల వివరాలను నమోదు చేయాలని కోరారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తహసిల్దార్ టి.మంగతాయారు దృష్టికి తీసుకువెళ్లారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతులకు పంట నష్టాన్ని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు షేక్ సుభాన్, నియోజవర్గ టూమేన్ కమిటీ కన్వీనర్ గంటి హరీష్ మాధుర్, కో–కన్వీనర్ నామన రాంబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, మండల శాఖ అధ్యక్ష,కార్యదర్శులు దంతులూరి శ్రీను రాజు గూడాల ఫణి, మందపాటి కిరణ్ కుమార్, రవణం రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు,గంగుమళ్ళ వీరభద్రరావు, మంద రాజేష్ కొప్పినీడి ఈశ్వరరావు, గంధం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ఆదుకోవాలి...జనసేన

**అమలాపురం,డిసెంబర్7,ప్రభాతవార్త.**

మీచాంగ్ తుపాన్ వల్ల నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని అమలాపురం జనసేన నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు జనాసేన నాయకులు డిఎంఆర్ శేఖర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు కి మెమరాండం సమర్పించారు.ఎకరానికి 30వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలని, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.అంతకు ముందు వర్షాలకు దెబ్బతిన్న పంట చేలను పరిశీలించి రైతులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ నాగ సతీష్,ఇసుకపట్ల రఘుబాబు, లింగోలు పండు,అకుల సూర్యనారాయణ మూర్తి, కొప్పుల నాగ మానస, బట్టు పండు,చేట్ల మంగ తాయారు, కరీముల్ల బాబా, సాధనాల మురళి,పోలిశెట్టి మహేష్, నిమ్మకాయల సాయి,యాళ్ళ సురేష్,కొఠారి ఏసు, సుందరనీడి సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఆత్రేయపురం లో ఆడుదాం

## -ఆంద్రా క్రీడా కిట్లు పంపిణీ చేసిన ఎంపీపీ కుండ అన్నపూర్ణ.

**ఆత్రేయపురం, డిసెంబర్ 7( ప్రభాతవార్త )**



ఆత్రేయపురం మండల వివిధ గ్రామాల సచివాలయ సిబ్బందికి గురువారం మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ, అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి టోర్నమెంట్ కు కావలసిన క్రీడా సామాగ్రిని అందజేశారు. ఆమె అధ్యక్షతన ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ కార్యదర్శులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ కుండ అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం -ఆంధ్ర ఆటల పోటీలలో ఆసక్తి గల క్రీడాకారులు విధిగా పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నాతి బుజ్జి మాట్లాడుతూ ఇది మొట్టమొదటిగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడా కార్యక్రమమని, క్రీడల ద్వారా యువత ఆరోగ్యకరమైన జీవన శైలిని పెంపొందించుకోవచ్చని, ప్రతిభను చాటుకోవచ్చని అన్నారు. ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యము క్రీడాకారులలో ప్రతిభావంతుల్ని గుర్తించడం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీను రాజు, ఆప్కాస్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముదునూరి రామరాజు, ఈఓఆర్డి శ్రీనివాస్, మండల పరిషత్ ఏవో టీ. వి.సురేంద్ర రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బొబ్బర్లంక సల్లపూడి కుమారి, తూము చక్రధర కాశీ విశ్వనాథం, సర్పంచ్ లు గంటి విజయభారతి నాగేశ్వరరావు, గాదిరాజు రామకృష్ణంరాజు, జుజ్జువరపు శ్యామల హరిబాబు, గ్రామ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# తుఫాను బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## ఎమ్మెల్యే దొరబాబు

**యు.కొత్తపల్లి, డిసెంబరు 7 ప్రభాతవార్త :**

మిచాంగ్ తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం తరఫున ఆదుకోవడం జరుగుతుందని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మిచాంగ్ తుఫాను ప్రభావంతో మండలంలోని కొండవరంలో వీచిన సుడిగాలి కారణంగా ఇందిరా కాలనీలో పెంకుటిళ్ళ పైకప్పులు లేచిపోయిన బాధితులను గురువారం ఆయన పరామర్శించారు. ప్రభుత్వం తరఫున అందజేసిన 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. నష్టపోయిన వారి వివరాలను రెవెన్యూ శాఖ ద్వారా పూర్తిస్థాయిలో గుర్తించడం జరుగుతుందని, ఏ ఒక్కరూ ఆందోళన చెంద వద్దన్నారు. ఇల్లు దెబ్బతిన్న బాధితులకు రూ.10 వేలు ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాలకే జమ చేస్తుందన్నారు. ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం లోను మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పిటిసి గుబ్బల తులసి కుమార్, తహసిల్దార్ జి వి ఎస్ ప్రసాద్, మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, కొత్తపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు మారిశెట్టి సత్తిబాబు, మేడిశెట్టి శ్రీరాములు, ఎస్సీ ఎస్టీ డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బండి దావీదు, గాది గంగ బాబు, సానా నాగు, వేమగిరి నాని తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గొల్లపల్లి కి కృతజ్ఞతలు తెలిపిన మెట్టకూరు రైతులు

**యానం డిసెంబర్ 7, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం మెట్టకూరు, రామన్నకోడు మురికి కాలువ మూసుకుపోవడంతో రైతులు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కి మురికి కాలువ బాగు చేయించాలని ఐదు సంవత్సరాల నుండి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గొల్లపల్లి ప్రజా పనుల శాఖ అధికారులకు వెంటనే మురికి కాలువ బాగు చేయించాలని ఆదేశించారు. అధికారులు వెంటనే పనులు మొదలుపెట్టి మూసుకుపోయి ఉన్న మురికి కాలువను బాగు చేయడంతో మొన్న కురిసిన భారీ వర్షాలకు వరిచేలు పాడవకుండా నీరు మురుగు కాలవ ద్వారా బయటికి వెళ్లిపోయింది. సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కి మెట్టుకూరు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఉన్నతి-మహిళా శక్తి పథకం కింద ఆరుగురికి ఆటోలు పంపిణీ

## -జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా.

**కాకినాడ కలెక్టరేట్ డిసెంబర్ 7 (ప్రభాతవార్త):**

ఉన్నతి పథకం కింద స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఆదాయ ఉత్పత్తి కార్యకలాపాలలో భాగంగా ఆరుగురు మహిళలకు ఆటోలు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణంలోని బెనెట్ క్లబ్ వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా ఆరుగురు మహిళలకు ఆటోలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నతి-మహిళా శక్తి పథకంతో మహిళలకు ఆదాయ వనరులు కల్పించే ఉద్దేశంతో ఆటోలు అందజేయడం జరిగిందన్నారు. పెదపూడి, పెద్దాపురం, సామర్లకోట, కాకినాడ మండలాలకు చెందిన వివిధ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళలకు 90 శాతం ప్రభుత్వ వాటా, 10 శాతం లబ్ధిదారుని వాటా పద్ధతిలో మొత్తం రూ.18.60 లక్షల విలువైన ఆరు ఆటోలను డీఆర్డీఏ- సెర్ప్ ద్వారా పంపిణీ చేసామని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులు ఈ ఆటోలు నడపడం ద్వారా తమ ఆదాయ వనరులు పెంపొందించుకోవడంతోపాటు భవిష్యత్తులో లోన్ సొమ్ము చెల్లించగలుగుతారన్నారు. సాధారణంగా ఆటోలు నడిపే మహిళలు చాలా తక్కువగా ఉంటారని, మహిళా శక్తి పథకం కింద ఆసక్తి కలిగిన మహిళలకు ప్రత్యేకంగా డ్రైవింగ్ లో శిక్షణ ఇచ్చి, లైసెన్సులు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ ఆటోల ద్వారా లబ్ధిదారులు తమ కుటుంబాలకు ఆర్థిక సహకారం కల్పించుకోవాలని ఇంకా ఆసక్తి కలిగిన మహిళలు ఉంటే ఉన్నతి-మహిళా శక్తి పథకం కింద ఆటోలు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, డిపిఎంలు బి. వెంకటేశ్వరరావు, పి.అశోక్ భరత్, వివి.పద్మావతి, వివిఆర్.రాయ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ప్రతి రైతును ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది - ఎంపీపీ కర్రి లక్ష్మి

**రావులపాలెం, డిసెంబర్ 07 (ప్రభాతవార్త) :**

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి, ఇతర వాణిజ్య పంటలకు సంబంధించి ప్రతి రైతును ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలోని వైసీపీ ప్రభుత్వం ఆదుకుంటుందని రావులపాలెం ఎంపీపీ కర్రి లక్ష్మి వెంకట నాగదేవి అన్నారు. గురువారం రావులపాలెం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ కర్రి లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి నివేదికలు సమర్పించారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తమ గ్రామాల్లో సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తుఫాన్ కు దెబ్బతిన్న వరి, వాణిజ్య పంటలకు సంబంధించి అధికారులు వివరాలు నమోదు చేసి ప్రభుత్వానికి సమర్పిస్తారని, నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందుతుందని చెప్పారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం చేకూరుతాయని ఆ ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రూపొందించిందని చెప్పారు. ఈనెల 15వ తేదీ నుంచి గ్రామాల్లో ప్రారంభమయ్యే ఈ క్రీడా పోటీల్లో ఎక్కువ మంది పాల్గొనేలా సభ్యులు అవగాహన కలిగించాలని కోరారు. ఈ క్రీడా పోటీల కోసం క్రికెట్, వాలీబాల్ తదితర క్రీడా సామాగ్రి ప్రభుత్వం ద్వారా మంజూరు చేసారని,



త్వరలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి చేతుల మీదుగా సచివాలయాలకు అందజేస్తారన్నారు. ఈ సందర్భంగా మండలంలోని డ్వాక్రా సంఘాలకు బ్యాంకు లింకేజ్ ద్వారా రూ.87 కోట్లు, స్త్రీ నిధి ద్వారా రూ.10.70 కోట్ల మేర రుణాలు, ఒక మహిళకు ఉన్నతి పథకం ద్వారా రూ.3 లక్షలు ఆటో కొనుగోలుకు మంజూరు చేయడంలో కృషి చేసిన వెలుగు ఏపిఎం సువార్తను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, ఎంపీడీవో జి. రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ బండి మృత్యుంజయరావు, ఈవోపీఆర్డీ గంగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పన...

**1,644 పోలింగ్ కేంద్రాలు...**

**14,88,794 ఓటర్లు...**

**74,0749 పురుషులు...**

**7,48,023 మహిళలు...**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 7 (ప్రభాతవార్త)**

జిల్లాలో ఎటువంటి వివాదాలకు తావులేని విధంగా పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపకల్పనకు కృషి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య శాఖల కార్యదర్శి,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ -2024 జిల్లా పరిశీలకులు డాక్టర్ ఎన్ యువరాజ్ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ -2024 పై ఈ ఆర్ ఒ లు, పార్టీల ప్రతినిధులతో పరిశీలకులు డాక్టర్ ఎన్ యువరాజు సమీక్షించారు. ఈ సందర్భంగా పరిశీలకులు డాక్టర్ ఎన్ యువరాజ్ మాట్లాడుతూ ఓటరుగా నమోదు చేయడంతో పాటు రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియో గించుకోవడమే లక్ష్యంగా ఓటర్ల జాబితా సవరణ చేపట్టినట్లు చెప్పారు. చనిపోయిన ఓటర ను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నోటీసులు ఇస్తూ తొలగించాలని ఆయన స్పష్టం చేశారు .ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పుల సవరణకు సంబంధించి ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా కచ్చితత్వంతో నిర్వహించాలన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులకు సంబంధించి ఆయా గ్రామ ప%శీ%చాయితీలు, వార్డు సచివాలయల్లో నోటీసులను ప్రదర్శించాలని ఆయన సూచించారు. క్షేత్ర స్థాయిలో బిఎల్వోలు, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎటువంటి వివాదాలకు తావులేని విధంగా పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపకల్పనకు కృషి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సంక్షిప్త సవరణ-2024 రూపకల్పనపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 1,644, పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా 14,88,794 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 74,0749 మంది పురుషులు, 7,48,023 మంది స్త్రీలు, 22 మంది ఇతరులు ఉన్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఫాం 6, 7, 8 లకు సంంధించిన అందిన క్లైములు గడువులోగా పరిష్కరించమన్నారు. ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక ఓటు నమోదు. శిబిరాలను గత నెల నాలుగు, ఐదు తేదీల్లోను, ఈ నెల రెండు, మూడు తేదీలలో మూడు రకాల దరఖాస్తులను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టడంతో పాటు అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి,



జిల్లాకలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. ముసాయిదా ఓటరు జాబితాపై అందిన దరఖాస్తులను గడువు నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించి, 2024 జనవరి 5న ఓటర్ల తుది జాబితా ప్రకటన జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులను ఉద్దేశించి ఓటరు జాబితా పరిశీలకులు డాక్టర్ యువరాజ్ మాట్లాడుతూ ఎస్-ఎస్ ఆర్-2024 రూపకల్పనకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ఓటరు జాబితా సవరణ- 2024 చేపట్టమన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు చేపడతామన్నారు జిల్లాలో చేపట్టిన ఓటరుజాబితా రూపకల్పనకు సంబంధించి మార్పులు, చేర్పులు, తొలగింపు, అభ్యంతరాలు, పార%శీ% -6, 7, 8 దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి తీసుకున్న చర్యలపై ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో దోషరహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్ని విధాల సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు అసెంబ్లీ నియోజకవర్గాల ఈ ఆర్వో,లు (ఆర్డిఓలు) ఎం ముక్కంటి, ఎస్ సుధా సాగర్ , జి కేశవర్ధన రెడ్డి డిఆర్డిఏ పిడి వి శివ శంకర్ ప్రసాద్ జడ్పి సీఈవో ఏ రమణారెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులు షేక్ అబ్దుల్ ఖాదర్ (వైఎస్ఆర్ కాంగ్రెస్), డి రాజేష్ (భాజపా), అల్లాడి స్వామి నాయుడు (టీడీపీ), కామన ప్రభాకర రావు (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిచౌంగ్ తూఫాన్ వలన నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది.

**-రైతులు నుంచి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం.**

**-నష్టపోయిన రైతాంగానికి ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిటీ వచ్చే చర్యలు తీసుకుంటాం**

**-రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు**

**రాజమండ్రి బ్యూరో డిసెంబర్ 7 (ప్రభాతవార్త):**

రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా ప్రభుత్వం తరుపున అన్ని చర్యలు తీసుకోవడం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం పెరవల్లి మండలం పెరవల్లి,కానూరు ముసులుమర్రు, తీపర్రు గ్రామాల్లో మిచౌంగ్ తూఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వలన నేలవాలిన వరిపంటలను పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర రావు, నిడదవోలు శాసన సభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా ప్రభుత్వం తరుపున అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ధాన్యంలో తేమశాతం తేడాను పరిగణలోకి తీసుకొని రైతుకి, మిల్లర్లకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పారు. రైతులు పంపిన ధాన్యాన్ని మిల్లర్లు త్వరితగతిని అన్ లోడింగ్ అయ్యేలా చూడాలన్నారు. ఆఫ్లైన్ మరియు ఆన్లైన్ విధానంలో ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే మిల్లర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామన్నారు. నష్టపోకుండా వారి పంట నష్టపరిహారాన్ని లెక్కించి ఆ మేరకు ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ అందించే విధంగా ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలుస్తుందన్నారు. మిచౌంగ్ తుఫాను వలన వరితో పాటు ఉద్యాన పంటలకు సంబంధించి అరటి ఇతర పంటలకు దెబ్బతిన్న వాటిని అధికారి యంత్రాంగం గుర్తించి ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసు కుంటున్నారు. శాసన సభ్యులు జి.శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ రైతులకు అండగా ఈ ప్రభుత్వం ఉందని రైతాంగం ఎవరు అధైర్య పడవద్దని చెప్పారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి వారికి అండగా నిలవాలన్నారు. అన్ని రైతు



భరోసా కేంద్రాల వద్ద గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఏ ఒక్క రైతు నష్టపోకుండా ప్రతి గింజ కొని రైస్ మిల్లులకు తరలించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. నిన్న సాయంత్రం నుంచి కోసిన ధాన్యం మాత్రమే పొలాల్లో ఉన్నాయి, దాన్ని కూడా త్వరితగతిన తరలించి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రైతులు అధైర్య పడాల్సిన పనిలేదని ప్రభుత్వం వారికి తోడుగా ఉంటుందని రైతులకు ధైర్యం చెప్పారు. నియోజకవర్గంలో టోరంటో వంటి సుడిగాలుల వలన వరితోపాటు అరటి కూడా దెబ్బన్నదని, రైతులకు ఇన్సూరెన్స్ తో పాటు ఇన్పుట్ సబ్సిడీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్ మాధవరావు, సివిల్ సప్లైస్ డియం రాజు, పెరవలి మండల మండల వ్యవసాయశాఖ అధికారి, పెరవలి మండల ఎంపీపీ, స్టేట్ డైరెక్టర్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# డ్రైన్ లు,లాకులు,పరిశీలించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా.

**మామిడికుదురు.డిసెంబరు07 ప్రభాతవార్త.**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పంట కాలువలు మేజర్, మైనర్ ,రెవెన్యూ డ్రైన్లు లోని పూడిక, లాకులు వద్ద పేరుకు పోయిన తూడును, గుర్రపు డెక్కను తొలగించేందుకు శరవేగంగా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. గురువారం ఆయన విస్తృతంగా పర్యటించి మామిడికుదురు మండలంలో పలుచోట్ల డ్రైన్లు లాకులు వద్ద పేరుకుపోయిన కూడిక గుర్రపు డెక్కలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే ముంపు నీరు దిగువకు సవ్యంగా పారేలా చర్యలు గైకొన్నారు. స్థానిక మండల పరిధిలోని లూటుకుర్రు గ్రామంలో ఉన్న డ్రైన్ పూడిక తీత పనులను ఆయన పరిశీలించారు స్థానికంగా రెండు మిషన్లు కూడిక తీతను పనుల కొరకు నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముంపు బెడద శాశ్వతంగా నివారణ కొరకు డెల్టా ఆధునీకరణ పనులు త్వరలో ఆరంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తదనుగుణంగా జిల్లాలో శాశ్వతంగా ముంపు బెడదకు పరిష్కార మార్గం లభి స్తుందన్నారు. తుఫాను ముంపు వల్ల రంగు మారిన తేమ శాతం 17 కన్నా ఎక్కువగా ఉన్న ప్రభుత్వం ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని రైతులెవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి దశలోనూ రైతుకు అండగా నిలిచి భరోసాను కల్పిస్తో %శీ%దన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కశిరెడ్డి అంజిబాబు,బోనం బాబు,తహశీల్దార్ రియాజ్ హుస్సేన్,ఎంపీడీవో కె.వెంకటేశ్వ రరావు,రెవెన్యూ అధికారి అలీ,నగరం ఎస్.ఐ. సురేష్ తదితరులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

వార్త

మనిషి మనసులో మెరుస్తున్న లక్షణాలు అనేకం ఉన్నాయి. వాటిలో విచక్షణ కన్నా ఉపయోగకరమైంది మరొకటి లేదు.

-ఎడిసన్

# సూత్రధారులే మూలం!

ఎన్ని చట్టాలు చేసినా ఎంతమంది అధికారులను నియమించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్రచందనం తరలిపోతూనే ఉంది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసు నమోదు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకు వెనుకాడడంలేదు. అయినా ఇవేమీ ఈ స్మగ్లింగ్‌ను కనీసం నియంత్రించలేకపోతున్నాయి. అరుదైన ఎర్రచందనం వృక్షసంపదను కాపాడేందుకు ప్రత్యేక ట్రాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అవసరమైన హంగులన్నీ కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది కూడా రాత్రింబవళ్లు శక్తిమేరకు ఎర్రచందనాన్ని కాపాడేందుకు కృషి చేస్తూనే ఉన్నారు. ఏకంగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు ట్రాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏమాత్రం వెరవడం లేదు. అప్పుడప్పుడు తాత్కాలికంగా ఇది ఆగినట్లు కన్పించినా ఏదో ఒక దారిలో కళ్లుగప్పి తరలిపోతూనే ఉంది. ఇటీవల దాడుల్లో బయటపడుతున్న కోట్లాది రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలు పట్టుబడుతున్న స్మగ్లర్లు ఈ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి. గత నెలలో కూడా పెద్ద ఎత్తున ఎర్రచందనందుంగలు పట్టుబడ్డాయి. వాస్తవంగా చూస్తే స్మగ్లింగ్ అవుతున్న ఎర్రచందనం వృక్షసంపదలో పట్టుబడుతున్నది పదిశాతం కూడా ఉండకపోవచ్చునని అంచనాలు వెలువడుతున్నాయి. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అత్యంత విలువైన ఈ వృక్షసంపద ఏదో ఒకదారిలో కళ్లుగప్పి తరలిపోతూనే ఉంది. అయితే పొట్ట కూటికోసం నాలుగు కూలిడబ్బుల ఆశతో ఎర్రచందనం చెట్లను కూలగొట్టి రవాణాచేస్తున్న తమిళనాడుకు చెందిన కూలీలే పట్టుబడుతున్నారు తప్ప వారివెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగుచూడడం లేదు. కానీ ఆప్రాంతంలో ఎవరిని అడిగినా ఈ ఎర్రచందం స్మగ్లింగ్ వెనుకపాత్ర ఎవరికి ఉందో కథలుకథలుగా చెప్తున్నారు. అయినా ఆవైపు దృష్టి సారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా ఈ అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నాలుచేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. ఆంధ్రప్రదేశ్, కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశంజిల్లాల్లో మాత్రమే ఈ ఎర్రచందనం వృక్షాలు విస్తరించి ఉన్నాయి. వీటిని 1973లో అరుదైన వృక్షజాతుల జాబితా సైడ్స్ (కన్వెన్షన్‌ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఎన్‌డేంజర్డ్ స్పైసీస్)లోకి చేర్చారు. దీనివల్ల ఎర్రచందనం దుంగల ఎగుమతిపై నిషేధం అమలులోకివచ్చింది. కొన్ని ప్రాంతాల్లోనే పరిమితంగా ఉన్న ఈవృక్షాలను సంరక్షించేందుకు వెసులుబాటు కల్పించారు. వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి దేశంలో పెద్దగా గిరాకీ లేదు. మార్కెట్ కూడా లేదనిచెప్పాలి. కానీ చైనా, జపాన్ దేశాల్లో మాత్రం ఊహించనిరీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడంతో కోట్లాది రూపాయల ఆదాయం వస్తుండడంతోఎర్రచందనం దుంగలను స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్ర మార్గాల ద్వారా దేశసరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్తకొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు. అయితే వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు కూడా పొందుతున్నారు. చెన్నై, ముంబయి, కొచ్చిన్ తదితర రేవుల నుండి ఓడలమార్గం ద్వారా తరలిపోతున్నది. రోడ్డుమార్గాలను కూడా వదిలిపెట్టడం లేదు. అంచలంచెలుగా ఢిల్లీ, ఛండీగఢ్‌లోని గోదాముల్లోకి చేర్చి ఒక వ్యూహం ప్రకారం నేపాల్‌కు తరలిస్తున్నారు. అక్కడి నుండి చైనాకు రవాణా చేస్తున్నారు. అయితే ఈచెట్లు కేవలం శేషాచలం, ఎలుగొండల అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణాలు ఏవో ఇప్పటికీ మనశాస్త్రజ్ఞులు కనుగొనలేకపోతున్నారు. కొన్నివందల సంవత్సరాలుగాశాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నా తెలియడంలేదు. పదిహేడు వందల సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం మొక్కలనుదేశంలోని వివిధ ప్రాంతాలకేకాక తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పెంచేందుకు ప్రయత్నంచేశారు. పరీక్షలు జరిపారు. అక్కడ సత్ఫలితాలు ఇవ్వలేదు. చెట్లు పెరగలేదు. పెరిగినా అందులో కావాల్సిన నాణ్యత లభించడం లేదు. ఈ చెట్లకు ఇంతవిలువ ఎందుకు వస్తుంది? ఎందుకు ఉపయోగిస్తున్నారు? అన్నప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదని ప్రచారం జరిగినా ఆతర్వాత అది సరికాదని బయటపడింది. అణుఇంధనం తయారీలోనూ, శృంగారసామర్థ్యం పెంచే మందుల్లోనూ వీటిని వాడుతున్నారని ఊహాగానాలు వెలువడ్డాయి. జపాన్‌కానీ, చైనాకానీ వీటిని తాముఎందుకు కొంటున్నారో? ఎందుకు ఉపయోగిస్తున్నారో అనేది ఏమాత్రం బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అంతర్జాతీయ బయోడైవర్సిటీ సంస్థ అంచనాప్రకారం ఒక టన్ను ఎర్రచందనం ఏడెనిమిది కోట్ల రూపాయల వరకు ఉంటుందని చెప్తారు. అందుకే రాయలసీమలోని మాఫియా ముఠాలు, కొందరు ఫ్యాక్షన్ నేతలు ఇంకొందరు రాజకీయవాదులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. చట్టాల్లోని లొసుగులు కూడా స్మగ్లర్లపాలిట వరాలుగా మారుతున్నాయి. మరొకపక్క కేవలం ఎర్రచందనంఅక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రత్యేకంగా తిరుపతి కేంద్రంగా ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ విభాగం రకరకాల సమస్యలతో కుదేలవుతూ నామమాత్రంగా మిగిలిపోయింది. ప్రారంభం దశలో ఇచ్చిన ప్రాధాన్యత నేడు కన్పించడం లేదు. ఇప్పటికైనా పాలకులు అరుదైన ఈ వృక్షసంపదను సంరక్షించేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. ప్రధానంగా పాత్రధారులైన కూలీలతో కేసులను ముగించకుండా సూత్రధారులను వెలికితీసి శిక్షలు వేయించగలిగితే ఈ స్మగ్లింగ్ ఆగే అవకాశాలున్నాయి.

సర్వశక్తినీలో నిగూఢమై ఉంది,
నీవు ఏదైనా చేయగలవు,
అన్నీ చేయగలవు.



స్వామి వివేకానంద

పరిశుద్ధ హృదయం నుండి
వెలువడిన మాట ఎప్పటికీ
నిష్ఫలం కాదు.



గాంధీజీ

# తుఫాన్ నష్టానికి కారకులెవరు?

**మిచాంగ్ తుఫాన్‌సృష్టించిన బీభత్సాన్ని దృష్టిలో పెట్టుకుని పంట నష్టపోయిన రైతాంగానికి, గుర్తించిన నష్టం మేర పూర్తి నష్టపరిహారం ఇవ్వాలని, రెండవ పంటకు విత్తనాలు ఉచి తంగా ఇవ్వాలని, తడిసిన ధాన్యాన్ని ఎటువంటి ఆంక్షలు, నిబంధనలు పెట్టకుండా మద్దతు ధరఇచ్చి ప్రభుత్వ సంస్థలే కొనుగోలు చేయాలని, ఇళ్లుపడిపోయిన వారికి 50వేలు ఉచిత సహాయం అందించాలని, గ్రామీణ, పట్టణపేదలకు 10వేల ఆర్థికసహాయం, నెలరోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు ఇవ్వాలని రైతాంగం, గ్రామీణ, పట్టణ పేదలు సమైక్యంగా ఉద్యమించాలి.**

బొల్లిముంత సాంబశివరావు

మిచాంగ్ తుఫాన్ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలను అతలాకుతలం చేసింది. అనేక ప్రాంతాలు జలమయమైనాయి. లక్షలాది ఎకరాల్లో పంటనష్టం జరిగింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. ఇళ్లలోకి వర్షపు నీరుచేరింది. కొన్ని ప్రాంతాల్లో రాకపోకలు ఆగిపోయాయి. తుఫాన్‌ల వల్ల రెండు రాష్ట్రాల్లో తీవ్రమైన నష్టం జరిగింది. రెండు రాష్ట్రాలు ప్రతి సంవత్సరం తుఫాన్ తాకిడికి గురవుతున్నాయి. భారతదేశ తీరప్రాంతం, ప్రపంచంలోనే ఎక్కువగా తుఫాన్‌ల తాకిడి కలిగిన ప్రాంతంగా గుర్తింపు పొందింది. ప్రపంచంలో యేటా సంభవించే తుఫాన్లలో ఎనిమిది శాతం భారతదేశంలోనే సంభవిస్తున్నాయి. ఎక్కువగా అక్టోబరు, డిసెంబర్‌లలో వస్తున్నాయి. భారతదేశం మొత్తం వైశాల్యంలో ఎనిమిది శాతం ప్రాంతానికి తుఫాన్‌ల ముప్పు పొంచి ఉంది. విపత్తుల కారణంగా భారతదేశ జీడీపిలో రెండు నుంచి 2.5శాతం నష్టం జరుగుతున్నట్లు ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. ప్రపంచంలో అత్యంత విపత్తుల ముప్పు కలిగిన మొదటి పదిదేశాల్లో భారతదేశం ఒకటి. దేశంలో అనేక తీవ్ర తుఫాన్లు సంభవించాయి. 1970లో పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌లో వచ్చిన తుఫాన్‌ల తాకిడికి ఐదు లక్షల మంది మరణించారు. 1977 నవంబరులో వచ్చిన దివిసీమ ఉప్పెనలో 9,941 మంది మరణించారు. 34 లక్షల మందిపైగా నిరాశ్రయులైనారు. 33,35,000 ఎకరాల్లో పంటనష్టం జరిగింది. 1999ల సంభవించిన సూపర్‌సైక్లోన్లో 10వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఒడిశాలోనే ఆ తర్వాత వచ్చిన ఫైలిస్తుఫాన్ ఒక్క ఒడిశా రాష్ట్రంలోని 18 జిల్లాల్లో కోటి 33 లక్షల మందిపై ప్రభావం చూపింది. తుఫాన్ సృష్టించిన వరదల్లో రెండు లక్షలకుపైగా ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. 4,200 కోట్లు నష్టం సంభవించింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో 5.5 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించబడ్డారు. 2013 మే నుంచి సెప్టెంబర్ మధ్యలో తూర్పు తీరంలో ఐదుసార్లు తుఫాన్లు సంభవించాయి. అవి మహాసేన (1913మే), ఫైలిన్ (2013 అక్టోబరు) హెలెన్ (2013 నవంబరు) కెహార్ (2013 నవంబర్) మాది (2013 డిసెంబర్). 2019-2023 మధ్య కూడా అనేక తుఫాన్లు సంభవించాయి. 2021లో రెండు తుఫాన్లు సంభవించాయి. మొదటిది తాక్టే తుఫాన్, రెండవది తీవ్ర తుఫాన్, దీనివలన గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటకలలో ఆస్తినష్టంతోపాటు ప్రాణనష్టాన్ని కలిగించింది. 2022లో సంభవించిన అసిని తుఫాన్ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో తీవ్ర నష్టం సృష్టించింది. ఈ సంవత్సరంలోనే జావద్, తాక్టే, చిత్రంగ్, మాండేస్తు తుఫాన్లు సంభవించాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2014లో వచ్చిన సరిహద్దు తుఫాన్ విశాఖ, విజయనగరం జిల్లాల్లో బీభత్సం సృష్టించింది. ఈ తుఫాన్‌ల వలన కైలాస్గిరి కొండపూర్తిగా పాడైంది. వరిపంట నీట మునిగింది. విశాఖలో 18వేలు, విజయనగరంలో 20వేలు కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. బొప్పాయి, అరటితోటలు పడిపోయాయి. పరిశ్రమలకు వెయ్యి కోట్లు నష్టం జరిగింది. వేలాది ఇళ్లు కూలిపోయాయి. మంచినీటి కోసం ప్రజలు అల్లాడిపోయారు. తిత్లీ తుఫాన్ శ్రీకాకుళం జిల్లాను అతలాకుతలం చేసింది. ఇప్పుడు మిచాంగ్ తుఫాన్. దేశంలో, రాష్ట్రంలో తుఫాన్లు, వరదలు వలన సంభవిస్తున్న నష్టాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర విమర్శలు రావడంతో, తుఫాన్లను ఎదుర్కోవడానికి కొన్ని చర్యలు తీసుకుంది. 2009-10లో జాతీయ తుఫాను ముప్పు ఉపశమన ప్రాజెక్టు కేంద్రహోంమంత్రిత్వశాఖ ప్రారంభించి దాన్ని ఐదు సంవత్సరాలు కొనసాగిస్తానని ప్రకటించింది. సముద్ర తీరగ్రామాల్లో తుఫాన్ కల్వర్లు నిర్మించింది.



తీర ప్రాంతంలో పక్కా గృహాలు నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలద్వారా తన ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నది. ప్రజలను తనచుట్టు తిప్పుకుంది. సహాయ చర్యల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం, దేశంలోని అనేకరాష్ట్రాల్లో అనేక తుఫాన్లు సంభవించాయి. సంభవిస్తూనే ఉన్నాయి. ప్రతి తుఫాన్‌లోనూ వేలాది కోట్ల ఆస్తి నష్టం జరుగుతూనే ఉంది. రాష్ట్రాలు తుఫాన్ సహాయక చర్యల నిమిత్తం కేంద్రాన్ని సహాయం కోరుతూనే ఉంది. నష్ట అంచనాని కేంద్ర బృందాలు వస్తూనే ఉన్నాయి. నివేదికలు ఇస్తూనే ఉన్నాయి. కేంద్రం మాత్రం రాష్ట్రాలు కోరినదాంట్లో పావువంతు కూడా నిధులు ప్రకటించలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు తుఫాన్ సందర్భంగా కన్నీటి తుడుపుకు కూడా సరిపోని సహాయం చేసి చేతులు దులుపుకుంటున్నాయి. తుఫాన్‌బాధితులు పడరాని పాట్లుపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో హుదూద్ తుఫాన్‌వల్ల 10వేలకోట్లు నష్టం జరిగితే మోడీప్రభుత్వం వెయ్యి కోట్లు ప్రకటించి 630కోట్లు మాత్రమే ఇచ్చింది. తన ఖజానా నుండి డబ్బులు తీయకుండా కేంద్రం ఇచ్చిన నిధులతోనే చంద్రబాబు ప్రభుత్వం సరిపెట్టింది. తిత్లీ తుఫాన్ సహాయక చర్యలకు మోడీ ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయలేదు. 2021లో భారీ వర్షాల వలన వరదలకు సంబంధించి లక్షలాది ఎకరాల్లో పంటనష్టంతోపాటు వేలాది ఇళ్లు కూలిపోయాయి. వేలకోట్లలో నష్టం జరిగింది. సహాయక చర్యల కోసం కేంద్రం నిధుల కేటాయింపు నిరుత్సాహానికి గురి చేసింది. ఇప్పుడు జరిగిన మిచాంగ్ తుఫాన్‌వల్ల పంట నష్టం వేలకోట్లలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 600 కోట్ల తక్షణ సహాయం కోరింది. కేంద్రం నుంచి ఇంకా ఎటువంటిస్పందన రాలేదు. జగన్ ప్రభుత్వం కూలిపోయిన ఇండ్లకు తక్షణ సహాయం 10వేలు, పునరావాసం నుంచి వెళ్లేవారికి 2,500 రూపాయలతోపాటు 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు ఇస్తున్నట్లు ప్రకటించింది. పంటనష్ట అంచనాకు తక్షణమే చేపడతామని ప్రకటించింది. ఇది రైతాంగానికి ఏమాత్రం ఊరట కల్పించదు. రాష్ట్రాల్లో బలమైన తుఫాన్ హెచ్చరికల కేంద్రాలు ఉన్నాయని చెప్పుకుంటున్న దేశీయ పాలకులు తుఫాన్ల నష్టాలను ఎందుకు తగ్గించలేకపోతున్నారు. ప్రకృతి దయాదాక్షిణ్యాలకే ప్రజలను ఎందుకు వదిలిపెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి సంవత్సరం తుఫాన్లు, భారీ వర్షాల వలన పంటనష్టం, ఆస్తినష్టం జరుగుతూనే ఉంది. ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యంకానప్పటికీ నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చు. భారీ వర్షాలు, వరదల వలన వచ్చే నీటిని నదుల్లో నిల్వ చేసే విధంగా ప్రాజెక్టులు, రిజర్వాయర్లు నిర్మించడం, చెరువులకు మళ్లించడం వలన పంట, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చు. మడ అడవుల అభివృద్ధి చేయడం ద్వారా తుఫాన్‌ఉధృతి తగ్గి నష్టం తగ్గే అవకాశం ఉంది. ప్రభుత్వం మాత్రం అలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రాజెక్టులు శంకుస్థాపనలకు, అరకొర పనులకు మాత్రమే రాష్ట్రంలో ప్రాజెక్టులు పరిమితమైనాయి. అనేక గ్రామాల చెరువులు ఆక్రమణకు గురై వాటి రూపం కోల్పోయాయి. అనేక పెద్ద చెరువులు పూడికలతో నిండిపోయి ఉన్నాయి. వీటి ఆక్రమణకు బడాబాబులు కుట్ర పన్నుతున్నారు. పాలకులు ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే, చెరువులను కాపాడి ఉంటే తుఫాన్, వరద నష్టాలు చాలా వరకు తగ్గేవి. అందువలన తుఫాన్ల వలన సంభవించే భారీ నష్టాలకు పాలకులే కారణం. ప్రస్తుత మిచాంగ్ భారీ నష్టానికి కూడా రాష్ట్రప్రభుత్వాలే కారణం. మిచాంగ్ తుఫాన్ సృష్టించిన బీభత్సాన్ని దృష్టిలో పెట్టుకుని పంట నష్టపోయిన రైతాంగానికి, గుర్తించిన నష్టం మేర పూర్తి నష్టపరిహారం ఇవ్వాలని, రెండవ పంటకు విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని, తడిసిన ధాన్యాన్ని ఎటువంటి ఆంక్షలు, నిబంధనలు పెట్టకుండా మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వ సంస్థలే కొనుగోలు చేయాలని, ఇళ్లుపడిపోయిన వారికి 50వేలు ఉచితసహాయం అందించాలని, గ్రామీణ, పట్టణ పేదలకు 10వేల ఆర్థికసహాయం, నెల రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు ఇవ్వాలని రైతాంగం, గ్రామీణ, పట్టణ పేదలు సమైక్యంగా ఉద్యమించాలి.

# జనాభా కొరతలో రష్యా, ఉత్తరకొరియా

కనుమ ఎల్లారెడ్డి

రెండు అగ్ర దేశాలు జనాభా లేమితో కనిపిస్తున్నాయి. ఈదిశలో రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తమ దేశప్రజలకు ఎక్కువ మంది పిల్లలను కనాలని పిలుపు నిచ్చారు. గతంలో రష్యాలో మహిళలు ఎక్కువ మంది పిల్లలను కంటే ఓ బిరుదు ఇచ్చేది. ప్రస్తుతం ఉక్రెయిన్‌తో యుద్ధంలో తలమునకలుగా ఉన్న రష్యాలో జనాభా గణనీయంగా తగ్గిపోయిందని, దేశ జనాభా పెంచుకోవాలనే తలంపు రష్యాలో బలంగా కనిపిస్తోందని భోగట్టా. పిల్లలు ఉంటే దేశ రక్షణకు, భద్రతకు ముప్పు ఉండదు అని పుతిన్ అభిప్రాయంగా ఉంది. అదే అనుసరిస్తోంది ఉత్తర కొరియా. ఉత్తర కొరియాలో గత పది సంవత్సరాలుగా జనాభా రేటు తీవ్రంగా తగ్గిపోయిందని, పొరుగు దేశం దక్షిణ కొరియా చెబుతోంది. దీనికి స్పందించి ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ దేశం దృఢంగా ఉండాలంటే జనాలను పెంచడం ప్రతి మహిళ విధి అని చెప్పారు. ఆ దేశంలో గత ఆదివారం జరిగిన నేషనల్ మదర్స్ సమావేశంలో కిమ్ ప్రసంగిస్తు దేశం బలోపేతం కావాలి అంటే మహిళలు ఎక్కువ మంది పిల్లలను కంటే దేశ భద్రత పెరుగుతుందని, పిల్లల సంరక్షణ వారి విద్య, వారి సామర్థ్యం తల్లులతోనే సాధ్యం అవుతుందని ఉత్తర కొరియా వాంఛిస్తోంది. అయితే ఉత్తర కొరియా తమ దేశ జనాభా ఎంత ఉండేది తెలపడం లేదు. పిల్లలకు చదువు చెప్పించడం వారి ఆలనా, పాలనా అనేవి చాలా వ్యయ, ప్రయాసలతో కూడుకున్న వ్యవహారమని, ఉత్తర కొరియా దేశంలో అనేక



కుటుంబాలు ఒకరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనేందుకు సిద్ధంగా లేరని కొంత మంది వాదన. ఉత్తర కొరియా ఎక్కువగా కార్మికులపై ఆధారపడిందనేది సత్యం. ఆర్థిక వ్యవస్థ కూడా కాస్త దెబ్బతినింది. అందు నిమిత్తమే అది జనాభా పెరుగుదలపై ఎక్కువగా దృష్టిపెట్టలేదని తెలుస్తోంది. ఎప్పుడైతే దక్షిణ కొరియా, ఉత్తర కొరియాలో జననాల సంఖ్య తగ్గిపోయింది అని బహిర్గతం చేసిందో ఉత్తర కొరియా ఉలిక్కిపడి జనాభా పెంచాలి అని నిర్ణయం తీసుకుంది. ఈ రెండు దేశాల మధ్య అనేక అభిప్రాయ బేధాలు ఉన్నాయి. అందుకు ఉత్తరకొరియా స్పందించి మహిళలకు ఎక్కువ మంది పిల్లలను కనాలి అని పిలుపు నిచ్చింది. ఇప్పుడు జనాభా పెంచే దిశలో ఉత్తర కొరియా ఉంది. అయితే ఎక్కువ మందిని కంటే ఆయా కుటుంబాలకు ఏమి ప్రయోజనం ఉంటుందో కిమ్ చెప్పలేదు. కేవలం దేశం బలోపేతమే అన్న అంశం తీసుకున్నారు. రష్యా కూడా కేవలం ఎక్కువ మంది పిల్లలను కనండి అని మాత్రమే పిలుపు నిచ్చింది. ఇక్కడ రష్యా, ఉత్తరకొరియా దేశాలు ఎక్కువ మంది పిల్లలను కంటే ఆయా కుటుంబాలకు ఏ ప్రయోజనాలు ఉంటాయో తెలుపవలసి ఉంది. ఆ దేశాలు కుటుంబాలకుతగిన భరోసా ఇస్తేనే జనాభా పెరగడానికి అవకాశం ఉంటుంది. తద్వారా జనాభా లేమి కూడా ఆ దేశాలకు ఉండకపోవచ్చు. తగిన భరోసా ఇవ్వకపోతే ఎట్టి పరిస్థితుల్లోనూ జనాభా పెరగదు. మహిళలు కూడా పిల్లలను కనడానికి ఆసక్తి చూపరు. ఈ విషయం రెండు దేశాలు గ్రహిస్తే చాలు. పిల్లల చదువు, వారికి వికాసానికి తగిన వనరులు ఆ దేశాలు కల్పించాలి. అప్పుడే జనాభా పరిపుష్టిగా ఉంటుంది.

# ప్రజావాక్కు



## ఉపాధి హామీ కల్పించాలి

**ఉపాధిహామీ** కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇప్పుడు కేంద్రం ఆధీనంలోని ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్‌లో వ్యక్తిగత చేపల చెరువులను తీసుకునే సదుపాయం లేకుండా ఉంది. ఉపాధిహామీలో తీసుకురావాల్సిన మార్పుల గురించి నియమించిన ప్రొఫెసర్ అశోక్ పంకజ్ కమిటీ ఈ రకమైనమార్పులు సూచించాల్సిన అవసరంఉంది. అంతే కాదు ఉపాధిహామీని పూలసాగుకు కూడా విస్తరించాల్సిన అవసరంఉన్నది. ఈ రెండు సూచనలు తెలంగాణ మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ లాంటి ల్యాండ్ స్టేట్స్‌కి ఉపయోగకరంగా ఉండడంతోపాటు చేపల ఉత్పత్తి పెరిగి రాష్ట్ర జిడిపిలో మత్స్యరంగం వాటా పెరుగుతుంది. కాబట్టి ఆదిశగా చర్యలు తీసుకోవాలి.

-భారత్ అవినాష్, జనగామ

## బస్సుల సంఖ్యను పెంచాలి

**తెలంగాణ** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రతి డిపోకు కొత్త బస్సులను మంజూరు చేయాలి. ఇప్పటికీ చాలా బస్సుల కాలం చెల్లిపోయింది. పాతకాలం చెల్లిన బస్సులలో ప్రయాణం చేయాలంటే ప్రయాణికులకు ప్రాణంపైకి వస్తుంది. కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను ప్రవేశపెడితే ప్రయాణికులు సౌకర్యవంత ప్రయాణం చేస్తారు. అలాగే ప్రతి డిపోకు కొన్ని నూతన బస్సులను మంజూరు చేస్తే వివిధ పనులలో నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్లి వారు సకాలంలో తమ సొంత ఊరికి చేరుకుంటారు.

-అరుణసాగర్, జోగులాంబ గద్వాల

## చర్యలు తీసుకోవాలి

**సమాజంలో** అక్రమాలు, అవినీతి వంటి పనులు జరగకుండాచూడాల్సిన పోలీసుఅధికారులే అక్రమాలకు పాల్పడితే ఇక సమాజంలో ఉంటున్న ప్రజలు వారికి జరుగుతున్న అన్యాయాలను ఎవరితో చెప్పుకోవాలి. పోలీసు వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో అన్ని పోలీసు స్టేషన్‌లలో సరైన సదుపాయాలు కల్పించింది. కానీ పోలీసు అధికారులు మాత్రం విధి నిర్వహణలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. దీంతో సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదు.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## ఆహార సంక్షోభాన్ని నివారించాలి

రెండేళ్ల క్రితం వచ్చిన కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించింది. అయితే ఇటువంటివి వందేళ్లకోసారి అవకాశం ఉంటుంది. దీనికంటే భయంకరమైన ఆకలి దారిద్ర్యం పెరుగుతున్న జనాభా, తగ్గుతున్న వ్యవసాయం తదితర కారణాల్లో రోజురోజుకూ ఆహారపు కొరత పెరుగుతుంది. ప్రపంచంలో ఆకలితో ఉన్నవారిలో 60శాతంమంది మహిళలే ఉన్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 20 మిలియన్ల మంది పిల్లలు తక్కువ బరువుతో పుడుతున్నారు ఇందులో కూడా 96.5 శాతం మంది అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఉన్నారు. జనాభా 2050 నాటికి ప్రపంచ జనాభా 9.6బిలియన్లకు చేరుకుంటుందని అంచనా. ఈ పరిస్థితుల్లో ఆహార ఉత్పత్తిని పెంచడం అంటే తక్కువ ప్రాంతంలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పిత్తి చేసి కొంతలో కొంత ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చు.

-యం.ప్రదీప్, తిరువూరు

## ప్రశ్నార్థకంగా మహిళల భద్రత

**ఈమధ్యకాలంలో** కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధం గా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తుంటే కేంద్ర, రాష్ట్ర వ్యాప్తంగా మహిళల భద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమవుతుంది. ప్రతి ఒక్కరు మహిళలపై జరుగుతున్న అమానుష అత్యాచారాలు, లైంగిక దాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మానప్రాణాలకు రక్షణగా నిలవాలి.

-బి.మధు, నంద్యాలజిల్లా

## అతివేగం పనికిరాదు

**వాహనదారులు** అతివేగంగా డ్రైవింగ్ చేయడం వలన అనర్థాలు అనుకోని సంఘటనలు జరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా మైనర్ బాలురు రోడ్లపై విపరీతమైన వేగంతో వెళ్తున్నారు. నగరాలు, పట్టణాలతోపాటుగా పెద్దపెద్ద గ్రామాల్లో కూడా మండల కేంద్రాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. విద్య, వైద్య, వ్యాపారసంస్థలు, కార్యాలయాలు, దేవాలయాలప్రాంతాల్లో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.

-ఇ.వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా


**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సంచలన రాజకీయ కెరటం 'రేవంత్'

సుంకవల్లి సత్తిరాజు

అసాధ్యమనుకున్న కార్యం సుసాధ్యమైనది. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణా రాష్ట్రానికి శాశ్వత పాలకుడనే ప్రచారానికి ముగింపు జరిగింది. వద్దనుకున్న ప్రజలే ముద్దనుకుని, కాంగ్రెస్ దగ్గరకు చేరిన వైనం తెలంగాణ రాజకీయాల్లో సాకారమైంది. స్వతంత్ర తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పదేళ్ల సుదీర్ఘ రాజకీయ నిరీక్షణ ఫలించింది. మినీ సార్వత్రిక ఎన్నికలుగా భావించిన ఐదురాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అధికారాన్ని కోల్పోయి, దిగాలుపడ్డ కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు ఊపిరి పోశారు. ఎగ్జిట్‌పోల్ అంచనాలు తెలంగాణ కాంగ్రెస్‌కు అనుకూలంగా వచ్చినా, ఎక్కడో చిన్న అనుమానం ఆవహించింది. అయితే ఈ అనుమానం పటాపంచలై కాంగ్రెస్‌ను విజయం వరించింది. తెలంగాణ కాంగ్రెస్ విజయానికి కారణాలెన్నో ఉన్నాయి. రాహుల్‌గాంధీ జోడోయాత్ర తెలంగాణ జనవాహినిలో చైతన్యం నింపింది. రేవంత్‌రెడ్డి మనోధైర్యం, పట్టుదల నీరసించిన కాంగ్రెస్‌లో జవసత్వాలు కల్పించింది. కెసిఆర్ లాంటి ఉద్దండ రాజకీయ నాయకుడిని నిశ్చేష్ట పరిచింది. కల్వకుట్ల కుటుంబ పరివారాన్ని రాజకీయంగా కకావికలం చేసింది. వారి రాజకీయ చాకచక్యాన్ని, వ్యూహా లను, ముచ్చెమటలు పట్టించే మాటలను చేధించుకుని, ఆర్థిక, అంగబలాన్ని మొండి ధైర్యంతో ఎదుర్కొని రాజకీయ రణరంగంలో ధీరత్వం ప్రదర్శించి అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన రేవంత్‌లోని రాజ కీయ పటిమను రాజకీయాలకు అతీతంగా ప్రశంసించవలసిం దే. కెసిఆర్, కెటిఆర్, కవిత వంటి వాక్పటిమ గల బిఆర్ ఎస్ నాయకత్వంలో ఇన్నాళ్లు తెలంగాణ ఇతర పార్టీల ఉనికి ప్రశ్నార్థకమైంది. కెసిఆర్ రాజకీయ వ్యూహాలు ముందు తెలంగాణలోని ఇతర రాజకీయ పక్షాల పాత్ర కేవలం నామమాత్రంగా మారిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ రాజకీయ అరంగేట్రం నిస్తేజమై, నైరాశ్యంలో ఉన్న కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. చిన్న వయసు లోనే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని తెలంగాణ రాజకీయ రణక్షేత్రంలో విజయుడై, రాజకీయ విశ్లేషకులను అబ్బురపరిచారు. జీవితం నేర్పిన పాఠాలే రేవంత్ రాజకీయ ఎదుగు దలకు మూలకారణం. జెడ్‌పిటిసి సభ్యుడిగా, ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించడంతో పలుపార్టీలు రేవంత్‌లోని నాయకత్వ లక్షణాలను గుర్తించ డం జరిగింది. అదే ఆయన రాజకీయ ప్రస్థానంలో పెద్ద మలుపు. కె.చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని అప్పటి టిఆర్‌ఎస్‌లో చేరి తర్వాత రాజీనామా చేసి, తెలుగుదేశం పార్టీలోచేరి, రెండు సార్లు కొడంగల్ నియోజకవర్గం శాసన సభ్యుడిగా పనిచేసి,



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలుగుదేశం తెలంగాణ శాఖ వర్కింగ్ ప్రసిడెంట్‌గా పనిచేసి, తెలంగాణలో తెలుగుదేశం కనుమరుగుకావడంతో తన రాజకీయ జీవితాన్ని మలుపు తిప్పిన చంద్రబాబుని గౌరవిస్తూనే, మారిన పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరి, కొడంగల్ శాసన సభ్యుడిగా ఓటిమిపాలై, తర్వాత మల్కాజ్‌గిరి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించాడు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, తెలం గాణ పిసిసి అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించారు. తన పాదయాత్రతో ప్రజానీకంలోను, పార్టీ కార్యకర్తల్లోనూ ఉత్తేజం నింపాడు. పార్టీలోని అసంతృప్తనాయకులను, సీనియర్లను ఒప్పించి, మెప్పించి కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకురావడంలో కృతకృత్యుడై పార్టీని విజయ తీరాలవైపు నడిపించి, తెలంగాణ మూడవ శాసనసభలో ప్రవేశించడం, చిన్న వయసులోనే తెలంగాణ ముఖ్యమంత్రి కావడం విశేషం. ముప్పై, నలభై సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న నాయకులకు సాధ్యంకాని పని, కేవలం కాంగ్రెస్‌లో చేరిన ఆరు సంవత్సరాల వ్యవధిలో పిపిసి పగ్గాలు చేపట్టిన కేవలం రెండున్నర సంవత్సరాలకే తెలంగాణకు ముఖ్యమంత్రి కావడం రేవంత్‌రెడ్డి జీవితంలో సాధించిన ఘనవిజయంగా పేర్కొనవచ్చు. ఇటీవల జరిగిన కర్ణాటక, తెలంగాణ ఎన్నికల ఫలితాలు కొంతవరకు కాంగ్రెస్‌కు జవసత్వాలు కల్పించినా, ఇంకా పలురాష్ట్రాల్లో కాంగ్రెస్ బలోపేతం కావలసి ఉంది. కాంగ్రెస్‌ను ఐక్యంగా ముందుకు నడిపించడంలో యువనాయకత్వాన్ని ప్రోత్సహించాలి. కాంగ్రెస్‌లోని అతి స్వేచ్ఛ గ్రూపు రాజకీయాలకు పురిగొల్పడం ప్రమాదకరం. అలాగే పదేపదే ముఖ్యమంత్రులను మార్చే సంస్కృతికి కాంగ్రెస్ స్వస్తి చెప్పాలి. ప్రజా స్వామ్యంతోపాటు క్రమశిక్షణ కూడా ముఖ్యం. తెలంగాణలో 'వన్ మ్యాన్ షో'కు అనుమతించబోమని కాంగ్రెస్ అధిష్టా నం ప్రకటించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమైనప్ప టికీ, అది ముఖ్యమంత్రి స్వేచ్ఛను హరించే విధంగా ఉండ కూడదు. కాంగ్రెస్ తన పాతపద్ధతులకు స్వస్తి చెప్పాలి. బుజ్జగింపు ధోరణులను విడనాడాలి. గెలుపు గుర్రాలను గుర్తించాలి. అసంతృప్తి పేరుతో పదే పదే ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసే పద్ధతులను ప్రోత్సహిం చకూడదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా, తెలంగాణకు రెండవ ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టోను ఎంతవరకు అమలు చేస్తారో చూడాలి. ఆరు గ్యారెంటీల అమలు కత్తిమీద సాము లాంటిది. ఈ గ్యారంటీలు అమలు చేయడానికి ఐదు సంవత్సరాల కాలపరిమితికి గాను ఐదు లక్షల కోట్ల రూపాయలు అవసరం. ఇప్పటికే ఐదు లక్షల కోట్లకుపైగా అప్పులతో సతమతమవుతున్న రాష్ట్రానికి ఇంతపెద్ద మొత్తం ఆదాయం సమకూర్చడం సాధ్యమా? ఎన్నో ప్రశ్నలు, మరెన్నో సమస్యలు. నిరుద్యోగ తెలంగాణ యువతకు ఉద్యోగాల కల్పన అత్యంతావశ్యకం. నిధులు సమకూర్చుకోవడం మరోసవాల్. అప్పులతో నెట్టుకురావడం ఎల్లకాలం కుదరదు. ప్రజల మీద పన్నుల మోపితే ప్రజలు సహిస్తారా? ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల మధ్య ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి ఎంతవరకు సఫలీకృతుడు కాగలడో కాలమే నిర్ణయిస్తుంది.

## రేవంత్‌రెడ్డికి చంద్రబాబు అభినందన

**అమరావతి, డిసెంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ సిఎంగా గురువారం ప్రమాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజాసేవలో విజయవంతంగా కొనసాగాలని కోరుకుంటున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

===========

## రేవంత్‌కు శుభాకాంక్షలు తెలిపిన లోకేష్

**అమరావతి, డిసెంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ఆయన సిఎంగా పరిపాలన సాగిస్తారని పేర్కొన్నారు. ఉద్యమాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సిఎంగా రేవంత్‌రెడ్డి పాలన ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి పథంలో విజయవంతంగా సాగాలని కోరుకుంటున్నట్టు లోకేష్ పేర్కొన్నారు.

======================================

## ఎన్నో పోరాటాలు చేసి సిఎం స్థాయికి ఎదిగిన రేవంత్: అచ్చెన్నాయుడు

**అమరావతి, డిసెంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు అంటూ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటన చేశారు. మిత్రుడు రేవంత్‌రెడ్డి రాజకీయంగా ఎన్నో ఒత్తిళ్లు ఎదుర్కొన్నారని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సిఎం స్థాయికి ఎదిగారని అన్నారు. ఆయన తన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షిస్తున్నానని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

=================================

## తెలంగాణ సిఎం రేవంత్‌కు 'కంభంపాటి' అభినందన

**అమరావతి, డిసెంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ సిఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నానని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కంభంపాఇట రామ్మోహనరావు పేర్కొన్నారు.. జడ్పీటీసి మెంబర్‌గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా అంచెలంచెలుగా ఎదిగి సిఎం స్థాయికి చేరుకోవటం అనన్యసామాన్యం అన్నారు. ఆటుపోట్లను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. సంక్షోభాలనే అవకాశాలుగా మార్చుకున్నారని అన్నారు. పట్టుబట్టి తన గమ్యం చేరుకున్న రేవంత్ పోరాట పటిమ సూర్ఫిదాయకం అన్నారు 17 ఏళ్ల రాజకీయ జీవితంలోనే అత్యున్నత స్థానానికి చేరుకోవటం వెనుక అవిశ్రాంత పోరాటం ఉందన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని , ప్రజలకిచ్చిన అన్ని హామీలను నెరవేర్చే దిశగా ఆయన పాలన ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

=================================

## రేవంత్‌రెడ్డికి ఎపి ఎమ్మెల్యే 'పయ్యావుల' అభినందన

**అమరావతి, డిసెంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రప్రజల హక్కులు, ఆకాంక్షల కోసం అలుపెరుగని పోరాటం చేసి,, సార్వత్రిక ఎన్నికల్లో అపూర్వ విజయాన్ని సాధించి, తెలంగాణ రాష్ట్ర నూతన సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి, కేబినేట్ మంత్రులకు అభినందనలు అని టిడిపి సీనియర్ నేత, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రకటన చేశారు.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి రేవంత్‌రెడ్డిముందుకు సాగాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు.

## 15న రైల్వే బోర్డు జాతీయ స్థాయి అవార్డుల ప్రదానోత్సవం - తెలుగు రాష్ట్రాల నుంచి ఏడుగురి ఎంపిక

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 7 ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో అత్యుత్తమ పనితీరును, ప్రతిభ సామర్థ్యాలను కనబరిచి రైల్వే అభ్యున్నతికి విశిష్ట సేవలందించినందుకు దేశ వ్యాప్తంగా 108 మంది సిబ్బందికి అతి విశిష్ట రైల్ సేవా పురస్కారం-2023 అవార్డులను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రధానం చేయనున్నారు. ఈ మేరకు న్యూ ఢిల్లీ నుంచి రైల్వే బోర్డు సంబంధిత ఉన్నతాధికారులు గురువారం జాతీయ స్థాయి అవార్డులకు ఎంపికైన వారి వివరాలను ప్రకటించారు. ఈ నెల 15న, న్యూఢిల్లీలోని, ప్రగతి మైదానం, భారత్ మండపంలో జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రైల్వే బోర్డు అవార్డులకు ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వే నుంచి ఎంపికైన సివిల్ ఇంజినీరింగ్, నిర్మాణాల విభాగాలతోపాటు.. వ్యక్తిగత అవార్డులకు ఎంపికైన వారి వివరాలు.. ట్రాక్‌మెన్‌గా పని చేస్తున్న వివి.రంగయ్య, సబ్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న తర్ల ప్రత్యూష, సిటిఐగా పని చేసు_నన టి.నటరాజన్, డిఎస్‌టిఇగా పని చేస్తున్న శివకుమార్ కాపీవ్, డిఓఎంగా పని చేస్తున్న మల్లేష్, శ్రీకాంత్, సీనియర్ డిఇగా పని చేస్తున్న సిహెచ్.ధీనేష్‌రెడ్డి, డిప్యూటీ సిఇగా పని చేస్తున్న డిఎస్.రామారావులు రైల్వే బోర్డు అవార్డులకు ఎంపికైనట్లు బో ర్డు వర్గాలు తెలిపాయి. అలాగే దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ జోన్‌లకు చెందిన మరో 101 మంది సిబ్బంది కూడా ఈ పురస్కారాలకు ఎంపికయ్యారు. సెంట్రల్ రైల్వేలో ఏడుగురికి, తూర్పు రైల్వే-02 తూర్పు మధ్య రైల్వే-01, నార్దన్ రైల్వే-09, నార్త్ సెంట్రల్ రైల్వే-06, ఈశాన్య రైల్వే-03, ఉత్తర సరిహద్దు రైల్వే-09, ఉత్తర పశ్చిమ రైల్వే-05, సదరన్ రైల్వే-09, దక్షణ మధ్య రైల్వే-07, ఆగ్నేయ రైల్వే-10, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే-02, నైరుతీ రైల్వే-01, పశ్చిమ రైల్వే-07, కేంద్ర పశ్చిమ మధ్య రైల్వే-02, మెట్రో రైల్వే-01, ఐసిఎఫ్-02, ఆర్‌సిఎఫ్-01, ఆర్‌డబ్ల్యూఎఫ్-01, కోర్-01, ఆర్‌డిఎస్‌ఓ-01, రైల్వే బో ర్డు-06 వెరసి మొత్తంగా 108 మంది రైల్వే సిబ్బంది ఈనెల 15న న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ ఈ అతి విశిష్ట రైల్ సేవ పురస్కార్-2023లను విజేతలకు అందజేస్తారు.

## కాళేశ్వరం అవినీతిపై ఎసిబికి ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** కాళేశ్వరం అవినీతిపై ఏసిబికి న్యాయవాది రాపోలు భాస్కర్ ఫిర్యాదు చేశారు. మాజి సిఎం కెసిఆర్, హారీష్‌రావు,కవిత, మేఘ కృష్ణారెడ్డి ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేయాలని వినతి పత్రంలో కోరారు.

ఫేక్ ఎస్టిమేషన్ల ద్వారా వేలాది కోట్లు దోపిడి జరిగిందని భాస్కర్ చెప్పారు. తాగు సాగునీటి ప్రాజెక్టు పేరిట ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని భాస్కర్ తెలిపారు. ఏసిబి అధికారులు కేసు నమోదు చేసి విచారణ జరుపాలని రాపోలు భాస్కర్ కోరారు.

## ట్రాఫిక్‌లో చిక్కుకున్న గవర్నర్ సహా ముఖ్యులు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్‌రాజన్ ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని ప్రమాణస్వీకారం చేయించేందుకు వెళ్లే క్రమంలో ట్రాఫిక్‌తో ఇబ్బంది పడాల్సి వచ్చింది. అప్పటికే రేవంత్‌రెడ్డి ఏఐసిసి అగ్రనేతలు ఎల్బీ స్టేడియానికి చేరుకున్నారు. ప్రమాణస్వీకారానికి సమయం దగ్గరపడుతున్నప్పటికి పలువురు ముఖ్యులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. గవర్నర్ తమిళసై కూడా ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. ముఖ్యంగా ఏఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే ట్రాఫిక్‌లో ఉండిపోయారు. తుమ్మలనాగేశ్వరావు, భట్టి విక్రమార్క ట్రాఫిక్‌లో ఇరుక్కొన్నారు.

ఒంటి గంటకు సభకు చేరుకోవాల్సిన గవర్నర్ ట్రాఫిక్ జామ్ వలన ఆలస్యమైంది. స్టేడియం వైపుకు గవర్నర్ కాన్వాయ్ పోలీసులు ముందుగా తీసుకెళ్లారు.

ట్రాఫిక్ క్లియర్ చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమైనారు. అసెంబ్లీ నుంచి ఎల్‌బి స్టేడియం వరకు పూర్తిగా స్థంబించి పోయింది. ప్రమాణ స్వీకారం చేయడానికి వచ్చేమంత్రలుకూడా అందులోనే చిక్కుకున్నారు. అందరిని ఒకే వాహనంలో చివరకు పంపాల్సి వచ్చింది.

**దైవసాక్షిగా అంటూ రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం**

తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి నిర్ణయించిన ముహూర్తం కంటే 18నిమిషాలు ట్రాఫిక్ జామ్‌తో చేశారు. ఆయన దైవసాక్షిగా అంటూ ప్రమాణం చేశారు. ఆయన తదుపరి భట్టి విక్రమార్క ప్రమాణస్వీకారం చేశారు. ఎల్బీస్టేడియంలో అట్టహాసంగా ప్రమాణస్వీకారం జరిగింది. సోనియాగాంధీ,రాహుల్ ప్రియాంక ఏఐసిసి చీఫ్ మల్లికార్జునఖర్గే హిమాచల్ ప్రదేశ్ సిఎం సుఖ్వీందర్‌సింగ్ సుఖ్ హాజరైనారు.

**ఆంగ్లంలో ప్రమాణం చేసినదామోదర రాజనర్సింహా**

తెలంగాణ ప్రభుత్వంలో మంత్రిగా దామోదర రాజనర్సింహా ప్రమాణ స్వీకారం ఆంగ్లంలో చేశారు.

65ఏళ్ళ వయస్సు గల రాజనర్సింహాకు సుదీర్ఘ రాజకీయఅనుభవం ఉంది. గతంలో మంత్రిగా కూడా పనిచేశారు.

## విద్యార్థులలో సృజనాత్మక ప్రతిభ వెలికి తీసేందుకే క్విజ్ పోటీలు - కలెక్టర్ హిమాన్షు శుక్లా



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** విద్యార్థినీ, విద్యార్థుల్లో దాగియున్న సృజనాత్మక శక్తిని, నీబిడీకృతమైన ప్రతిభను, వెలికి తీయడంతో పాటుగా నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు క్విజ్ పోటీలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. గురువారం స్థానిక సత్యనారాయణ గార్డెన్స్‌లో రిలయన్స్ ధీరూభాయి అంబానీ సంస్థ ఆధ్వర్యంలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులలో పోటీతత్వం ఉన్నప్పుడే అనేక విషయాలు నేర్చుకునేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. గురువులు, స్నేహితుల ద్వారా విజ్ఞానాన్ని సముపార్జించి నేటి పోటీ ప్రపంచంలో రాణిస్తూ గుర్తింపు పొందాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. 2010 నుంచి రిలయన్స్ సంస్థ వ్యవస్థాపకులు ధీరుభాయి అంబానీ పుట్టినరోజును పురస్కరించుకుని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగియున్న ప్రతిభను నైపుణ్యాలను మెరుగుపరచేందుకు క్విజ్‌పోటీలు దోహదపడతాయని ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇటువంటి క్విజ్ పోటీల్లో పాల్గొనడం ద్వారా భవిష్యత్తులో పోటీ పరీక్షలను ధైర్యంగా వ్రాయ గలుగుతారన్నారు. ఉపాధ్యాయులు రోజువారీ పాఠ్యాంశాలతో పాటుగా క్విజ్ పోటీల్లో పాల్గొనే విధంగా విద్యార్థులకు శిక్షణ తర్ఫీదును ఇచ్చి, ప్రోత్సహించాలని సూచించారు. ప్రతీ విద్యార్థిలోనూ కనబడని నైపుణ్యత దాగి ఉంటుందని, ఆ మేధస్సును వెలికితీయడానికి రిలయన్సు సంస్థ చేసు_న్న కృషి శ్లాఘనీయమన్నారు. నేర్చుకున్న అంశాలు త్వరగా గుర్తుకు తెచ్చుకోవడానికి క్విజ్లు దోహదపడ్డాయని, ఈ క్విజ్లో నేర్చుకున్న అంశాలు జీవితాంతం గుర్తిండి పోతాయని, దీనిద్వారా విద్యార్థులకు సమయ పాలనపై సరియైన స్పష్టత వస్తుందన్నారు. మేధస్సుకు మరింత పదునుపెడితే తద్వారా ప్పార్నెస్, నైపుణ్యతలు అలవడి భవిష్యత్తు పోటీ పరీక్షలలో సులభంగా విజయం సాధించ గలుగుతారనేది తథ్యమన్నారు. కష్టపడి చదవడం, తదనుగుణంగా పాఠ్యాంశాలపై ప్రాక్టీస్ చేస్తే అవే విద్యార్థుల విజయానికి సోపానాలుగా నిలుస్తాయన్నారు. తక్కువ వ్యవధిలో స్పందించేందుకు సిలబస్‌తో పాటు, జనరల్ నాలెడ్జ్ , కరెంటు ఆఫైర్సు తెలుసుకునేందుకు ఈ క్విజ్లు దోహదపడతాయన్నారు. ఈ క్విజ్లు మూలంగా రెగ్యులర్గా చదివే చదువులోనూ భయాందోళనలు తొలగి ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం పెంపొంది ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు మార్గం సుగమం అవుతుందని, విద్యార్థినీ విద్యార్థులలో నిగూడంగా ఉన్న మేధా సంపత్తిని, సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ క్విజ్లు దోహదపడ్డాయన్నారు. జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో క్విజ్లు నిర్వహిస్తూ విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభా పాఠవాలను వెలికితీస్తూ కోనసీమ ప్రాంత కీర్తిని ఇనుమడింప జేయాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా విద్యారంగ అభివృద్ధికి ప్రోత్సాహాలు అందించడంతో పాటుగా క్విజ్జ స్కీముల ద్వారా ఎంతగానో కృషి చేస్తో_ందన్నారు. గత 13 సంవత్సరాలుగా సంస్థ ధీరూభాయి అంబానీ పేరిట క్విజ్ పోటీలు నిర్వహిస్తూ విద్యార్థినీ, విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ధీరూభాయి అంబానీ చిత్రపటం వద్ద జిల్లా కలెక్టర్ సిఎస్ఆర్‌హెడ్ సు బ్రహ్మణ్యం జ్యోతిప్రజ్వలన చేసి, చిత్రపటానికి పూలమాలలు అలంకరించి శ్రద్ధాంజలి ఘటించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రిలయన్స్ సంస్థ చేసు_న్న పలు సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. కోనసీమ జిల్లాకు సంబంధించి రిలయన్స్ క్విజ్ పోటీల్లో భాగంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా బహుమతులు అందజేశామని సిఎస్ఆర్‌హెడ్ పి సుబ్రహ్మణ్యం తెలిపారు. వీరందరికీ తొలుతగా వ్రాత పరీక్ష నిర్వహించిన టీములను ఎంపిక చేశామన్నారు. సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీ ధీరూభాయి అంబానీ జయంతిని పురస్కరించుకుని ప్రతీ ఏడాది ఈ పోటీలు నిర్వహిసు_న్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతిగా జిల్లా పరిషత్ హైస్కూల్ వీరవల్లి పాలెంకు చెందిన ఎస్ చిరంజీవి, కే మౌనికలకు ఒక్కొక్కరికి రూ.40వేల రూపాయలు విలువ గల రెండు లాప్‌ట్యాప్లను అందజేశారు. ద్వితీయ బహుమతిగా వేదిరేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.సాత్విక్, ఆర్ వర్షితలకు ఒక్కొక్కరికి రూ.20వేల రూపాయలు విలువ గల రెండు ట్యాబ్‌లను అందజేశారు. తృతీయ బహుమతిగా వివిధ ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలల నుంచి విజేతలుగా నిలిచిన 14 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ.7వేలు విలువ గల సైకిళ్ళను విద్యార్థులకు అందజేశారు. లక్కి డీప్ ద్వారా మూడు పాఠశాలలు ఎంపిక చేసి స్పోర్ట్స్ కిట్స్ బహుకరించారు. క్విజ్ పోటీలలో 110 పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారని వీరందరికీ ఎగ్జామినేషన్స్ ప్యాడ్స్, ధ్రువపత్రాలు అందజేయడంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పోటీలో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు రాను,పోను బస్ చార్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ సంస్థ ప్రతినిధులు హెచ్ ఆర్‌హెడ్ వి.శ్రీనివాసరావు, క్విజ్ మాస్టర్ కమాండెంటెంట్ శ్రీనివాసు, షరీఫ్ రిలయన్స్ సంస్థ ఉద్యోగులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు: పవన్ కళ్యాణ్

**అమరావతి, డిసెంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేసిన రేవంత్‌రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు అని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రకటన చేశారు. రేవంత్‌రెడ్డి మంత్రి వర్గ సహచరులకు శుభాభినందనలు అని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డితో వ్యక్తిగతంగా స్నేహం ఉందని, తెలంగాణలో యురేనియం తవ్వకాలను వ్యతిరేకిస్తూ నిర్వహించిన అఃలపక్ష సమావేశంలో ఆయన పాల్గొని తమ పారీన అభిప్రాయాన్ని సూటిగా వెల్లడించారన్నారు.. వాగ్ధాటి, ప్రజాకర్షణ కలిగిన ఆయన రాజకీయంగా ఎన్నో ఒత్తిళ్లను ఎదుర్కొంటూ పోరాటాలు చేసి సిఎం స్థాయికి ఎదిగారన్నారు. తెలంగాణలో జరిగిన ఉద్యమాలు, వాటి నేపథ్యాలపై సంపూర్ణ అవగాహన ఉన్న నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. నీళ్లు, నిదులు, నియామకాలు, ప్రధాన అంశాలుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ అని, రాష్ట్ర సాధన కోసం అమరులైన యువత, ఏ ఆశయాల కోసం ఆత్మబలిదానాలు చేసిందో వాటిని సంపూర్ణంగా నెరవేర్చి ఆ త్యాగాలకు గౌరవాన్ని, సార్థకతలను కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం. అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రాని ముందుకు తీసుకువెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నానని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

## విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి పదవికి గోపాల్‌రావు రాజీనామా

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** వరంగల్ కేంద్రంగా పనిచేస్తున్న ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిఎస్ఎన్పీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ (సీఎండి) అన్నమనేని గోపాల్‌రావు తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. తన వ్యక్తిగత కారణాలతో రాజీనామ చేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సుదర్ఘ కాలప్రయాణంలో తన పదవి ఎంతో సంతృప్తి నిచ్చిందన్నారు. వినియోగదారులు, రైతులకు సేవ చేసుకునే భాగ్యం కలిగిందని చెప్పారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకొంటున్నట్లు తెలియచేశారు.

## బలహీనపడిన తుపాను

### మరో రెండురోజుల వర్షసూచన

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** రైతాంగాన్ని నష్టాల పాల్చేసిన చౌమాంగ్ తుపాను బలహీనపడి అల్పపీడనంగా మారింది. ఈ అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం, ఉపరితలద్రోణి విస్తరించి ఉండటంతో వీటి ప్రభావంతో రాష్ట్రంలో చెదురుమదురు నుండి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్రంలో అక్కడక్కడా అడపాదడపా వర్షాలు కురిశాయి. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ఆసిఫాబాద్‌లో, మంచిర్యాల, ఆదిలాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో చెదురుమదురు వర్షాలు పడ్డాయి.

## తుపాను నష్టాన్ని అంచనావేసి పరిహారం అందించాలి

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మిచౌంగ్ తుఫాన్ వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి నిరంతర విద్యుత్

**కొడంగల్‌లోనూ మెరుగైన కరెంట్ సరఫరా**

**సమీక్షించిన విద్యుత్ శాఖ**

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనుముల రేవంత్‌రెడ్డి ఇంటికి ఇక నుండి నిరంతరం విద్యుత్ ఉంటేలా విద్యుత్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. దీనికి సంబంధించి గురువారం విద్యుత్ శాఖ అధికారులు సమీక్ష నిర్వహించారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన నేపధ్యంలో రేవంత్‌రెడ్డి ఇల్లు, కార్యాలయం, ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా, అదనపు ఏర్పాట్లు తదితర అంశాలపై ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇంజనీర్లను విద్యుత్ శాఖ ఉన్నతాధికార్లు ఆదేశించారు.

## ఎన్నికల హామీల అమలు దిశగా పనిచేయాలి

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన భట్టి విక్రమార్కకి, మంత్రులుగా ప్రమాణం చేసిన వారందరికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ మాజీ మంత్రి హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయాలని ఆకాంక్షిస్తున్నానని పోస్టు చేశారు.

**రెండు రాష్ట్రాల మధ్య సోదరభావం**

**ఫరిడవిల్లాలి: ఎంపి సిఎం వైఎస్ జగన్**

తెలంగాణలో కొలువుదీరిన కొత్త సర్కారుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులకు శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సోదరభావం, సహకారం ఫరిఢవిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అంటూ ట్వీట్ చేశారు.

**సిఎంగా రేవంత్‌రెడ్డి సక్సెస్ అవ్వాలి: చంద్రబాబు**

తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి అభినందనలు అంటూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. తన పదవికాల్లంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజాసేవలో రేవంత్‌రెడ్డి విజయంసాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.

**సంక్షేమం, అభివృద్ధితో రాష్ట్రాన్ని**

**ముందుకు తీసుకుని వెళ్లాలి: పవన్‌కల్యాణ్**

రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు.

## ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చాలంటున్న ఉద్యోగ సంఘాలు

### విద్యారంగంపై దృష్టి పెట్టాలంటున్న ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఆ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏ రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా పమ్రాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి, మంత్రులకు టీఎన్‌జీవో కేంద్రం సంఘం అభినందనలు తెలిపింది. రాష్ట్రంలో ఉన్న 10 లక్షల ప్రభుత్వఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కాంట్రాక్ట్, ఔట్‌సోరింగ్ ఉద్యోగుల కుటుంబాల తరపున సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడాన్ని యావత్ తెలంగాణ ఎన్‌జీవోల సంఘం పక్షాన హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలను తమ మేనిఫెస్టోలోలో చేర్చినందున ఉద్యోగుల సహకారంతో నూతన ప్రభుత్వం ఏర్పడింది కనుక.. ఇక రాష్ట్ర అభివృద్ధి కోసం ఉద్యోగులుగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్లి సేవ చేస్తామని జగదీశ్వర్ తెలిపారు.

**కాంగ్రెస్ అధికారంలో ప్రభుత్వ విద్యావ్యవస్థ**

**బలోపేతం: పిఆర్‌టియుటిఎస్**

తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి పీఆర్‌టీయూ టీఎస్ శుభాకాంక్షలు తెలిపింది. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే 5 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ అందుకు తమ సంఘం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.

**విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టండి: ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం శుభాకాంక్షలు తెలిపింది. రాష్ట్రం ఏర్పడిన తరువాత గత 10 సంవత్సరాలుగా విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్ సురేందర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యారంగం మరింత సంక్షోభంలోకి నెట్టివేయబడకుండా విద్యారంగం పటిష్టానికై నూతన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## రాష్ట్రంలో నియంత పాలన అంతం

**పౌరసరఫరాల శాఖ జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్, డిసెంబరు 7,ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని మా ప్రభుత్వ నిర్ణయాలు చూసి కెసిఆర్‌కు దిమ్మ తిరుగుద్ది మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్రంలో నియంత పాలన అంతమొదించాం.. ప్రజా పాలన మొదలు కాబోతుంది. పాలన గాడిన పెడతాం. ప్రజలు సమస్య చెప్పుకోవడానికి మొన్నటి వరకు అవకాశమే లేదు. ప్రజలందరూ ఎప్పుడైనా ప్రగతి భవన్‌కు రావొచ్చు. కెసిఆర్ అహంకారం పూర్తిగా దించేస్తాం. చేసిన పొరపాట్లకు కెసిఆర్ పశ్చాత్తాపం చెందాలి. ప్రజా దర్బార్ తో ప్రజ లకు దగ్గరవుతామని జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రజాప్రభుత్వం నిర్మిస్తాం

**మంత్రి కావాలనే కోరిక నెరవేరింది: పొన్నం**

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు శ్రీకారంచుట్టాం. తెలంగాణలో అన్నివర్గాల సర్వతోముఖాభివృద్ధికి మేం సమిష్టిగా కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు సంక్షేమ కార్యక్రమాలతో మరియు అభివృద్ధితో దేశానికి తెలంగాణను ఆదర్శంగానిలుపుతాం. మంత్రికావాలనే కోరిక నెరవేరిందన్నారు. ఎన్ఎస్‌యుఐ నుంచి కాంగ్రెస్‌లో కొనసాగి నేను పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి వుంటాను. ఇందిరా గాంధీ రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ స్ఫూర్తితో పనిచేస్తానని పొన్నం ప్రభాకర్ అన్నారు.



రేవంత్ ప్రమాణ స్వీకారానికి హాజరైన సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకాగాంధీ



జానారెడ్డి, డికె, టిఎస్ఆర్ తదితరులు



సీతక్కతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


## విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి పదవికి గోపాల్‌రావు రాజీనామా

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** వరంగల్ కేంద్రంగా పనిచేస్తున్న ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిఎస్ఎన్పీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ (సీఎండి) అన్నమనేని గోపాల్‌రావు తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. తన వ్యక్తిగత కారణాలతో రాజీనామ చేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522.,RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.